01 . 10. 2025

VELTHURU TELUGU DAILY

# వెలుతురు

బుధవారం | రంగారెడ్డి , నల్లగొండ

సంపుటి :07 సంచిక : 124 , పేజీలు : 12 వెల:రూ.5/-

SRI SHANTHI PUBLICATIONS PUBLISHED FROM TELANGANA | ANDHRA PRADESH

తెలుగు దిన పత్రిక

www.velthuru.com

velthuru Newspaper



## దసరా ఉత్సవాలకు ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు

- ఎమ్మెల్యే పాయల్ శంకర్

**ఆదిలాబాద్ వెలుతురు సెప్టెంబర్ 30:** అనాదిగా వస్తున్న దసరా ఉత్సవాలను ఈ ఏడాది సైతం ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు





## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన యువ క్రికెటర్ తిలక్ వర్మ.



**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 30:** ఆసియా కప్-2025 ఫైనల్ మ్యాచ్ లో పాక్ పై భారత్ విజయంలో కీలకపాత్ర పోషించిన తిలక్ వర్మ. ఈ సందర్భంగా తిలక్ వర్మను సత్కరించి అభినందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీఎం రేవంత్ రెడ్డి గారికి క్రికెట్ బ్యాట్ ను బహూకరించిన తిలక్ వర్మ. కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి వాకిటి శ్రీహరి, శాట్స్ చైర్మన్ శివసేనా రెడ్డి, శాట్స్ ఎండీ సోనిబాల దేవి, సిఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీనివాసరాజు, ఖైరతాబాద్ డీసీసీ అధ్యక్షుడు రోహిన్ రెడ్డి, తదితరులు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, టూరిజం డిపార్ట్మెంట్ ఎండీ క్రాంతి.



**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 30:** జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, టూరిజం డిపార్ట్మెంట్ ఎండీ క్రాంతి. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో సరూర్‌నుగుర్ మైదానంలో నిర్వహించిన బతుకుమ్మ కార్యక్రమం గిన్నిస్ వరుల్డ్ రికార్డులు సాధించిన నేపథ్యంలో సీఎంకు ధన్యవాదాలు తెలిపిన మంత్రి, ఉన్నతాధికారులు.అతిపెద్ద బతుకమ్మగా, అతిపెద్ద జానపద నృత్యంగా గిన్నిస్ రికార్డు సృష్టించిన మన తెలంగాణ బతుకమ్మ.

## దుర్గా ఉత్సవాల్లో పాల్గొన్న ప్రధాని మోడీ





## వరుస షాక్‌లు ఇస్తున్న ట్రంప్

కిచెన్ క్యాబినెట్‌లు, అప్‌హోల్‌స్టర్డ్ ఫర్నిచర్‌పై 25 శాతం

కలప, ఫర్నీచర్‌పై 10శాతం సుంకాల విధింపు



### అప్పుడు ఇప్పుడు కాంగ్రెస్ పాలనలోనే

## గ్రూప్-1 నియామకాలు

రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

- పదేళ్లలో నిరుద్యోగుల కలలు కలలుగానే మిగిలాయి
- నేడు ప్రజా పాలనలో నిజమవుతున్నాయి
- స్టాంప్స్, రిజిస్ట్రేషన్ శాఖకు వన్నెతేవాలి



**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 30 :** ప్రత్యేక రాష్ట్రం ఏర్పడితే ఉద్యోగాలు వస్తాయని నిరుద్యోగులు కన్న కలలు గడచిన పది సంవత్సరాలలో కలలుగానే మిగిలాయని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం వారి కలలను నిజం చేస్తోందని అన్నారు.పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా గ్రూప్ -1

## వచ్చే జనవరిలో క్వాంటమ్ కంప్యూటింగ్ ప్రారంభం

సాంకేతిక ఆధారిత రంగాల అభివృద్ధే ప్రధాన లక్ష్యం

సౌర, గాలి రెన్యువల్ ఎనర్జీకి అద్భుతమైన అవకాశం

- ఎపిలో పెట్టుబడులు పెట్టేందుకు రండి
- విశాఖ సదస్సులో ఆలోచనలు పంచుకుందాం
- ఢిల్లీ సిఐఐ సదస్సులో సిఎం చంద్రబాబు పిలుపు
- విజినరీ లీడర్ చంద్రబాబు అంటూ గోయల్ ప్రశంసలు




**న్యూఢిల్లీ,సెప్టెంబర్30( వెలుతురు):** సాంకేతిక ఆధారిత రంగాల అభివృద్ధే ప్రధాన లక్ష్యం అని ఎపి సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. అమరావతిలో 2026 జనవరిలో క్వాంటమ్ కంప్యూటింగ్ ప్రారంభం కానుందని వెల్లడించారు. ఏపీ 15 శాతం ఆర్థికాభివృద్ధి సాధించాలన్న లక్ష్యంతో పని

## పీపుల్ వెల్ఫేర్ పోలీసింగ్

- ఆర్థిక నేరాలపై ప్రత్యేక దృష్టి
- డ్రగ్స్ కట్టడికి ప్రత్యేక కృషి
- నగరంలో ట్రాఫిక్ కష్టాలపైనా ఫోకస్
- నగర పోలీస్ కమిషనర్ సజ్జన్నార్

**హైదరాబాద్,సెప్టెంబర్30( వెలుతురు):** నగరంలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ప్రజల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తామని హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన సజ్జనార్ చెప్పారు. ప్రజల భాగస్వామ్యంతోనే పోలీసింగ్ సాధ్యమని, ప్రతి పౌరుడు పోలీసుగా భావించి నేరాల



## సినిమాల పైరసీ చేస్తే కఠిన చర్యలు తప్పవు

- ఐబొమ్మకు పోలీసుల ఘాటు హెచ్చరిక
- పైరసీ భూతంపై సినీ పెద్దలకు సివి ఆనంద్ వెల్లడి



**హైదరాబాద్,సెప్టెంబర్30( వెలుతురు):** సినీ అభిమానులకు 'ఐబొమ్మ' వెబ్‌సైట్ గురించి ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన అవసరం లేదు. ప్రముఖ ఓటీటీలో రిలీజైన కొత్త సినిమాలను నిమిషాల వ్యవధిలో పైసా ఖర్చు లేకుండా హెచ్‌డీ క్వాలిటీతో అభిమానులకు ఐబొమ్మ అందిస్తోంది. అమెజాన్ ప్రైమ్, జియో హాట్‌స్టార్, నెట్‌ఫ్లిక్స్, ఆహా

## రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా చేసింది మరిచారా

మీరు చేసిన అప్పులకు వడ్డీలు కడుతున్నాం

బిఆర్ఎస్ బాకీ కార్డులపై మండిపడ్డ పిసిసి చీఫ్

**హైదరాబాద్,సెప్టెంబర్30( వెలుతురు):** బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు చేసిన బాకీలకు తమ ప్రభుత్వం ఇప్పుడు వడ్డీలు చెల్లిస్తున్నదని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బి. మహేష్






## అయోమయంలో తెలంగాణ అవినీతి నిరోధక శాఖ

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 30:** తెలంగాణ అవినీతి నిరోధక శాఖ ఇటీవలి కాలంలో ఎక్కువ కేసులను నమోదు చేస్తుంది. ఎక్కువ మొత్తం లో కేసులను నమోదు చేయడం వెనక అసలు ఉద్దేశ్యం ఏంటని మీడియా అడిగితే సీఎం డైరెక్షన్ లో భాగంగానే చేసినట్లు డిపార్ట్మెంట్ ఉన్నతాధికారులు తెలిపినట్లు సమాచారం ముఖ్య మంత్రి ఆదేశాలు ఉన్నాయో లేదో తెలియదు కానీ డిపార్ట్మెంట్ లో మాత్రం అత్యుత్సహం కనబడుతుంది. ఏసిబి అత్యుత్సహం వల్ల ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇటీవలి కాలంలో సిట్ వన్ రేంజ్ పరిధిలో ఓ డిఎస్పీ స్థాయి అధికారి అత్యుత్సహం వల్ల 12 పన్నెండు ఫాల్స్ కేసులు నమోదు అయినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం.సంబంధిత డిపార్ట్మెంట్ల పరిధిలో ఎలాంటి ఫైళ్లు పెండింగ్ లేకపోయిన కొంతమంది ఉద్యోగులను ఉద్దేశ్య పూర్వకంగా టార్గెట్ చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి. నిజంగానే లంచం డిమాండ్ చేసి భారీగా అక్రమాస్తులు కూడబెట్టిన వారిపై కేసులు నమోదు చేస్తే ఒకే కానీ సంబంధం లేని వారిపై కేసులు పెట్టడం వల్ల లేనిపోని చిక్కులు వస్తున్నాయని అంటున్నారు. తెలంగాణలో ఎక్కడ లేని విధంగా ఒక్క హైదరాబాద్ రేంజ్ సిటీ - 1 పరిధిలో ఈ సమస్య ఎక్కువగా ఉన్నట్లు తెలుస్తోంది. ఎలాంటి ఎంక్వేరి లేకుండానే కేసులు చేయడం పట్ల ఉద్యోగుల భవిషత్ పాడైపోతుందన్నారు. తద్వారా ప్రభుత్వంపై వ్యతిరేకత ఏర్పడే ప్రమాదం ఉంది. సీఎం ప్రత్యేకంగా దృష్టి పెట్టకపోతే ప్రభుత్వం ఉద్యోగుల దృష్టిలో ఇబ్బంది పడే అవకాశం ఉంది. గతంలో కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్య మంత్రిగా ఉన్న సమయంలో భూపతి బాబు ఏసిబి డీజిగా ఉన్నప్పుడు అత్యుత్సహం వల్ల తప్పుడు కేసులు నమోదు చేసారు. తరువాత కోర్టులో తప్పుడు కేసులని తేలడంతో ఏసీబీ డిఎస్పీలు , సిఐలు, ఎస్ఐ లపై చర్యలు తీసుకున్నారు.

అప్పట్లో ఇదో పెద్ద సంచలన వార్త. తాజాగా ఏసిబి పనితీరు , వేలల్లో కేసుల పెండింగ్ , ఏళ్ల తరబడి పరిష్కరం దొరక్క , రిపోర్ట్ ప్రభుత్వానికి పంపక ఉన్నటువంటి వివిధ అంశాలపై ఫోరమ్ ఫర్ గుడ్ గవర్నెన్స్ ప్రభుత్వానికి లేఖ రాసింది. దాదాపు ముప్పై కేసుల్లో 12 తప్పుడు కేసులని తేలడంపై త్వరలో ఆర్టీఐ ద్వారా వివరాలు సేకరించి ప్రభుత్వానికి , ఫోరమ్ ఫర్ గుడ్ గవర్నెన్స్ దృష్టికి తీసుకెళ్లానున్నారు బాధితులు.

## ఢిల్లీలో బిజీబిజీగా సిఎం చంద్రబాబు

- హోంమంత్రి అమిత్ షాతో భేటీ,
- పలు ప్రాజెక్టులపై ఇరు నేతల చర్చలు



**న్యూఢిల్లీ,సెప్టెంబర్30( వెలుతురు):** కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో సీఎం చంద్రబాబు భేటీ అయ్యారు. సమావేశంలో అమరావతి రాజధాని నిర్మాణానికి నిధులు, పోలవరం ప్రాజెక్ట్‌పై చర్చించినట్లు సమాచారం. ఏపీలో కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అమిత్ షాకు చంద్రబాబు వివరించారు. సమారు 40 నిమిషాలపాటు సమావేశం కొనసాగింది.

## ఎయిర్‌బస్‌కు గోల్డ్ స్టాండర్డ్ వేదికగా ఆంధ్రప్రదేశ్

- ప్రోగ్రెసివ్ ఏరోస్పేస్ పాలసీ, ప్రత్యేక ప్రోత్సాహకాలు
- ఎయిర్‌బస్ బోర్డు సమావేశంలో మంత్రి లోకేశ్ వివరణ

**న్యూఢిల్లీ,సెప్టెంబర్30( వెలుతురు):** రాష్ట్రంలో ఎయిర్ బస్‌కు అన్ని సౌకర్యాలు కల్పించేందుకు సిద్ధంగా ఉన్నట్టు ఏపీ మంత్రి నారా లోకేశ్ చెప్పారు. ప్రోగ్రెసివ్ ఏరోస్పేస్



## దసరా ఉత్సవాలకు ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు

చేపడుతున్నామని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు, హిందూ సమాజ్ ఉత్సవ్ సమితి ఆధ్వర్యంలో ఆదిలాబాద్ లోని దసరా మైదానంలో నిర్వహించనున్న దసరా ఉత్సవాలకు మఠాధిపతి యోగానంద్ సరస్వతి గారితో కలిసి మంగళవారం భూమి పూజ చేశారు. చెడుపై విజయం సాధించినందుకు జరుపుకునే గొప్ప పండుగ దసరా అని అన్నారు. ఉత్సవాలకు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.. ఉత్సవ సమితి అధ్యక్షులు హనుమాన్లు నాయకులు రాళ్ల బండి మహేందర్ బిజెపి నాయకులు భరత్ కృష్ణ యాదవ్ జ్యోతి రెడ్డి సూర్య కిరణ్ దాము రాకేష్ తదితరులు పాల్గొన్నారు

## దుర్గా ఉత్సవాల్లో పాల్గొన్న ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ,సెప్టెంబర్30( వెలుతురు):**
దుర్గా శరన్నవరాత్రి వేడుకల్లో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మంగళవారంనాడు ఢిల్లీలోని సీఆర్ పార్క్ వద్దనున్న కాలి బరి ఆలయ దుర్గా పూజా మండపాన్ని సందర్శించారు. అష్టమి సందర్భంగా అమ్మవారిని దర్శించి పూజలు జరిపారు. అనంతరం మరో మండపాన్ని కూడా ఆయన దర్శించారు. ప్రధాని వెంట ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా కూడా పాల్గొన్నారు. ఢిల్లీలోని మినీ బెంగాల్‌గా చిత్త రంజన్ పార్క్ ప్రసిద్ధి చెందింది. బెంగాలీ సంప్రదాయ రీతిలో ఇక్కడ ఏటా ఘనంగా శరన్నవరాత్రి వేడుకలు జరుగుతుంటాయి. భారీ మండపాలు, ఫుడ్ స్టాల్స్, సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహిస్తుంటారు. నగరంలోని వేలాది మంది ఈ మండపాలను దర్శించి పూజల్లో పాల్గొంటారు. ఈ ఏడాది దుర్గా పూజ సెప్టెంబర్ 28న ప్రారంభమైంది. అక్టోబర్ 2వ తేదీ విజయదశమితో ఈ వేడుకలు ముగుస్తాయి.

## వరుస షాక్‌లు ఇస్తున్న ట్రంప్

**వాషింగ్టన్,సెప్టెంబర్30( వెలుతురు):**
అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరో బాంబ్ పేల్చారు. ఇటీవల చెప్పినట్టుగానే.. కలప, ఫర్నిచర్‌పై సుంకాల మోత మోగించారు. కలపపై 10 శాతం.. కిచెన్ క్యాబినెట్‌లు, అప్‌హోల్‌స్టర్డ్ ఫర్నిచర్‌పై 25 శాతం సుంకాలను విధించారు. ఈ సుంకాలు అక్టోబర్ 14 నుంచి అమల్లోకి రానున్నాయి. అమెరికా జాతీయ భద్రత, దేశీయ తయారీని పెంచడంలో భాగంగా ట్రంప్ టారిఫ్‌లను వరుసగా పెంచుతున్నారు. కిచెన్ క్యాబినెట్, బాత్‌రూమ్ పరికరాలు, అప్‌హోల్‌స్టర్డ్ ఫర్నిచర్, భారీ ట్రక్కులపై భారీ సుంకాలు విధిస్తానంటూ ఇటీవల డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో తాజాగా కలప, కిచెన్ క్యాబినెట్‌లు, అప్‌హోల్‌స్టర్డ్ ఫర్నిచర్‌పై సుంకాలు విధించారు. అమెరికాలో ఫర్నిచర్ తయారు చేయకపోతే.. భారీ స్థాయిలో సుంకాలను విధిస్తామని హెచ్చరించారు. చైనాతో సహా ఇతర దేశాల దిగుమతుల కారణంగా.. ఫర్నిచర్ వ్యాపారానికి కేంద్ర స్థానంగా ఉండే నార్త్ కరోలినా దాని ప్రభావాన్ని కోల్పోయిందని ట్రంప్ పేర్కొన్నారు. ఇటీవలి నెలల్లో అమెరికాతో వాణిజ్య ఒప్పందాలను కుదుర్చుకున్న కొన్ని దేశాలు తాజా సుంకాల నుంచి బయటపడనున్నాయి. జాతీయ భద్రతా ముప్పును ఎదుర్కోవడానికి సుంకాలు విధించడానికి అనుమతించే సెక్షన్ 232 ప్రకారం.. సుంకాలను డొనాల్డ్ ట్రంప్ వర్తింపజేస్తున్నారు. ఉక్కు, అల్యూమినియం, ఆటోమొబైల్స్, రాగి సహా ఇతర దిగుమతులపై రంగాల వారీ సుంకాలను వర్తింపజేయడానికి అనేక సారూప్య దర్యాప్తులను ప్రారంభించింది. సిమాలపై కూడా ట్రంప్ భారీగా సుంకాలు ప్రకటించారు. అమెరికా వెలుపల నిర్మించే సినిమాలపై ఏకంగా 100 శాతం అదనపు టారిఫ్‌లు విధిస్తానని ఆయన ప్రకటించారు.

## పీపుల్ వెల్ఫేర్ పోలీసింగ్

గురించి సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు. సజ్జనార్ పీపుల్ వెల్ఫేర్ పోలీసింగ్ అనే కొత్త కాన్సెప్ట్‌ను పరిచయం చేశారు. ఇందులో లా అండ్ ఆర్డర్ నిర్వహణతో పాటు ప్రజల సంక్షేమంపై కూడా దృష్టి పెడతామని ఆయన వివరించారు. దీనిలో భాగంగా సైబర్ నేరాలు, ఆర్థిక మోసాలు, అలాగే నకిలీ వస్తువులు, కల్తీ ఆహారం వంటి వాటిపై కూడా దృష్టి సారించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడతామని తెలిపారు. అలాగే కొన్ని కీలక అంశాలపై ప్రత్యేకంగా దృష్టి పెడతామని సజ్జనార్ స్పష్టం చేశారు. ఇందులో డ్రగ్స్ సమస్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, ప్రభుత్వం కూడా దీనిపై దృష్టి పెట్టిందని చెప్పారు. డ్రగ్స్‌కు బానిసలైన యువత, కుటుంబాలు నష్టపోకుండా డ్రగ్స్ దందాపై ఉక్కుపాదం మోపుతామని హెచ్చరించారు. అలాగే సైబర్ నేరాలు, డిజిటల్ అరెస్ట్, స్టాక్ అడ్వైజర్ మోసాలు పెరిగాయని, ముఖ్యంగా పెన్షనర్లు, వృద్ధులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కష్టపడితేనే డబ్బు వస్తుందని, సులభంగా డబ్బు సంపాదించే పద్ధతులను నమ్మవద్దని కోరారు. మరోవైపు సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లు, సెలబ్రిటీలు బెట్టింగ్ యాప్‌లను, ఇతర ఆన్‌లైన్ మోసపూరిత యాప్‌లను ప్రచారం చేయవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. గతంలో ఆన్‌లైన్ బెట్టింగ్ వల్ల ఎంతోమంది కుటుంబాలు నష్టపోయాయని గుర్తు చేశారు. ఇక నగరంలోని ట్రాఫిక్ సమస్యను పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామని, రోడ్డుపై ప్రజల సమయం తగ్గించేందుకు కృషి చేస్తామని చెప్పారు. డ్రంకెన్ డ్రైవింగ్‌పై కఠినంగా వ్యవహరిస్తామని, తాగిన మత్తులో డ్రైవింగ్ చేయడం ఒక రకంగా 'రోడ్ టెర్రరిజం' వంటిదని అభివర్ణించారు. అలాగే ముఖ్యంగా మహిళల భద్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. ఇక నగరంలో నేరాలను తగ్గించడంలో, నేరస్తులను పట్టుకోవడంలో సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయని, వాటి ప్రాముఖ్యత చాలా ఎక్కువగా ఉందని అన్నారు.

## సినిమాల పైరసీ చేస్తే కఠిన చర్యలు తప్పవు

వంటి ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్స్ సబ్‌స్క్రిప్షన్ తగ్గడానికి కూడా పైరసీ సైట్ ఐబొమ్మనే కారణం. మొన్నటివరకు కేవలం ఓటీటీలో రిలీజ్ అయిన కంటెంట్ మాత్రమే పైరసీ చేసి తమ సైట్‌లో పెడుతూ వచ్చిన ఐబొమ్మ.. కొద్ది రోజుల నుంచి టాలీవుడ్‌లో రిలీజ్ అవుతున్న కొత్త సినిమాల థియేటర్ హెచ్‌డీ ప్రింట్‌ను సైతం పైరసీ చేసి రిలీజ్ చేస్తోంది. కొన్నేళ్లుగా టాలీవుడ్‌ను పట్టిపీడిస్తోన్న పైరసీ సైట్‌కు సీవీ ఆనంద్ వార్నింగ్ ఇచ్చారు. భారీ పైరసీ ముఠాలను హైదరాబాద్ సిటీ సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేశారు. కేసుకు సంబంధించిన వివరాలను టాలీవుడ్ సినీ పెద్దలకు పోలీసులు వివరించారు. ఈ సమావేశంలో హీరోలు చిరంజీవి, నాగార్జున, వెంకటేశ్, నాని, రామ్, నాగచైతన్య.. ప్రముఖ నిర్మాత దిల్ రాజుతో పటు పలువురు దర్శకులు హాజరయ్యారు. ఈ సమావేశంలో ఒక పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పైరసీ ముఠాల పని తీరును పోలీసులు వివరించారు. సినిమాలు థియేటర్ రిలీజ్ రాకముందే హెచ్‌డీ క్వాలిటీ ప్రింట్లు ఎలా బయటకు వస్తున్నాయో తెలుసుకుని అందరూ షాక్ అయ్యారు. హ్యాకర్లకు, పైరసీ ముఠాలకు బెట్టింగ్ యాప్‌ల నిర్వాహకులే సహకరిస్తున్నారని పోలీసులు స్పష్టం చేశారు. మీటింగ్ సందర్భంగా సీవీ ఆనంద్ పైరసీ ముఠాలకు వార్నింగ్ ఇచ్చారు. త్వరలోనే ఐబొమ్మ నిర్వాహకులను కూడా అరెస్ట్ చేస్తాం అని చెప్పారు. 'ఐబొమ్మ నిర్వాహకులను త్వరలోనే పట్టుకుంటాము. దాదాపు రూ.2 కోట్లు ఖర్చు చేసి అధునాతన పరికరాలు వాడి పైరసీ ముఠాను పట్టుకున్నాము. ఐబొమ్మ నిర్వాహకులను సైతం పట్టుకుంటాం' అని చెప్పారు. ఐబొమ్మకు చెందిన నలుగురిని ఇప్పటికే అరెస్ట్ చేసినట్లు తెలుస్తోంది.

## రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా చేసింది మరిచారా

కుమార్ గౌడ్ తెలిపారు. కాంగ్రెస్ బాకీ కార్డు అంటూ బిఆర్ఎస్ చేస్తున్న ప్రచారాన్ని చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని ఆయన మంగళవారం మీడియా సమావేశంలో అన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు నెరవేరిస్తే బాకీ కార్డు అంటారా? అని ఆయన ప్రశ్నించారు. ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం కాంగ్రెస్‌కే సాధ్యమని బిసి రిజర్వేషన్లతో మరోసారి స్పష్టమైందన్నారు. బిసి రిజర్వేషన్లు అమలు చేయడం తమ చిత్తశుద్ధికి నిదర్శనమని ఆయన తెలిపారు. బిఆర్ఎస్–బిజెపి కలిసి సంసారం చేస్తున్నాయని ఆయన విమర్శించారు. ఆ రెండు పార్టీలు ఒక్కటై ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నాయని అన్నారు. బాకీల గురించి మాట్లాడితే మొదటి ముద్దాయి బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు అవుతారని ఆయన తెలిపారు. కాంగ్రెస్ బాకీ కార్డు అంటూ బిఆర్ఎస్ ప్రచారం చేయడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందన్నారు. మిగులు రాష్ట్రంగా ఉన్న తెలంగాణను అప్పుల కుప్పల రాష్ట్రంగా మార్చిన మీకు బకాయి అనే పదం కూడా పలికే అర్హత లేదన్నారు.

# వచ్చే జనవరిలో క్వాంటమ్ కంప్యూటింగ్ ప్రారంభం

చేస్తుంది.. అలాగే, భారతదేశంలో సరైన సమయంలో, సరైన రీతిలో, సరైన నాయకత్వం అందిస్తున్న నాయకుడు ప్రధాని నరేంద్ర మోడీ.. అన్నారు. ఏపీలో సౌర, గాలి రెన్యువల్ ఎనర్జీకి అద్భుతమైన అవకాశం ఉందని చంద్రబాబు నాయుడు వెల్లడించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బిజీ బిజీగా గడుపుతున్నారు. ఈ సందర్భంగా సీఐఐ కార్యక్రమంలో మాట్లాడుతూ.. నవంబర్ 14, 15 రెండు రోజుల పాటు విశాఖపట్నంలో జరిగే భాగస్వామ్య సదస్సుకు పెద్ద సంఖ్యలో వాణిజ్య ప్రతినిధుల బృందం రావాలని ఆహ్వానించారు. కేవలం పెట్టుబడులు పెట్టేందుకు ఆహ్వానించడం లేదు.. సరికొత్త ఆలోచనలను పంచుకునేందుకు పెట్టుబడిదారి ప్రతినిధుల బృందాలు రావాలని పేర్కొన్నారు. ఇక, వ్యాపారం నాకు కొత్తేమీ కాదు.. విశాఖలో ఏడు సార్లు భాగస్వామ్య సదస్సులు నిర్వహించడమే నా నిబద్ధత ఏమిటో స్పష్టమౌతోంది.. ప్రతి సారి దావోస్ లో జరిగే సదస్సుల్లో పాల్గొంటున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు. అయితే, ఈజీ ఆఫ్ బిజినెస్ విధానంలో ఏపీ అగ్రస్థానంలో కొనసాగుతుందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. స్వర్ణాంధ్ర ప్రదేశ్–2047 లక్ష్యంగా ఏపీ సమగ్రాభివృద్ధి సాధించాలన్నదే మా ధ్యేయం.. ఇక, ప్రపంచస్థాయి ప్రమాణాలతో కూడిన ఓడ రేవులు ఏపీలో అందుబాటులోకి ఉన్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. ఎంతో వేగంగా పారిశ్రామికీకరణ జరిగే అవకాశం దేశంలో ఉంది.. హైదరాబాద్ ఎంతో నివాసయోగ్యమైన నగరం.. అత్యంత అధిక తలసరి ఆదాయం ఉన్న నగరం హైదరాబాద్.. గతంలో హైదరాబాద్ ను అలా అభివృద్ధి చేసే అవకాశం నాకు లభించింది.. మరో నగరం అమరావతిని కూడా అభివృద్ధి చేసే అదృష్టం నాకు దొరికింది.. ఏపీలో పుష్కలంగా నదీ జలాల లభ్యత ఉందని సీఎం చంద్రబాబు తెలియజేశారు. ఢిల్లీలో జరుగుతున్న సీఐఐ సమ్మిట్ లో పాల్గొన్న కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ మాట్లాడుతూ.. చంద్రబాబు నా పెద్దన్న.. సంస్కరణల ఆర్కిటెక్ట్ అని పేర్కొన్నారు. ఇక, ఐటీ రంగంలో చంద్రబాబు కృషి ప్రశంసనీయం.. ఈ రోజు దుర్గాష్టమి, చెడుపై మంచి విజయం సాధించిన రోజు అన్నారు. ఇక, విశాఖపట్నంలో ముఖ్యమంత్రి చంద్రబాబు 7వ సారి భాగస్వామ్య సదస్సు నిర్వహించ బోతున్నారు. వైజాగ్ మంచి అందమైన నగరం.. పెట్టుబడులు పెట్టేందుకు అనువైన నగరం విశాఖపట్నం.. మనందరి మంచి భవిష్యత్తు కోసమే భాగస్వామ్యం అవసరం అని కేంద్రమంత్రి పీయూష్ గోయల్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం చేసిన జీఎస్టీ సంస్కరణలతో వినియోగదారులకు మంచి ప్రోత్సాహం కలిగిస్తుంది అని కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి గోయల్ చెప్పుకొచ్చారు. వసుధైక కుటుంబం అనే స్ఫూర్తితో భారత్ నిర్ణయాలు తీసుకుంటోంది అని తెలిపారు. కేంద్రం తీసుకున్న అనేక నిర్ణయాలు దేశ ప్రజల అభివృద్ధికి దోహదపడుతాయని పేర్కొన్నారు. చంద్రబాబు లాంటి విజనరి లీడర్ ఉంటే ఏపీ అద్భుతంగా డెవలప్‌మెంట్ అవుతుందని వెల్లడించారు.

# అప్పుడు ఇప్పుడు కాంగ్రెస్ పాలనలోనే గ్రూప్-1 నియామకాలు

నియామకాల్లో ఎంపికై స్టాంప్స్ %డ% రిజిస్ట్రేషన్ శాఖలో జిల్లా రిజిస్ట్రార్‌లుగా నియమితులైన పలువురు అభ్యర్థులు మంగళవారం సచివాలయంలో మంత్రి ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి గారు వారిని అభినందించారు. ప్రజా ప్రభుత్వం అనేక కార్యక్రమాలతో ముందుకు వెళుతోందని, ఈ కీలక సమయంలో కొత్తగా ఉద్యోగాల్లో చేరుతున్న అభ్యర్థులపై గురుతరమైన బాధ్యత ఉందన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ హయాంలో 2011 లో గ్రూప్ -1 కు నోటిఫికేషన్ జారీ చేయగా, 2018 లో భర్తీ ప్రక్రియ పూర్తయిందని గుర్తుచేశారు. ఉమ్మడి రాష్ట్రంలో ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం గ్రూప్ -1 ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్‌లు జారీ చేస్తే మీరేంది భర్తీ చేసేది, తెలంగాణ సాధించుకున్నతర్వాత స్వరాష్ట్రంలో మా ఉద్యోగాలను మేమే భర్తీ చేసుకుంటామని నిరుద్యోగుల్లో ఆశలు రేకెత్తించి అధికారంలోకి వచ్చాక ఆ ఊసే ఎత్తని ఆ పార్టీ నాయకులు ఈ రోజు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించడం శోచనీయమన్నారు ఉద్యోగాలు ఇవ్వాలన్నా , పేదలకు అండగా ఉండాలన్నా కాంగ్రెస్ ప్రభుత్వాలతోనే సాధ్యమని తెలంగాణ రాష్ట్రంలో తొలిసారిగా గ్రూప్–1 పోస్టులు భర్తీ చేసి ప్రజాప్రభుత్వం చరిత్ర సృష్టించిందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలోనూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంలోనూ గ్రూప్–1 పరీక్షలు నిర్వహించి నియామకాలు జరిపిన ఘనత కూడా కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో క్రమం తప్పకుండా ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం గ్రూప్ -1 నోటిఫికేషన్ ద్వారా ఉద్యోగాలు భర్తీ చేసేవారని ఏ ఉద్యోగిని అడిగినా ఫలాన సంవత్సరంలో నియమితులయ్యామని చెప్పేవారు. కానీ దురదృష్టవశాత్తూ గడచిన పదేళ్లలో ఒక్క గ్రూప్–1 ఉద్యోగాన్ని కూడా భర్తీ చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగాల భర్తీకి సంబంధించిన టిజిపిఎస్సీని పూర్తిగా నిర్వీర్యం చేశారని, ఈ దశలో అధికారంలోకి వచ్చిన తమ ప్రభుత్వం టిజిపిఎస్సీని పూర్తిగా ప్రక్షాళన చేసి గ్రూప్–1, గ్రూప్–2 నోటిఫికేషన్లు జారీ చేయడమేకాకుండా ఉద్యోగాలను కూడా భర్తీ చేస్తోందని అన్నారు. ఏడాదిన్నరలోనే దాదాపు 60 వేలకు పైగా ఉద్యోగాలను భర్తీ చేశామని అన్నారు. ఇది చూసి ఓర్వలేని కొంతమంది ప్రభుత్వంపై విషం కక్కుతున్నారని దుయ్యబట్టారు. గత ప్రభుత్వం స్టాంప్స్ %డ% రిజిస్ట్రేషన్ శాఖను ఒక ఆదాయ వనరుగానే చూసిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి ఎన్నో సంస్కరణలు తీసుకురావడం జరిగిందన్నారు. ప్రజల సమయాన్ని ఆదా చేసేలా స్లాట్ బుకింగ్ విధానాన్ని తీసుకువచ్చామని కార్పోరేట్‌కు ధీటుగా అత్యంత ఆధునిక వసతులతో సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలను నిర్మిస్తున్నామని తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని విరివిగా వాడుకొని అవినీతి అక్రమాలకు అడ్డుకట్ట వేస్తున్నామని అన్నారు. ప్రభుత్వ ఆలోచనలకు ఆకాంక్షలకు అనుగుణంగా నిజాయితీతో నిబద్ధతతో విధులు నిర్వహించి ప్రభుత్వ పేరు ప్రతిష్ఠలను పెంచాలని ఈ సందర్భంగా కొత్తగానియమితులైన జిల్లా రిజిస్ట్రార్‌లకు మంత్రి సూచించారు.

# వైభవంగా శ్రీవారి బ్రహ్మోత్సవాలు

**- సూర్యప్రభ,చంద్రప్రభ వాహనాలపై స్వామివారు**
**- డ్రైఫ్రూట్స్‌తో స్నపన తిరుమంజనం**

**తిరుమల,సెప్టెంబర్30( వెలుతురు):**
తిరుమల శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాలు తుదిదశకు చేరుకున్నాయి. ఉదయం సూర్యప్రభ వాహనంపై దర్శనమిచ్చిన శ్రీమలయప్పస్వామి రాత్రి చంద్రప్రభ వాహనంపై నవనీత కృష్ణుడి అలంకారంలో భక్తులను కటాక్షించారు. చంద్రుడు శివునికి శిరోభూషణమైతే ఇక్కడ శ్రీహరికి వాహనంగా ఉండటం విశేషం. చంద్రప్రభ వాహనంపై స్వామిని చూడగానే భక్తుల మనసు ఉప్పొంగుతుంది. వాహన సేవకు ముందు కళాబృందాల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో అనిల్ కుమార్‌సింఘాల్, పలువురు బోర్డు సభ్యులు వాహన సేవలో పాల్గొన్నారు. బుధవారం ఉదయం 7గంటలకు రథోత్సవం, రాత్రి 8గంటలకు అశ్వవాహన సేవ అశ్వవాహన సేవతో స్వామి వారికి వాహన సేవలు ముగియనున్నాయి. గురువారం పుష్కరిణిలో చక్రత్తాళ్వారుకు స్నపన తిరుమంజనం, రాత్రికి ధ్వజావహరోహణంతో బ్రహ్మోత్సవాలు పరిసమాప్తమవుతాయి. శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం శ్రీవారి ఆలయంలో పవిత్రాలు, డ్రై ఫ్రూట్లు, రోజామాలల అలంకారంతో స్నపన తిరుమంజనం శోభాయమానంగా జరిగింది. ఆలయంలోని రంగనాయకుల మండపంలో జరిగిన ఈ కార్యక్రమంలో



వివిధ రకాల ఫలాలు, పుష్పాలతో స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులను అందంగా అలంకరించారు. నీలి పవిత్రాలు, లవంగాలు, వట్టివేరు, తులసి, డ్రైఫ్రూట్లు, రోజామాలలతో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీమలయప్పస్వామివారి ఉత్సవమూర్తులను అలంకరించారు. వివిధ రంగుల పుష్పాలు, ఫలాలు, సాంబ్రాణి, ధూపదీప నైవేద్యాల నడుమ రంగనాయకుల మండపం నూతనత్వాన్ని సంతరించుకుంది. ఈ సందర్భంగా పాలు, పెరుగు, తేనె, చందనం, పసుపు కొబ్బరినీళ్లు తదితర సుగంధద్రవ్యాలతో విశేషంగా అభిషేకం చేశారు. వేదపండితులు చతుర్వేదపారాయణం ఆలపించారు. బ్రహ్మోత్సవాల సమయంలో వాహనసేవల్లో తిరువీధుల్లో ఊరేగి అలసిపోయే స్వామివారు స్నపన తిరుమంజనంతో సేదతీరుతారని ఆలయ అర్చకులు తెలిపారు.

## ఢిల్లీలో బిజీబిజీగా సిఎం చంద్రబాబు

రాష్ట్రానికి ఆర్థిక సాయం సహా పలు అంశాలపై ఆయనతో చర్చించారు. ఏపీకి అండగా నిలుస్తున్న కేంద్ర ప్రభుత్వానికి సీఎం ధన్యవాదాలు తెలిపారు. వైసీపీ హయాంలో రాష్ట్రంలో ధ్వంసమైన ఆర్థికవ్యవస్థను కేంద్రం అండతో పునరుద్ధరిస్తున్నామని అమిత్‌షాకు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తరఫున మరింత సహకారం అందించాలని చంద్రబాబు కోరారు. సీఎంతో పాటు భేటీకి కేంద్ర మంత్రుల రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని హాజరయ్యారు. అంతకుముందు జలవనరుల శాఖ మంత్రి సిఆర్ పాటిల్‌తో భేటీ అయ్యారు. వివిధ ప్రాజెక్టులపై చర్చించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ ఢిల్లీలో పర్యటిస్తున్నారు. విశాఖలో నవంబర్ 14, 15 తేదీల్లో సీఐఐతో కలిసి నిర్వహించనున్న సీఐఐ సదస్సుకు పారిశ్రామిక వేత్తలను వీరు ఆహ్వానం పలుకుతున్నారు. ఈ నేపథ్యంలో కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్‌తో చంద్రబాబు భేటీ అయ్యారు. పూర్వోదయ పథకం కింద ఏపీకి ఆర్థికసాయం కోరారు. పూర్వోదయ నిధులతో ఏపీలోని పలు ప్రాంతాల అభివృద్ధి కోసం.. ప్రణాళికలు రూపొందించినట్లు నిర్మలా సీతారామన్‌కు చంద్రబాబు తెలిపారు. అనంతరం సీఐఐ ఆధ్వర్యంలో పారిశ్రామికవేత్తలతో జరిగిన సీఐఐ సదస్సులో చంద్రబాబు పాల్గొని మాట్లాడారు. లాజిస్టిక్స్, డీప్ టెక్నాలజీ, ప్రాడెక్టు పర్ఫెక్షన్ లాంటి కీలకమైన లక్ష్యాలను పెట్టుకున్నామని వివరించారు. సమీకృత అభివృద్ధి అనేది ఇప్పుడు ఓ నినాదం.. పీ–4 ద్వారా సమీకృత అభివృద్ధి సాధ్యం అవుతుందని చంద్రబాబు స్పష్టం చేశారు.

# రెడ్ బుక్‌తో తట్టుకోలేకే డిజిటల్ బుక్

**- వైసిపిపై మంత్రి మండిపల్లి తీవ్ర విమర్శలు**

**అమరావతి,సెప్టెంబర్30( వెలుతురు):**
వైసీపీ డిజిటల్ బుక్‌పై రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.. గత ప్రభుత్వంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు, సానుభూతిపరులపై దాడులు చేసి కష్టపెట్టారో వారి కోసం తమ వద్ద రెడ్ బుక్ ఉందని నాడు పాదయాత్రలో మా యువ నాయకుడు నారా లోకేష్ చెప్పారు.. రెడ్ బుక్‌లో ఎవరికైతే చోటు దక్కుతుందో వారందరికీ శిక్ష వేస్తామన్నారు..? కానీ, తమ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి నేటి వరకు ఎవరిపైన కక్ష సాధింపు చర్యలు తీసుకోలేదన్నారు. రెవెన్యూ, లిక్కర్ స్కామ్‌లలో పట్టుబడిన వారు మాత్రమే జైలు పాలయ్యారు అని స్పష్టం చేశారు.. నాడు పేదల భూములు, ప్రభుత్వ భూములు లాక్కున్నారో వాళ్లందరూ కూడా ఒక్కొక్కరిగా చట్ట పరిధిలోకి తీసుకొచ్చి ప్రభుత్వం వారికి శిక్ష వేస్తుంది? దీన్ని జీర్ణించుకోలేకే నాడు వైసీపీ వారు చేసిన తప్పులను పూడ్చుకునేందుకే నేడు కొత్తగా వైసీపీ వాళ్లు డిజిటల్ బుక్ ను తీసుకొస్తున్నారు అని ఎద్దేవా చేశారు.. అయితే, వైసీపీ నేతలకు మేం ఛాలెంజ్ చేస్తున్నాం.. గడిచిన 16 నెలల్లో ఎక్కడైనా తెలుగుదేశం పార్టీ, మిత్రపక్ష పార్టీలు చట్టపరంగా



కాకుండా చట్టాన్ని వ్యతిరేకించి వైసీపీ వాళ్లపై కక్షపూరితంగా చర్య తీసుకొని ఉంటే మా దృష్టికి తీసుకురండి అని సవాల్ చేశారు రాంప్రసాద్ రెడ్డి.. మా సవాల్‌ను స్వీకరిస్తే.. మేం చర్చకు సిద్ధంగా ఉన్నాం అన్నారు.. 11 స్థానాలు దక్కించుకున్న వైసీపీకి ప్రతిపక్ష హోదా కూడా రాలేదు? ప్రజల పక్షాన పోరాడేందుకు ఒక్కరోజు కూడా అసెంబ్లీ గేటు తొక్కలేదు.. అలాంటివారు తెలుగుదేశం పార్టీ, కూటమి ప్రభుత్వం పై బురద చల్లడం చాలా దారుణం అన్నారు.. రాజ్యాంగానికి లోబడే తమ ప్రభుత్వం పని చేస్తుంది? చట్టపరంగా ఎవరైతే తప్పు చేశారో వారందరూ శిక్షకు అర్హులే అని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు..

## ఎయిర్‌బస్‌కు గోల్డ్ స్టాండర్డ్ వేదికగా ఆంధ్రప్రదేశ్



పాలసీ, ప్రత్యేక ప్రోత్సాహకాలు ఉంటాయన్నారు. మల్టిపుల్ ఏరోస్పేస్ కారిడార్, ఎయిర్‌పోర్టులు, పోర్టులతో అనుసంధానంపై వివరించారు. వేగవంతమైన అనుమతులు, సింగిల్ విండోతో అన్నీ అందుబాటులోకి తెస్తామని హామీ ఇచ్చారు. ఎయిర్‌బస్‌కు గోల్డ్ స్టాండర్డ్ వేదికగా ఆంధ్రప్రదేశ్ అని పేర్కొన్నారు. ఏపీ మంత్రి నారా లోకేశ్ ఢిల్లీలో పర్యటిస్తున్నారు. మంగళవారం ఎయిర్ బస్ సంస్థ బోర్డు సమావేశానికి హాజరయ్యారు. మేకిన్ ఇండియా కార్యాచరణలో భాగంగా ఎయిర్ బస్ సంస్థ తొలిసారిగా తన బోర్డు సమావేశాన్ని ఢిల్లీలో నిర్వహిస్తోంది. ఈ సమావేశానికి హాజరైన నారా లోకేశ్ ఏపీకి రావాలంటూ ఎయిర్ బస్ ప్రతినిధులను ఆహ్వానించారు. ఏపీలో ప్రపంచస్థాయి ఏరోస్పేస్ తయారీ కేంద్రం ఏర్పాటుకు లోకేశ్ ఈ సందర్భంగా ప్రతిపాదన చేశారు. రాష్ట్రంలో పారిశ్రామిక అవసరాలకు అనువైన భూమి ఉందని వివరించారు. రాష్ట్రంలో ఎయిర్ బస్‌కు అన్ని సౌకర్యాలు కల్పించేందుకు సిద్ధంగా ఉన్నట్టు చెప్పారు. ప్రోగ్రెసివ్ ఏరోస్పేస్ పాలసీ, ప్రత్యేక ప్రోత్సాహకాలు ఉంటాయన్నారు. మల్టిపుల్ ఏరోస్పేస్ కారిడార్, ఎయిర్‌పోర్టులు, పోర్టులతో అనుసంధానంపై వివరించారు. వేగవంతమైన అనుమతులు, సింగిల్ విండోతో అన్నీ అందుబాటులోకి తెస్తామని హామీ ఇచ్చారు. ఎయిర్‌బస్‌కు గ్లోబల్ స్టాండర్డ్ వేదికగా ఆంధప్రదేశ్ అని పేర్కొన్నారు. ఈ సమావేశంలో కేంద్ర పౌర విమానయానశాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## బీహార్ తుది ఓటరు జాబితా విడుదల

**న్యూఢిల్లీ,సెప్టెంబర్30( వెలుతురు):**
బిహార్‌లో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణను పూర్తి చేసిన కేంద్ర ఎన్నికల సంఘం తాజాగా తుది జాబితాను విడుదల చేసింది. ముసాయిదా జాబితాకు సంబంధించి వచ్చిన అన్ని ఫిర్యాదులు, అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకొని దీనిని ప్రకటించినట్లు పేర్కొంది. దీంతో మరికొన్ని రోజుల్లోనే బిహార్ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ వెలువడే అవకాశం కనిపిస్తోంది. బిహార్‌లో 22 ఏళ్ల తర్వాత నిర్వహించిన ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం అనేక వివాదాలకు నెలవుగా మారింది. చివరకు పూర్తి చేసిన ఎన్నికల సంఘం.. ఇందుకు సంబంధించిన ముసాయిదా జాబితాను నెల క్రితం ప్రకటించింది. అభ్యంతరాలు వెల్లడించేందుకు గడువు ముగియడంతో తాజాగా తుది జాబితా విడుదల చేసినట్లు ప్రకటించింది. ఓటర్లు తమ వివరాలను సంబంధిత లింక్ ద్వారా చెక్ చేసుకోవచ్చని బిహార్ సీఈవో సూచించారు.

## మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క ను మర్యాదపూర్వకంగా కలిసిన ఇంజనీర్ ఇన్ చీఫ్ పి. జోగారెడ్డి



హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 30: పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం ఇంజనీర్ ఇన్ చీఫ్ గా బాధ్యతలు చేపట్టిన పి. జోగారెడ్డి పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క ను ప్రజా భవన్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క జోగారెడ్డిని అభినందించారు. ప్రజా ప్రభుత్వం పంచాయతీరాజ్ విభాగంలో నిర్దేశించుకున్న లక్ష్యాలకు అనుగుణంగా పనిచేయాలని మంత్రి సీతక్క సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు, భవనాలు, మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేయాలని ఆకాంక్షించారు. నల్గొండ జిల్లా నకిరేకల్ మండలం చందుపట్ల గ్రామానికి చెందిన పి. జోగారెడ్డి పంచాయతీ రాజ్ విభాగంలో 1989 లో ఏఇ గా చేరారు.



తన స్వగ్రామం ములుగు జిల్లా జగ్గన్నపేట గ్రామంలో సద్దుల బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న మంత్రి సీతక్క తన చిన్ననాటి మిత్రులు, గ్రామస్తులతో కలిసి బతుకమ్మ ఆడిన మంత్రి సీతక్క

**ములుగు జిల్లా వెలుతురు సెప్టెంబర్ 30:**

## సిఎం రేవంత్‌ను కలిసిన క్రికెటర్ తిలక్ వర్మ

**- శాలువా కప్పి అభినందించిన రేవంత్ రెడ్డి**

**- ఒత్తిడిని జయించి బ్యాటింగ్ చేశామని వెల్లడి**

హైదరాబాద్,సెప్టెంబర్30( వెలుతురు):



ఆసియా కప్–2025 ఫైనల్ మ్యాచ్ లో పాక్‌పై భారత్ ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. ఈ విజయంలో కీలకపాత్ర పోషించిన తిలక్ వర్మ తాజాగా సీఎం రేవంత్‌రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా తిలక్ వర్మను రేవంత్ సత్కరించి అభినందించారు. తిలక్ సీఎంకి తన బ్యాట్‌ను బహూకరించాడు. ఈ కార్యక్రమంలో మంత్రి వాకిటి శ్రీహరి, శాట్స్ ఛైర్మన్ శివసేనా రెడ్డి, శాట్స్ ఎండీ సోనిబాల దేవి, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీనివాసరాజు, ఖైరతాబాద్ డీసీసీ అధ్యక్షుడు రోహిన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా.. తిలక్ వర్మ ఈరోజు లింగంపల్లిలోని లేగల గ్రౌండ్‌కు వెళ్లారు. అక్కడ శిక్షణ పొందుతున్న ఆటగాళ్లతో సరదాగా ముచ్చటించారు. అనంతరం తిలక్ వర్మ మీడియాతో మాట్లాడుతూ.. జట్టు సభ్యులం అందరం కలిసి టీమిండియా గెలుపు కోసం కృషి చేశాం అని ఆసియా కప్ 2025 ఫైనల్ హీరో, తెలుగు ఆటగాడు తిలక్ వర్మ తెలిపాడు. ఫైనల్ మ్యాచ్‌లో పాకిస్థాన్‌పై మన దేశాన్ని గెలిపించాలనే లక్ష్యంతోనే ఆడానని చెప్పాడు. ఆసియా కప్ ఫైనల్‌లో చాలా ఒత్తిడిలోనే తాను బ్యాటింగ్ చేశానన్నాడు. ఆసియా కప్ టోర్నీలో అందరం సమష్టిగా కష్టపడ్డాం అని తిలక్ వర్మ పేర్కొన్నాడు. ÷నైల్‌లో చివరి నిమిషం వరకు నరాలు తెగే ఉత్కంఠ కొనసాగిన విషయం తెలిసిందే. ఓటమి తీరాలకు వెళ్తున్న మ్యాచ్‌కు ఒంటరి పోరాటంతో తిలక్ గెలుపు బాటలు వేశాడు. ఆసియా కప్ 2025 ÷నైల్‌లో తిలక్ వర్మ వీరోచిత పోరాటంతో తెలుగోడి సత్తా ప్రపంచానికి చాటి చెప్పాడు. 53 బంతుల్లో 3 ఫోర్లు, 4 సిక్సులతో 69 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. హైఓల్టేజ్ మ్యాచ్‌లో చెలరేగిన తిలక్ పేరు దేశవ్యాప్తంగా మార్మోగుతోంది. మనోడిపై అందరూ ప్రశంసలు కురిపిస్తున్నారు. తిలక్ సోమవారం యూఏఈ నుంచి హైదరాబాద్ చేరుకున్నాడు. శంషాబాద్ ఎయిర్ పోర్టులో అతడికి ప్రభుత్వ అధికారులు, ఫాన్స్ ఘన స్వాగతం పలికారు. 'చాలా సంతోషంగా ఉంది. ఆసియా కప్ ÷నైల్‌లోని ఇన్నింగ్స్ ఎప్పటికీ గుర్తుంటుంది. ÷నైల్‌లో అందరం సమష్టిగా కష్టపడ్డాం. నేను చాలా ఒత్తిడిలోనే బ్యాటింగ్ చేశా. దేశాన్ని గెలిపించాలన్న లక్ష్యంతో ఆడా. పాకిస్థాన్ ప్లేయర్స్ చాలా ఒత్తిడికి గురిచేశారు, అయినా పట్టించుకోలేదు. మ్యాచ్ గెలిచి వారికి ధీటుగా బదులివ్వాలని అనుకున్నా. టోర్నీలో ప్రతి మ్యాచ్‌లో వ్యూహాలు మార్చుకుంటూ ముందుకువెళ్లాం. నా విజయంలో తల్లిదండ్రులు, కోచ్ దే కీలక పాత్ర. నా క్రికెట్ కెరీర్ కోసం చిన్నప్పటినుంచి ఎంతో కృషి చేశారు' అని చెప్పాడు.

## జూబ్లీహిల్స్ ఓటర్ల జాబితా విడుదల

**- మొత్తం ఓటర్లు 3 లక్షల 99 వేలు ఉన్నట్లు వెల్లడి**

హైదరాబాద్,సెప్టెంబర్30( వెలుతురు):

జూబ్లీహిల్స్ ఉపఎన్నిక కోసం ఎన్నికల కమిషన్ కసరత్తు పూర్తి చేసింది. ఈ మేరకు జూబ్లీహిల్స్ ఉపఎన్నిక తుది ఓటర్ల జాబితా విడుదల చేసింది. జాబితాను అధికారి సుదర్శన్ రెడ్డి మంగళవారం విడుదల చేశారు. ఈ నేపథ్యంలో జూబ్లీహిల్స్‌లో మొత్తం ఓటర్లు 3 లక్షల 99 వేలు ఉన్నట్లు తెలిపారు. జూలై 1న అర్హత తేదీగా తీసుకుని ఓటర్ల జాబితా సవరణ చేసినట్లు పేర్కొన్నారు. సవరణ అనంతరం జాబితాలో 2,07,382 మంది పురుషులు, 1,91,593 మంది మహిళలు, 25 మంది ట్రాన్స్‌జెండర్ ఓటర్లు, 6,106 మంది యువ ఓటర్లు, 2,613 మంది వృద్ధులు , 1,891 మంది దివ్యాంగులు ఉన్నట్లు స్పష్టం చేశారు. కాగా, 139 కేంద్రాల్లో 409 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేస్తున్నట్లు సుదర్శన్ రెడ్డి వెల్లడించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఆకస్మిక మరణంతో ఈ స్థానం ఖాళీ అయిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఎన్నికలను స్వేచ్ఛగా, పారదర్శకంగా నిర్వహించేందుకు ఈసీ కీలక చర్యలు చేపట్టింది. దీనిలో భాగంగా జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గానికి ఉప ఎన్నిక నిర్వహించేందుకు కేంద్ర ఎన్నికల సంఘం సన్నాహాలు పూర్తి చేసింది. జూబ్లీహిల్స్‌కు జరుగుతోంది ఉపఎన్నిక అయినా.. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో ఈ ఎన్నికపై ఆసక్తి నెలకొంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో నగరంలో అధికార కాంగ్రెస్ పార్టీకి ఆశించినన్ని సీట్లు దక్కకపోవడంతో.. ఈ ఉపఎన్నికతో నగరంలో తన ఉనికి చాటుకోవాలని చూస్తోంది. మరోపక్క బీఆర్ఎస్ పార్టీ ఉన్న సీటును కాపాడుకోవాడానికి వ్యూహాలు రచిస్తోంది. అయితే.. తుది జాబితా విడుదల కావడంతో త్వరలోనే ఉప ఎన్నిక జరిగే అవకాశం ఉంది.

# గందరగోళంలో ఆర్థిక శాఖ

హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 30: తెలంగాణ ఆర్థిక శాఖలో గందర గోళం నెలకొంది. ఫైనాన్స్ ప్రినిపాల్ సెక్రెటరీ ఉద్యోగుల రిటైర్డ్ మెంట్ డబ్బులను సైతం ఇవ్వడం లేదట. ప్రభుత్వం మీద భారం మోపి ఓటేసిన వారికీ ఇలా జరగడం పట్ల జోరుగా చర్చ నడుస్తోంది. ఉద్యోగుల జిపిఎఫ్ ఫండ్, ఏరియల్స్ , గ్రాడ్యుయేట్ డబ్బులు సైతం విడుదల చేయక పోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. ఎన్నోసార్లు బాధితులు సచివాలయం చుట్టూ చక్కర్లు కొట్టి వెళ్తున్నారు. నామామాత్రానికి కూడా సెక్రెటరీ అనుమతి దొరకదు. సందీప్ కుమార్ సుల్తానియా ను కలుద్దామని ఎవరైనా బాధితులు వెళితే పాసులు జారీ చేసే కార్యాలయం నుండి మొదలు సచివాలయం రెండో ఫ్లోర్ వరకు అంక్షలే. రెండో ఫ్లోర్ వెళ్లాలంటే ఉద్యోగులు జంకుతున్న పరిస్థితి నెలకొంది. గత చరిత్ర



లో ఎన్నడూ ఇలాంటి పరిస్థితి చూడలేదని ఓ రిటైర్ ఉన్నతాధికారి చెప్పడం శోచనీయం. ఇక ఆర్థిక శాఖ మంత్రి పరిస్థితి అంతే. సెక్రెటరి , ఆర్థిక శాఖ మంత్రి చాంబర్లకు వెళ్లాలంటే ముఖ్య మంత్రి కార్యలయంలో కూడా లేనన్ని ఆంక్షలు , అనుమతులు. ఒక్క రెండో అంతస్తులోనే దాదాపు ఇరవై మంది పోలీస్ సిబ్బంది ఉంటున్నారు. గతంలో ఆర్థిక శాఖ మంత్రిగా హరీష్ రావు ఉన్నప్పుడు ఇదే తరహా పొలిసు సెక్యూరీపై ఉండేది. దానిపై అప్పట్లో అసెంబ్లీ వేదికగా విమర్శలు చేసిన ప్రస్తుత ఫైనాన్స్ మంత్రి తీరుపై కూడా అదే తరహా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అసెంబ్లీ సీఎల్పీ లీడర్ గా ప్రజల కోసం , ప్రజల తరుపున , ఉద్యోగుల కోసం , ఉద్యోగుల తరుపున గళం విప్పిన ప్రస్తుత ఆర్థిక శాఖ మంత్రి తీరు అధికారం రాగానే ఎందుకు మారిపోయిందని ప్రజలు అడుగుతున్నారు ప్రజలు. అదే విధంగా సంవత్సరం నర కాలం నుండి ఫైళ్లు చూసే పరిస్థితి లేదు. ఒక్కసారి అయన ఛాంబర్ కు ఫైల్ వెళితే మినిమమ్ ఆరు నెలలు ఆగాల్సిందే అంటున్నారు కింది స్థాయి ఉద్యోగులు.

## 8 వ తేది నాడు కోర్టులో రిజర్వేషన్ల అంశంపై గెలిచి తీరుతామన్న నేతలు

**- 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చి ఎన్నికలకు వెళ్తున్నాం**

**- తమిళనాడు లో తరహాలో ఇక్కడ కూడా రిజర్వేషన్లు అమలు అవుతాయి**

**- మినిస్టర్ క్వార్టర్స్ లో మంత్రి పొన్నం ప్రభాకర్ నివాసంలో బీసీ నేతల కీలక సమావేశం**



హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 30: మినిస్టర్ క్వార్టర్స్ లో మంత్రి పొన్నం ప్రభాకర్ నివాసంలో బీసీ నేతల కీలక సమావేశం సమావేశంలో పాల్గొన్న పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు కొండా సురేఖ,వాకిటి శ్రీహరి,ప్రభుత్వ సలహాదారు కే.కేశవరావు, సీనియర్ నాయకులు వి. హనుమంతరావు,రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్,ప్రభుత్వ విప్ లు ఆది శ్రీనివాస్, బిర్ల ఐలయ్య, ఎమ్మెల్యేలు ఈర్లపల్లి శంకరయ్య, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్,మినరల్స్ కార్పొరేషన్ చైర్మన్ ఈరవత్రి అనిల్, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు,ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలు తదితర అంశాల పై చర్చ న్యాయపరమైన అంశాల్లో రిజర్వేషన్ల పై ఎలా ముందుకు వెళ్ళాలో సమావేశంలో చర్చ 8 వ తేది నాడు కోర్టులో రిజర్వేషన్ల అంశంపై గెలిచి తీరుతామన్న నేతలు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చి ఎన్నికలకు వెళ్తున్నాం తమిళనాడు లో తరహాలో ఇక్కడ కూడా రిజర్వేషన్లు అమలు అవుతాయి తమిళనాడు లో ఇటీవల కోర్టు తీర్పు గవర్నర్, రాష్ట్రపతి వద్ద ఉన్న పెండింగ్ బిల్లులు మూడు నెలలకు మించి ఉంటే రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసుకోవచ్చని ఉందనీ కోర్టు తీర్పు నేపధ్యంలో తెలంగాణ లో కూడా రిజర్వేషన్లు అమలు అవుతాయన్న నేతలు

## నార్సింగ్‌లో ఎఫ్‌టిఎల్ ఆక్రమించి నిర్మాణాలు

**- ఆదిత్య వింటేజ్ నిర్మాణాలను అడ్డుకోని సర్కార్**


**- హైడ్రా తీరును తప్పపట్టిన ఎంపి రఘునందన్**



హైదరాబాద్,సెప్టెంబర్30( వెలుతురు): నార్సింగ్ పోలీస్ స్టేషన్ ఎదురుగా సర్వీస్ రోడ్డును మింగి ఆదిత్య వింటేజ్ భారీ భవనం నిర్మిస్తున్నారని ఎంపీ రఘునందన్ రావు ఆరోపించారు. దీనిపై ఎందుకు దృష్టి పెట్టడం లేదన్నారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ... అడ్డగోలుగా ఆదిత్య వింటేజ్ నిర్మాణాలు చేపడుతున్నారని.. సర్వీస్ రోడ్డు లేకుండా నిర్మాణం చేస్తుంటే ఎలా అనుమతి వచ్చిందని ప్రశ్నించారు. ఎఫ్‌టీఎల్‌లో నిర్మాణం జరుగుతోందన్నారు. ఎవరి ప్రమేయంతో ఈ నిర్మాణాలు చేస్తున్నారని నిలదీశారు. దీనిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహిరంగ లేఖ రాస్తున్నట్లు తెలిపారు. అలాగే హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు కాపీ పంపుతానని ఎంపీ చెప్పారు. పేదోడి ఇండ్లను అడ్డగోలుగా కూలగొడుతున్నారని... పెద్దలకు ఎలా అనుమతులు ఇస్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి కి చిత్త శుద్ధి ఉంటే ఈ నిర్మాణాన్ని ఆపాలన్నారు. నిర్మాణం ఆపకపోతే న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని హెచ్చరించారు. హెచ్ఎమ్‌డీఏ అధికారులే కేసులు వేస్తారని.. మళ్లీ వారే అనుమతి ఇస్తారని విమర్శించారు. ఈ నిర్మాణ అనుమతులలో సీఎం రేవంత్ రెడ్డి ఇన్వాల్వ్ అయ్యారా.. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఇన్వాల్వ్ అయ్యారా అని ప్రశ్నించారు. ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్, హద్దులు తొలగించారని క్రిమినల్ కేసులు నమోదు చేశారని.. ఈ నిర్మాణంలో సూట్ కేసులు అందుకుంటున్న మంత్రులు ఎవరో సీఎం రేవంత్ రెడ్డి విచారణ చేయించాలని డిమాండ్ చేశారు. టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ నీతి వాఖ్యలు చెబుతుంటారు.. అందుకే ఆయనకు చెబుతున్నాను.. మంత్రుల మీద చర్యలు తీసుకోమని ఏఐసీసీకి లేఖ రాయండి' అంటూ హితవుపలికారు. వంద శాతం అవినీతి జరిగిందని.. అక్రమ నిర్మాణం జరిగిందని ఎంపీ రఘునందన్ రావు స్పష్టం చేశారు.

## హైకోర్టు తీర్పు ప్రకారమే అనుమతుల పునరుద్ధరణ

హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 30: హైకోర్టు తీర్పును అనుసరించి రంగారెడ్డి జిల్లా మంచిరేవుల గ్రామంలో ఆదిత్య కంపెనీ నిర్మాణ సంస్థకు హెచ్ఎండిఏ అనుమతులను పునరుద్ధరించింది. ఇందులో ఎలాంటి నిబంధనల ఉల్లంఘన జరగలేదు. 2022 లోనే ఆదిత్య కేడియా రియాల్టర్స్ కంపెనీకి రంగారెడ్డి జిల్లా గండిపేట మండలంలోని మంచిరేవుల గ్రామంలో 9.19 ఎకరాల విస్తీర్ణంలో బహుళ అంతస్తుల భవన నిర్మాణానికి హెచ్ఎండిఏ అనుమతులు ఇచ్చింది. అయితే, మూసీ నది బఫర్ జోన్ ను ఆక్రమించి అక్కడ రిటైనింగ్ వాల్ ను నిర్మించినట్లు 2023 జూలై 3న హెచ్ఎండిఏ, ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు చేపట్టిన సంయుక్త తనిఖీలు తేలింది. 2 ఆగస్టు 2023 నాడు ఆ సంస్థకు హెచ్ఎండిఏ షోకాజ్ నోటీసులు జారీ చేసింది. ఆ సంస్థ ఇచ్చిన వివరణ సంతృప్తికరంగా లేనందున 18 ఆగస్టు 2023న భవన నిర్మాణ అనుమతులను రద్దు చేసింది. రిటైనింగ్ వాల్ ను తొలగించాలని ఆ సంస్థకు హెచ్ఎండిఏ ఆదేశశాలు జారీ చేసింది. అనుమతులను రద్దు చేయడానికి సవాలు చేస్తూ ఆదిత్య సంస్థ హైకోర్టుకు వెళ్లింది. మరోసారి తనిఖీలు చేపట్టి నివేదిక ఇవ్వాలని హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది. కోర్టు ఉత్తర్వులను అనుసరించి 26 ఫిబ్రవరి 2024న అధికారులు చేపట్టిన తనిఖీల్లో ఆ సంస్థ రిటైనింగ్ వాల్ ను తొలగించినట్లు తేలింది. అనుమతులను పునరుద్ధరించాలని 1 మార్చి 2024న హైకోర్టు తీర్పు ఇచ్చింది. హైకోర్టు తీర్పు నేపథ్యంలో భవన నిర్మాణ అనుమతులను పునరుద్ధరించాల్సిన అనివార్యత ఏర్పడింది. 20 జూన్ 2024న అనుమతులను పునరుద్ధరిస్తూ హెచ్ఎండిఏ ఉత్తర్వులు జారీ చేసింది. కాగా, మంచిరేవుల గ్రామంలోని సర్వే నెంబరు 476/AA1, 476/ AA2 లోని 9.19 ఎకరాల విస్తీర్ణంలో 38 అంతస్తుల బహుళ అంతస్తుల భవన నిర్మాణానికి అనుమతులు ఇవ్వాలని కోరుతూ 12 మే 2022న హెచ్ఎండిఏ కార్యాలయానికి ఆదిత్య సంస్థ దరఖాస్తు చేసింది. ప్రతిపాదిత భూమికి సమీపంలో మూసీ నది ఉన్నట్లు గుర్తించి ఆ సంస్థను స్పష్టత అడగడం జరిగింది. 8 అక్టోబరు 2021న ఇరిగేషన్ శాఖ , రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఇచ్చిన ఎన్వోసీలను హెచ్ఎండిఏ కు సమర్పించింది. ఆదిత్య కంపెనీ ప్రతిపాదనలను మల్టీ స్టోర్డ్ బిల్డింగ్ (MSB) కమిటీ సమావేశంలో చర్చించిన తర్వాత భవన నిర్మాణ అనుమతులను ఇవ్వడానికి నిర్దేశిత ఫీజు చెల్లించాలని ఆ సంస్థకు సూచించింది. నిర్ణీత ఫీజు చెల్లించిన తర్వాతే హెచ్ఎండిఏ 19 ఆగస్టు 2022న భవన నిర్మాణ అనుమతులను జారీ చేసింది.



## రాష్ట్ర వ్యాప్తంగా బతుకమ్మ వేడుకలు తెలంగాణ గర్వం

బతుకమ్మ పండుగను గిన్నిస్ బుక్ రికార్డు స్థాయికి తీసుకెళ్లేలా ప్రోత్సహించిన సీఎం రేవంత్ రెడ్డి కి మహిళా కాంగ్రెస్ ప్రత్యేక ధన్యవాదాలు. బతుకమ్మ కేవలం పండుగ కాదు,తెలంగాణ మహిళల ఆత్మగౌరవం, సంప్రదాయం, సంస్కృతి, వారసత్వం ప్రతిబింబం. కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రపంచానికి తెలంగాణ సాంస్కృతిక వైభవం పరిచయం అవుతూ, స్త్రీ శక్తి గౌరవం మరోసారి నిరూపితమైంది. రేఖ బోయలపల్లి తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు

# సంపాదకీయం.. ఆదివాసీల అస్తిత్వ సమస్య !

రకరకాల పంచాయితీలు.. కులాల కుంపట్లు, మతాల మధ్య చిచ్చులు...వాటి సృష్టికర్తలు రాజకీయ నాయకులు..పాలకులే కావడం గమనించాలి. తమ స్వార్థ రాజకీయం కోసం రాజకీయ నేతలు ఎంతకైనా తెగిస్తారు. పంచాయితీ ఎన్నికల నగరా మోగడం చూశాక..రిజర్వేషన్ల తకరారు తెరపైకి వచ్చింది. బిసిలు లేని చోట బిసి రిజర్వేషన్లు...ఎస్సటీలు లేనిచోట ఎస్సీ రిజర్వేషన్లు...ఎస్టీలు లేనిచోట ఎస్టీ రిజర్వేషన్లు... ఇదంతా కూడా సమాచార లోపంతో చేసినదిగానే భావించాలి. తమవద్ద మచారం సంపూర్ణంగా లేదనడానికి ఇంతకన్నా నిదర్శనం అక్కర్లేదు. ఈ క్రమంలో బిసిల కులగణన సక్రమంగా జరిగిందనడానికి అనుమానిం చాల్సిందే. బిసిల్లో ఉన్నత వర్గాలకుకాకుండా అట్టడుగు వర్గాలు, కులాలకు టిక్కెట్లు ఇచ్చి కాంగ్రెస్, ఇతర పార్టీలు తమ చిత్తశుద్దిని చాటాలి. రాజకీయంగా అందరికీ అధికారం దక్కేలా చేయాలి. కేవలం ఓటు బ్యాంక్ రాజకీయాలకు పాల్పడితే అది భస్మాసుర హస్తంలా తిరగబడుతుంది. ఎందుకంటే రాజకీయ నాయకులు చేస్తున్న పొరపాట్ల వల్ల ఆయా వర్గాలు లేదా కులాలు ఆందోళనకు దిగడం చూస్తున్నాం. తాజాగా ఎస్టీల ఆందోళన ఈ కోవలోకే వస్తుంది. తమ హక్కులకు భంగం వాటిల్లిందని, తమ ఉనికకే ప్రమాదం ఏర్పడిం దని ఇప్పుడు ఎస్టీలు ఆందోళనకు దిగారు. భయాల నేపథ్యంలో ఆదివాసీ తెగలలోని ఉద్యోగులు, నిరుద్యోగులు, విద్యార్థులు, ప్రజానీకం, ఆదివాసీ సంఘాలతో పాటు, అన్ని పార్టీల ఆదివాసీ ప్రజాప్రతినిధులను సమన్వయం చేసుకొని ఆయా జిల్లాల్లో ఆందోళనలు కొనసాగిస్తున్నారు. ఇది చూడడానికి స్వల్పంగానే కనిపించినా..అగ్గిరవ్వలాగా ఎక్కడో ఒకచోట తగులబెట్టగలదు. ఎందుకంటే ఆత్మగౌరవానికి



దెబ్బతగిలితే దాని పరిణామం తీవ్రంగా ఉంటుంది. డిసెంబర్ 9న ఉమ్మడి ఆదిలాబాద్, వరంగల్, ఖమ్మం, నల్లమల ఏజెన్సీ ప్రాంతాలలోని గూడేల నుంచి తొమ్మిది ఆదివాసీ తెగలు 'చలో రాజ్‌భవన్' నిర్వహిస్తున్నాయి. తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకు విజ్ఞాపన పత్రాన్ని సమర్పించాలని యోచన చేస్తున్నాయి. లంబాడీలను ఎస్టీ జాబితాల నుంచి తొలగించాలన్నది వారి ప్రధాన డిమాండ్ తమ హక్కులను వారు కాలరాస్తున్నారని, తమ అవకాశాలను కొల్లగొడుతున్నారని వారు ఆందోళనలు చేస్తున్నారు. 1976లో నాటి ఉమ్మడి ప్రభుత్వం కేవలం ఓటు బ్యాంకు రాజకీయ లబ్ది కోసం సంచారజాతి కులానికి చెందిన లంబాడా లను ఎస్టీ జాబితాలో చేర్చింది. దీంతో గత యాభై ఏళ్లుగా ఆదివాసులు అన్ని రంగాలలోనూ తీవ్ర అన్యాయానికి గురవుతున్నారన్నది వారి ఆందోళనకు కారణంగా ఉంది. ఆ కాలంలో పెద్దగా చదువుకోని, చట్టాలపట్ల అవగాహన లేని ఆదివాసీ రాజకీయ ప్రతినిధుల కారణంగా, ఆర్టికల్ 342 ప్రకారం పార్లమెంటరీ పక్రియలేమీ నిర్వహించకుండా, ఏకపక్షంగా లంబాడా, ఇంకా దానితో సారూప్యత కలిగిన కులాలను ఎస్టీ జాబితాలో చేర్చారు. అప్పటి నుంచీ నాటి హైదరాబాద్ స్టేట్‌లోని 9 ఆదివాసీ తెగలకు చెందాల్సిన 4శాతం రిజర్వేషన్లను గత యాభై ఏళ్ళుగా లంబాడా సామాజిక వర్గాలు యథేచ్ఛగా కొల్లగొడుతున్నాయని ఆరోపిస్తున్నారు. ఆదివాసులకు న్యాయంగా దక్కాల్సిన భూమి, విద్యా, ఉద్యోగ అవకాశాలను దోచుకోవ డంతో పాటు, అక్రమ రిజర్వేషన్లు గంపగుత్తగా అనుభవించి ఆర్థికంగా, రాజకీయంగా లంబాడాలు బలపడు తున్నారని వీరు ఆందోళనలు చేపట్టారు. గతంలో అనేకమార్లు ఈ ఆందోళనలు సాగాయి. కానీ ఈసారి అవి కొత్త రూపంలో ముందుకు వస్తున్నాయి. ఈనాటి తెలంగాణ రాష్ట్రంలో ఉన్నత వర్గాలకు చెందిన కులాలకు దీటుగా వారు అన్ని డిపార్టుమెంటుల్లోనూ, విశ్వవిద్యాల యాలలోనూ, రాజకీయ పార్టీలలోను తమ ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తున్నారు. గత యాభై ఏళ్లుగా అక్రమంగా ఇతర రాష్ట్రాలనుంచి వలస వచ్చిన లంబాడా సామాజిక వర్గాలు తమకు ఉన్న ఓటు బ్యాంకుతో అన్ని రాజకీయ పార్టీలను ప్రభావితం చేస్తూ ఆదివాసులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. అందుకే చట్టబద్ధత లేని లంబాడాలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని తెలంగాణ రాష్ట్రం లోని తొమ్మిది తెగలకు చెందిన ఆదివాసీ ప్రజలు, విద్యార్థులు, నిరుద్యోగులు, మహిళలు, ఉద్యోగ సంఘాలు 2017 డిసెంబర్ 9,న లక్షలాదిగా హైదరాబాద్ తరలివచ్చి తమ నిరసన తెలియచేశాయి. యావత్ తెలంగాణ సమాజం మద్దతు పొందాయి. తర్వాత కూడా ఆదివాసీ సంఘాలు ప్రజాసామ్యయుతంగా పలు పోరాటాలు చేస్తూ వచ్చాయి. 2018లో చలో ఢిల్లీ పేరుతో ఆదివాసీ ప్రతినిధి బృందం ఢిల్లీలో నిరసన కార్యక్రమాలు చేపట్టాయి. భారత రాష్ట్రపతికి విజ్ఞాపన పత్రాలు సమర్పించాయి. 2019లో చలో ఢిల్లీ కార్యక్రమాన్ని రాంలీలా మైదానంలో దాదాపు 9 తెగల ఆదివాసీ ప్రజానీకం లక్ష మందితో నిర్వహించింది. నాటి ఆదిలాబాద్ పార్లమెంటు సభ్యులు సోయం బాబురావు ఆధ్వర్యంలో ఈ తొమ్మిది తెగల ప్రతినిధులు దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కూడా కలిశారు. సుగాలీ, లంబాడా, బంజరాలను భారత రాజ్యాంగం లోని ఆర్టికల్ 342(2) ప్రకారం కలపలేదని అన్ని ఆధారాలను సమర్పించారు. దీని తరువాత కూడా అనేకసార్లు కేంద్ర ప్రభుత్వంలోని హోంశాఖామాత్యులు, గిరిజన సంక్షేమ, న్యాయశాఖ మంత్రులకు నివేదికలు అందజేశారు. అయినా నేటికీ న్యాయం జరగలేదన్నదే వారి ఆరోపణ. ఆదివాసుల సంస్కృతి సంప్రదాయాలు భిన్నంగా ఉంటాయి. లంబాడాల ఆచార వ్యవహారాలు భిన్నంగా ఉంటాయి. వారు కేవలం మైదానప్రాంతాలకు చెందిన వారు మాత్రమే. ఈ క్రమంలో క్రమంగా లంబాడాలు ఆదివాసీ ప్రాంతాల్లో కూడా పాదం మోపుతూ వచ్చారు. ఆదివాసులకు చెందాల్సిన ఏజన్సీ భూములను ఆక్రమించారని తుడుందెబ్బ లాంటి సంస్థ ఆరోపిస్తూ వచ్చింది. ఆదివాసీ సమాజ ఆరాధ్య దైవాలైన ప్రకృతి వనదేవతలు, ఆదివాసీ ఆడబిడ్డలైన సమ్మక్క -సారలమ్మ జాతరలు అసలుసిసలు ఆదవాసీల జీవితంలో పెనవేసు కున్నాయి. తమ ఆచార వ్యవహారాలు, అడవులతో అనుబంధం ప్రత్యేకంగా చెప్పనక్కరలేదని అంటున్నారు. ఇవన్నీ కాదనిమైదాన ప్రాంతానికి చెందిన లంబాడా తెగను ఎస్టీలో చేర్చడం రాజ్యాంగ విరుద్దంగా పోరాడుతున్నారు. ఈ క్రమంలో ప్రభుత్వాలు ఆలోచనచేయాలి. రాజకీయనేతలు ఆలోచించాలి. సమస్యను నాన్చకుండా, ఎందుకు ఈ విపరణామం వచ్చిందో గుర్తించాలి.

## హెచ్-1బీ లాటరీ విధానంలో మార్పులు

**- డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ ప్రతిపాదనలు**




**వాషింగ్టన్,సెప్టెంబర్30( వెలుతురు):**

హెచ్-1బీ కోసం ప్రస్తుతమున్న లాటరీ విధానాన్ని మార్చాలని డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ భావిస్తోంది. అధిక నైపుణ్యం కలిగిన విదేశీయులను మాత్రమే అనుమతించడం, అమెరికన్లకు ప్రాధాన్యం కల్పించే ఉద్దేశంతో వీటిని రూపొందించినట్లు తెలుస్తోంది. ఉద్యోగి వేతనస్థాయిని అనుసరించి రిజిస్ట్రేషన్‌లో ప్రాధాన్యం కల్పించడం, వేతన వర్గీకరణ (ఒకటి నుంచి నాలుగు) ఆధారంగా దరఖాస్తులను విభజించడం వంటి చర్యలు తీసుకోనున్నారు. హెచ్-1బీ, ఎల్-1 వీసాలను సంస్కరించాలని, విదేశీ ఉద్యోగుల నియామకం విషయంలో కఠిన నిబంధనలు ఉండాలని పలువురు యూఎస్ సెనెటర్లు డిమాండ్ చేస్తున్నారు. ఈమేరకు సెనెటర్లు చక్ గ్రాస్లీ, డిక్ డర్బిన్ బిల్లును ప్రవేశపెట్టారు. కార్పొరేట్ దుర్వినియోగాన్ని అరికట్టి అమెరికా ఉద్యోగులను రక్షించడమే లక్ష్యమని ఈసందర్భంగా వారు వెల్లడించారు. హెచ్-1బీ వీసా ల విషయంలో అమెరికా కఠిన చర్యలు తీసుకుంటోంది. ఇటీవల వాటి ఫీజును 215 డాలర్ల నుంచి లక్ష డాలర్లకు పెంచుతూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. తాజాగా అమెరికా వాణిజ్య మంత్రి హాళవార్డ్ లుట్నిక్ కీలక వ్యాఖ్యలు చేశారు. 2026 ఫిబ్రవరికి ముందే ఆ వీసాల జారీ పక్రియలో గణనీయమైన మార్పులు ఉంటాయని వెల్లడించారు. పాత విధానంలో లోపాలు ఉన్నాయని వ్యాఖ్యానించారు. ఇటీవల ట్రంప్ ప్రకటించిన వీసా ఫీజు ప్రపంచవ్యాప్తంగా పెను సంచలనం సృష్టించింది. హెచ్-1బీ వీసాపై విధించిన లక్ష డాలర్ల రుసుము వార్షిక ఫీజు కాదని, దరఖాస్తు చేసుకొనే సమయంలో కట్టాల్సిన వన్‌టైమ్ ఫీజు మాత్రమేనని వైట్‌హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లీవిట్ స్పష్టత ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ వన్‌టైమ్ లక్ష డాలర్ల రుసుము ఇకపై కొత్తగా హెచ్-1బీ వీసాకు దరఖాస్తు చేసుకునేవారికే అమలుచేస్తామని, ప్రస్తుత వీసాదారులకు, రెన్యూవల్‌కు వర్తించదని చెప్పారు. దీనిని ఉద్దేశించి వాణిజ్య మంత్రి మాట్లాడారు. నుంచి ఈ పక్రియ అంతా అమల్లోకి వస్తుంది. నా అంచనా ప్రకారం ఇప్పుడు.. 2026లో గణనీయమైన మార్పులు ఉంటాయని పేర్కొన్నారు. లక్ష డాలర్ల ఫీజు కారణంగా రానున్న రోజుల్లో ఆ వీసాపై వచ్చే వారి సంఖ్యలో మార్పు ఉంటుందని అంచనా వేశారు. లాటరీ విధానంలో కూడా మార్పులు ఉండొచ్చునేలా వ్యాఖ్యలు చేశారు. ఒక దేశం లాటరీ ద్వారా నైపుణ్యం కలిగిన కార్మికులను తెచ్చుకోవడం ఏంటని ప్రశ్నించారు. పాత వీసా విధానంలో లోపాలున్నాయని, ఫలితంగా అనుభవం లేని టెక్ కన్సల్టెన్సీలు దేశంలో కుటుంబాలతో సహా ప్రవేశించాయని అసంతృప్తి వ్యక్తంచేశారు. నిపుణులైన కార్మికులు మాత్రమే దేశంలోకి వచ్చేలా అమెరికా ప్రభుత్వం ప్రతిపాదనలు సిద్ధం చేస్తోందని ఇప్పటికే వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే.

## ట్రంప్ డిఫర్డ్ రిజిగ్నేషన్ ప్రోగ్రాం

**- లక్ష మందికి పైగా ఫెడరల్ ఉద్యోగులకు ఉద్వాసన**

**వాషింగ్టన్,సెప్టెంబర్30( వెలుతురు):**

అమెరికా ప్రభుత్వ చరిత్రలోనే అతిపెద్ద సామూహిక రాజీనామాకు రంగం సిద్ధమైంది. అధ్యక్షుడు ట్రంప్ తీసుకొచ్చిన డిఫర్డ్ రిజిగ్నేషన్ ప్రోగ్రాంలో భాగంగా మంగళవారం నుంచి లక్ష మందికి పైగా ఫెడరల్ ఉద్యోగులు విధులకు దూరమయ్యే అవకాశం ఉంది. ఈ కార్యక్రమం మొత్తం 2,75,000 మంది ఉద్యోగులపై ప్రభావం చూపుతుందని వైట్‌హౌస్ ప్రతినిధి వెల్లడించారు. ఈ రాజీనామా పథకం కింద 2 లక్షల మంది ఉద్యోగులు పని చేయకుండానే ఎనిమిది నెలల వరకు పూర్తి జీతభత్యాలు పొందే అవకాశం ఉంది. సెనేట్ డెమొక్రాట్ల నివేదిక ప్రకారం, ఈ కార్యక్రమానికి 14.8 బిలియన్ డాలర్ల వ్యయం అవుతుంది. అయితే, దీర్ఘకాలంలో ఇది ఏటా 28 బిలియన్ డాలర్లు ఆదా చేస్తుందని, చరిత్రలోనే ఇది అత్యంత సమర్థవంతమైన ఉద్యోగుల తగ్గింపు ప్రణాళిక అని పరిపాలన అధికారులు వాదిస్తున్నారు. ఉద్యోగులకు ఎలాగూ జీతాలు చెల్లించాల్సి ఉన్నందున, ప్రభుత్వానికి అదనపు భారం లేదని శ్వేతసౌధం పేర్కొంది. ఈ రాజీనామా కార్యక్రమంపై కార్మిక సంఘాలు కోర్టులో దావా వేశాయి.

## పెట్టుబడుల లక్ష్యంగా ఫ్రాన్స్‌కు గొట్టిపాటి

**- ట్రూ అప్ ఛార్జీలతో విద్యుత్ ఛార్జీల బాదుడు**

**- గత జగన్ ప్రభుత్వంపై గొట్టిపాటి విమర్శలు**



**అమరావతి,సెప్టెంబర్30( వెలుతురు):**

రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించటమే లక్ష్యంగా మంత్రి గొట్టిపాటి రవి కుమార్ నేతృత్వంలోని అధికారుల బృందం మంగళవారం నుంచి ఫ్రాన్స్‌లో పర్యటించనుంది. నవంబర్ 14, 15 తేదీల్లో విశాఖలో జరిగే సీఐఐ సదస్సుకు పారిశ్రామిక వేత్తలను ఈ బృందం ఆహ్వానించనుంది. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ.. దేశ చరిత్రలో తొలిసారి విద్యుత్ చార్జీలు ట్రూ డౌన్ చేసిన ఘనత చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వానిది అని కొనియాడారు. విద్యుత్ సంస్కరణలకు నాంది పలికి తక్కువ ఖర్చుతో నాణ్యమైన విద్యుత్ అందించే పక్రియకు శ్రీకారం చుట్టింది చంద్రబాబే అని తెలిపారు. ప్రతీ ఏటా 5 శాతం మేర పెరుగుతున్న విద్యుత్ వినియోగానికి తగ్గట్టుగా ఉత్పత్తిపైనా దృష్టి సారిస్తున్నామని మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు.అనైతిక విధానాలతో వ్యవస్థను అస్తవ్యస్తం చేసి ప్రజలపై జగన్ 18వేల కోట్ల భారం మోపారని విమర్శించారు. జగన్ పాపాలను ఈనాటికీ భరిస్తూనే చార్జీలు తగ్గించి ప్రజలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తున్నామన్నారు. జగన్ పీపీఏ రద్దు చేయటం వల్ల ఉత్పత్తి అయిన విద్యుత్‌ను వాడుకోలేకపోయామని... అంతర్జాతీయ సమాజంలో తలదించుకోవటంతో రూ.9వేల కోట్లు పెనాల్టీ కట్టాల్సి వచ్చిందనని వెల్లడించారు. జగన్ దెబ్బకు పారిపోయిన పెట్టుబడిదారుల్లో తిరిగి నమ్మకం పునరుద్ధరించేందుకు కృషి చేస్తున్నామని చెప్పుకొచ్చారు. రానున్న రోజుల్లో మరింతగా విద్యుత్ చార్జీలు తగ్గిస్తామని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం సరైన ప్రణాళికలు లేకుండా షార్ట్ టర్మ్ పవర్ కొనుగోళ్లతో ప్రజలపై భారం మోపిందని వ్యాఖ్యానించారు. 17 శాతం ఉన్న షార్ట్ టర్మ్ పవర్ కొనుగోళ్లను కూటమి ప్రభుత్వం 6.8 శాతానికి తెచ్చిందన్నారు. స్వాపింగ్ విధానం ద్వారా పంజాబ్, హర్యానా రాష్ట్రాలతో విద్యుత్ ఇచ్చి పుచ్చుకునే దిశగా పని చేస్తున్నామని మంత్రి చెప్పారు. ఏఐ, ఐటీ పరిజ్ఞానం ద్వారా వాతావరణ పరిస్థితులు అధ్యయనం చేస్తూ విద్యుత్ డిమాండ్ అంచనా వేయగలుగుతున్నామని మంత్రి తెలిపారు. బ్యాటరీ స్టోరేజీ విధానంతో పాటు, స్వాపింగ్ విధానం, పీఎస్పీ, రెన్యూవల్ ఎనర్జీ, వంటి వినూత్న విధానాలతో ప్రజలకు నాణ్యమైన విద్యుత్ తక్కువ ఖర్చుకే ఇస్తామన్నారు. విద్యుత్ రంగంపై చంద్రబాబుకు ఉన్న అపార అనుభవంతో ప్రజలకు ఆదాయం సమకూరుస్తున్నారని అన్నారు.

## కరూర్ ఘటనపై తప్పడు వార్తల ప్రసారం

**- తమిళ యూ ట్యూబర్ అరెస్ట్**



**చెన్నై,సెప్టెంబర్30( వెలుతురు):**

తమిళనాడు రాష్ట్రంలోని కరూర్ జిల్లాలో టీవీకే చీఫ్ విజయ్ ప్రచార ర్యాలీలో జరిగిన తొక్కిసలాట ఘటనపై పోలీసులు విచారణ ముమ్మరం చేశారు. ఈ ఘటన నేపథ్యంలో ఇప్పటికే పలువురిని అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. తాజాగా ఓ యూట్యూబర్ ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. తొక్కిసలాట ఘటనపై తప్పుడు వార్తలు ప్రసారం చేస్తున్నారంటూ ఫిర్యాదులు రావడంతో తమిళనాడు యూట్యూబర్ ఫెలిక్స్ జెరాల్డ్ ను సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్టు చేశారు. అతడు రెడ్‌పిక్స్ పేరుతో యూట్యూబ్ ఛానల్‌ను నిర్వహిస్తున్నాడు. ఈ నేపథ్యంలో తొక్కిసలాట ఘటనపై తన ఛానల్‌లో తప్పుడు వార్తలను ప్రసారం చేస్తున్నట్లు ఫిర్యాదులు వచ్చాయి. దీంతో ఆయన్ని అరెస్ట్ చేసి విచారిస్తున్నట్లు పోలీసులు తాజాగా తెలిపారు. ఈ ఘటనపై తప్పుడు వార్తలను ప్రసారం చేస్తున్న మరో 25 మందిపై కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు.

## కృష్ణా రిటైనింగ్ వాల్ పక్కన ఊట

**- నీరు చేరి మునిగిపోతున్న ఇళ్లు**

**- శాశ్వత పరిష్కాం చూపాలన్న సిపిఎం**



**విజయవాడ,సెప్టెంబర్30( వెలుతురు):**

కృష్ణా నది తీవ్ర వరద ప్రవాహతో రిటైనింగ్ వాల్ పక్కన ఉన్న ఊట వల్ల వరద నీరు చేరి ఇండ్లు మునిగిపోతున్నాయని, ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చూపాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్ బాబూరావు డిమాండ్ చేశారు. మంగళ వారం కృష్ణా పరీవాహక ప్రాంతాలైన రామలింగేశ్వర నగర్, తారక రామానగర్, కృష్ణలంక, రణధీవే నగర్ లలో సిపిఎం నేతలు పర్యటించారు. వరదనీట మునిగిన ఇండ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా సిహెచ్ బాబూరావు మీడియాతో మాట్లాడుతూ .. సుదీర్ఘ ప్రజా పోరాటాల కృషితో సాధించుకున్న రిటైనింగ్ వాల్ వరద ప్రవాహం నుండి అనేక వేల ఇండ్లను కాపాడుతున్నదని హర్షాన్ని వ్యక్తం చేశారు. రిటైనింగ్ వాల్ పక్కన ఊట ఏర్పడకుండా, ఇళ్ళు మునగకుండా ప్రభుత్వం, కార్పొరేషన్, ఇరిగేషన్ శాఖలు శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. కృష్ణా కరకట్ట ప్రజలు వరద ముంపుకు గురికాకుండా ఉండేందుకు కృష్ణా నదిపై రిటైనింగ్ వాల్ నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేసి ఇక్కడి ప్రజలు, సిపిఎం సుదీర్ఘకాలం పోరాడి రిటైనింగ్ వాల్‌ను సాధించుకున్నారని గుర్తు చేశారు. రిటైనింగ్ వాల్ వలన కృష్ణా నదికి రెండు మూడు పర్యాయాలు వరద వచ్చినా ఇళ్ళు మునగకుండా అడ్డుకోగలిగిం దన్నారు. కానీ రిటైనింగ్ వాల్ పక్కన కృష్ణా నది ఊట రూపంలో ఇళ్ళను ముంచుతూ నీరు చేరుతుందని తెలిపారు. దాదాపు ఒక వరస ఇండ్లు ఈ వరద నీటితో మునిగిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. రిటైనింగ్ వాల్ పక్కన ఊట ఏర్పడకుండా, వరద నీట ఇండ్లు మునగకుండా ప్రభుత్వం, కార్పొరేషన్, ఇరిగేషన్ శాఖలు శాశ్వత పరిష్కారం చూపాలని బాబూరావు డిమాండ్ చేశారు.

## ఇమిగ్రేషన్ నిబంధనల అమలు కట్టుదిట్టం

**- ఓపిటి ప్రోగ్రామ్ విద్యార్థులు లక్ష్యంగా దాడులు**

**వాషింగ్టన్,సెప్టెంబర్30( వెలుతురు):**

ట్రంప్ ప్రభుత్వం మరోసారి ఇమిగ్రేషన్ నిబంధనల అమలును కట్టుదిట్టం చేయాలని నిర్ణయించింది. ఈసారి విదేశీ విద్యార్థులను అమెరికా ప్రభుత్వం లక్ష్యంగా చేసుకుంది. ఆప్షనల్ ప్రాక్టికల్ ట్రెయినింగ్(ఓపీటీ) ప్రోగ్రామ్ కింద ప్రత్యేకంగా రెండేళ్ల స్టెమ్-ఓపీటీ పొడిగింపులో ఉన్న విదేశీ విద్యార్థుల నివాసాలను ఆకస్మికంగా తనిఖీ చేసేందుకు ప్రభుత్వం నడుం బిగించింది. అమెరికాలో చదువుకుంటున్న భారతీయ విద్యార్థులు 3.3 లక్షలకు పైగా ఉండగా వీరిలో ఓపీటీలో 97,500 మంది నమోదై ఉన్నారు. ప్రభుత్వ తాజా చర్య భారతీయ విద్యార్థులపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది. అమెరికా సిటిజెన్‌షిప్ అండ్ ఇమిగ్రేషన్ సర్వీసెస్ (యూఎస్‌సీఐఎస్, ఇమిగ్రేషన్ అండ్ కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్(ఐసీఈ)కి చెందిన ఫ్రాడ్ డిటెక్షన్ అండ్ నేషనల్ సెక్యూరిటీ(ఎఫ్‌డీఎన్‌ఎస్) నుంచి అధికారులు విదేశీ విద్యార్థుల నివాసాలు, హాస్టళ్లను అప్రకటితంగా సందర్శిస్తున్నట్లు ఇమిగ్రేషన్ న్యాయవాదులు, విద్యార్థులు వెల్లడించారు. వీసా నిబంధనలను విదార్థులు పాటిస్తున్నదీ లేనిదీ అధికారులు తనిఖీ చేస్తున్నారు. విద్యార్థి చదువుతున్న చదువుకు, ఫామ్ ఐ-983 కింద తీసుకున్న శిక్షణ ప్రణాళికకు పొంతన ఉన్నదీ లేనిదీ తనిఖీ చేయడంతోపాటు వ్యాలీడ్ ఎఫ్-1 స్టేటస్‌ని నిర్వహిస్తున్నదీ లేనిదీ అధికారులు చూస్తున్నారు. ఈ తనిఖీల సందర్భంగా అధికారులు ధ్రువీకరణ పత్రాలతోపాటు కొన్ని కీలక ప్రశ్నలు సంధిస్తున్నారు. ఉద్యోగ విధులేమిటి, అవి విద్యార్థి డిగ్రీకి ఏ విధంగా సంబంధించినవి, పని గంటలు, జీతం, శిక్షణ లక్ష్యాలు, ఎంప్లాయ్‌మెంట్ ఆథరైజేషన్ డాక్యుమెంట్(ఈఏడీ) నిబంధనలు, హాజరు, విద్యార్హతలు వంటి ప్రశ్నలు విద్యార్థులకు అధికారుల నుంచి ఎదురవుతున్నాయి. విద్యార్థులు తీసుకోవలసిన జాగ్రత్తలపై నిపుణులు అనేక సూచనలు అందచేస్తున్నారు. ఐ-1983 ఫారమ్‌ని విద్యార్థులు అప్‌డేట్‌గా ఉంచుకోవాలి. ఉద్యోగ లేక చిరునామా మార్పులను యూఎస్‌సీఐఎస్‌కి, డిజిగ్నేటెడ్ స్కూల్ అఫీషియల్(డీఎస్‌ఓ)కి ఎప్పటికప్పుడు తెలియచేయాలి. ఐడీ, ఆఫర్ లెటర్లు, పే స్లిప్స్, ఉత్తర ప్రత్యుత్తరాలకు సంబంధించిన రికార్డులు భద్రంగా ఉంచుకోవాలి. తనిఖీ అధికారి గురించి తెలుసుకుని ప్రశ్నలకు నిజాయితీగా జవాబులివ్వాల్సి ఉంటుంది.

## స్థానిక సంస్థల ఎన్నికల సమరానికి సిద్ధంకావాలి బిజెపి ఒంటరిగా పోటీ చేస్తుంది

- బిజెపి రాష్ట్ర నాయకుడు గోగిరెడ్డి లచ్చిరెడ్డి



**మంచాల వెలుతురు సెప్టెంబర్ 30:**
మంచాల మండలం కేంద్రంలో ని బిజెపి పార్టీ కార్యాలయంలో బిజెపి మండల అధ్యక్షుడు నూకం రాజు ముదిరాజ్ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికల పైసమావేశం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర నాయకుడు గోగిరెడ్డి లచ్చిరెడ్డి విచ్చేసి కార్యకర్తలకు నాయకులకు పోటీచేసే అభ్యర్థులకు దిశానిర్దేశం చేశారు ఎంపీటీసీ జెడ్పీటీసీ మరియు సర్పంచ్ స్థానాల్లో అన్ని గ్రామాల్లో పార్టీ ఒంటరిగా పోటీ చేస్తుందని నాయకులు కార్యకర్తలు స్థానిక ఎన్నికల సమరానికి సిద్ధంకావాలని పిలుపునిచ్చారు ఈకార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఇంజమూరి వెంకట్ రెడ్డి జిల్లా నాయకులు దాన్నే భాషయ్య పిఎసిఎస్ డైరెక్టర్ జనార్దన్ రెడ్డి నరసింహారెడ్డి శ్రీశైలం యాదవ్ జిల్లా కౌన్సిల్ సభ్యులు జివిరాల పాండు, జక్క హరీష్, మండల ఉపాధ్యక్షులు యాట రమేష్ మండల ప్రధాన కార్యదర్శులు వెదిరె జగదీశ్వర్ రెడ్డి సీనియర్ నాయకులు మెండు వెంకటరెడ్డి కొంగర శేఖర్ రెడ్డి నల్ల రమేష్ జిలమోని వెంకటేష్ అనిరెడ్డి వెంకట్ రెడ్డి గడ్డం రాజేందర్ రెడ్డి బండి రాజుగౌడ్, శ్రీశైలం నెట్టు పాండు, పెద్దిరెడ్డి యాదగిరిరెడ్డి పూర్ణచందర్ గౌడ్, అన్ని గ్రామాల నాయకులు బూత్ అధ్యక్షులు కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొన్నారు

## రెండు చోట్ల దాడులు 86 మద్యం బాటిళ్ల సీజ్..



**హైదరాబాద్, వెలుతురు సెప్టెంబర్ 30:**
పహాడ్ షరీఫ్ వద్ద రంగారెడ్డి ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏఈఎస్ జీవన్ కిరణ్ అధ్వర్యంలో నిర్వహించిన దాడుల్లో 41 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. బషీర్బాగ్ వెలుతురు 30 సెప్టెంబర్ :గోవా, హర్యానా ఢీల్లీ ప్రాంతాల నుంచి మద్యం బాటిళ్లు వచ్చినట్లు గుర్తించారు.స్వాధీనం చేసుకున్న మద్యం బాటిల్లను సరూర్నగర్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ లో అప్పగించారు. ఎస్టీఎఫ్ బీ అండ్ డీ టీమ్‌లు శంషాబాద్ ఏరియాలో నిర్వహించిన దాడుల్లో 45 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. ఎస్టీఎఫ్ సీ టీమ్ సీఐ బిక్షారెడ్డి, డీ టీమ్ సీఐ నాగరాజులు సిబ్బంది కలిసి చేపట్టిన వాహన తనిఖీల్లో మద్యంబాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. రెండు చోట్ల పట్టుకున్న మద్యం బాటిళ్ల విలువ రూ. 2.50 లక్షలుగా ఉంటుందని అంచనాలు వేశారు.

## జాంబాగ్ లో ఘనంగా దేవి శరన్నవరాత్రి పూజలు



**హైదరాబాద్, వెలుతురు సెప్టెంబర్ 30:**
జాంబాగ్, పూసల బస్తిలో శ్రీ మారుతి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దేవి శరన్నవరాత్రి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా అమ్మవారి మండపం వద్ద ప్రత్యేక పూజలతో పాటు హోమం జరిపారు. కార్యక్రమంలో బజరంగ్ సేన రాష్ట్ర అధ్యక్షులు ఎన్ ఆర్ లక్ష్మణ్ రావు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దసరా పండుగ వేడుకలను మన హిందూ సంస్కృతి సాంప్రదాయాలకు అనుగుణంగా జరుపుకోవాలని ఆయన ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో రోహిత్, రాజు, సంతోష్, లడ్డు, శ్రీకాంత్, సిద్దు వివేక్, కన్నయ్య, లతోపాటు అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ మున్సిపల్ కమిషనర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్



**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 30:**
హైదరాబాద్ గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కమిషనర్ గారి జన్మదిన సందర్భంగా కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ కలిసి శుభాకాంక్షలు తెలియజేస్తూ కమిషనర్ గా పదవీ బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి కూడా హైదరాబాద్ నగరంలో కురుస్తున్న భారీ వర్షాలు నగరం ఎదుర్కొంటున్న అనేక సమస్యల పట్ల అవిశ్రాంతంగా శ్రమిస్తూ ఏ విధమైన సమస్య ఉన్నా మధ్య రాత్రి కూడా ఫోన్ చేసిన సమస్యకు పరిష్కారం చూపిస్తున్న కమిషనర్ గారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ వారిని కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది



ఉప్పల్.2 కురుమ నగర్ కాలనీలో సద్దుల బతుకమ్మ ను పూలతో పేర్చి గౌరమ్మని పెట్టి కాలనీ వాసులు అందరూ బతుకమ్మల చుట్టూ మహిళలు తిరుగుతూ ఆడారు

**ఉప్పల్ వెలుతురు సెప్టెంబర్ 30:**

# ఆరుట్ల గ్రామంలో సద్దుల బతుకమ్మ సంబరాలు



వేణుగోపాల స్వామి భజన మండలి దుర్గామాత ముందు బతుకమ్మ ఆడుతున్న మహిళలు



కూరగాయల మార్కెట్ కాలనీలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

**మంచాల వెలుతురు సెప్టెంబర్ 30:**
మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో సద్దుల బతుకమ్మ సంబరాల సందర్భంగా సోమవారం రాత్రి ఆరుట్ల వేణుగోపాలస్వామి భజనమండలి దుర్గామాత మడపం ముందు కూరగాయల మార్కెట్ కాలనీలో బతుకమ్మలు పెట్టి ఆటపాటలతో సద్దుల బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని సద్దుల బతుకమ్మ సంబరాలు విజయవంతం చేశారు

## లోయపల్లి గ్రామంలో దుర్గామాతకు ప్రత్యేక పూజలు చేసిన మాజీ సర్పంచ్ ఎల్లంకి అనిత నరసింహ గౌడ్

**మంచాల వెలుతురు సెప్టెంబర్30:**



మంచాల మండలం లోయపల్లి గ్రామంలో దేవి దుర్గామాత నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా లోయపల్లి గ్రామంలో ప్రతిష్టించిన దుర్గమాత మండపంలో ప్రత్యేక పూజలు చేసిన లోయపల్లి గ్రామ మాజీ సర్పంచ్ ఎల్లంకి అనిత నరసింహ గౌడ్ సందర్భంగా ఎల్లంకి నరసింహగౌడ్ మాట్లాడుతూ ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని దుర్గామాత అమ్మ వారిని కోరుకున్నారు ఈ కార్యక్రమంలో నరసింహ గౌడ్ కుటుంబ సభ్యులు వెంకటాచారి తదితరులు పాల్గొన్నారు

# భారతదేశం విశ్వగురువు గా ఎదగాలి

### వి హెచ్ పి మెదక్ విభాగ్ సంఘటన కార్యదర్శి పుట్టి మల్లేశం.





**చేగుంట వెలుతురు సెప్టెంబర్ 30:**
ఆర్ఎస్ఎస్ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా చేగుంట మండలంలోని చందాయిపేటలో





ఆర్ఎస్ఎస్ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా చేగుంట మండలంలోని చందాయిపేటలో విజయదశమి ఉత్సవాలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పబ్బ నగేష్, వక్త గా విశ్వహిందూ పరిషత్ మెదక్ విభాగ్ సంఘటన కార్యదర్శి పుట్టి మల్లేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా పుట్టి మల్లేష్ మాట్లాడుతూ భారతదేశం విశ్వ గురువుగా ఎదగాలంటే, భారతదేశంలోని భారతీయులందరూ సంఘటితంగా ఉన్నప్పుడే సాధ్యమవుతుందని, పంచ పరివర్తన ద్వారా ఆర్ఎస్ఎస్ సమాజంలో మార్పుకు ప్రయత్నిస్తుందని వారన్నారు. ఈ కార్యక్రమంలో రమేష్ గౌడ్, అన్నం ఆంజనేయులు, యాదగిరి,శోభన్, చల్లా లక్ష్మణ్, రామకృష్ణ, వెంకటరమణ, మల్లేశం,బాలేష్, తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ పాంప్లెట్స్ ఆవిష్కరణ



**హాలియా వెలుతురు న్యూస్ సెప్టెంబర్ 30:**
మంగళవారం రోజున హాలియా కేంద్రంలోని మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో ఎంఈఓ గుండా కృష్ణమూర్తి ఆధ్వర్యంలో తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ పాంప్లెట్స్ ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంఈఓ గుండా కృష్ణమూర్తి మాట్లాడుతూ అనుముల మండలంలోని నిరక్షరాస్యులు మరియు చదువులు మధ్యలో ఆపివేసిన వారు తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీలో చేరి పదవ తరగతి ఇంటర్మీడియట్ చదువును అభ్యసించవచ్చని తెలిపినారు ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని విద్యావంతులుగా మారవచ్చని అదేవిధంగా పదవ తరగతి సర్టిఫికెట్ ఇంటర్మీడియట్ సర్టిఫికెట్లు పొందుతూ చిరుద్యోగులు ప్రమోషన్ పొందవచ్చు అని తెలిపినారు తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ద్వారా పొందిన సర్టిఫికెట్లు రెగ్యులర్గా పొందిన సర్టిఫికెట్లతో సమానమని తెలిపినారు 10వ తరగతిలో చేరుటకు కనీస వయసు 14 సంవత్సరములని ఇంటర్మీడియట్ లో చేరుకు కనీస వయస్సు 15 సంవత్సరాల తెలిపినారు ఇంటర్మీడియట్ ఒకే సంవత్సరంలో పూర్తి చేయవచ్చని తెలిపినారు పదవ తరగతికి ఫీజు ఆన్లైన్ చార్జెస్ రిజిస్ట్రేషన్ ఫీజు అన్ని కలిపి 1050 రూపాయలని ఇంటర్మీడియట్ కు 1500 రూపాయలని తెలిపినారు ఆసక్తిగల విద్యార్థుల విద్యార్థులు ఎంఈఓ అనుముల వారి సెల్ నెంబర్ 79933 54 853 సంప్రదించవచ్చని తెలిపారు ఈ కార్యక్రమంలో ఆలియా మున్సిపాలిటీ కమిషనర్ రామ్ దుర్గా రెడ్డి మండల పరిషత్ అభివృద్ధి అధికారి సుజాత ఏపీఎం లక్ష్మీనారాయణ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు దాస వెంకన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగిరెడ్డి మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు


## జహీరాబాద్ పట్టణ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా బతుకమ్మ ఉత్సవాలు





**జహీరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 30:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో శ్రీ బతుకమ్మ పండుగను ఎంతో ఘనంగా, అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలు శ్రీ భక్త మార్కండేశ్వర ఆలయ ప్రాంగణంలో జరగగా, పెద్ద సంఖ్యలో పద్మశాలి బంధువులు బతుకమ్మలను అలంకరించి, ఆటపాటలతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పద్మశాలి భవనంలో ఇటీవల నిర్మించిన లిఫ్ట్‌ను సంఘం అధ్యక్షులు గడ్డం జనార్దన్ ప్రారంభించారు. అనంతరం బతుకమ్మ ఉత్సవాల్లో పాల్గొన్నవారికి మొదటి, రెండవ, మూడవ బహుమతులతో పాటు ప్రతీ బతుకమ్మకు కన్సోలేషన్ గిఫ్టులు అందించారు. ఈ వేడుకలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న జ్యోతి పండాల (తెలంగాణ రాజ్యాధికార పార్టీ ప్రధాన కార్యదర్శి) మాట్లాడుతూ, పద్మశాలీలు అన్ని రంగాల్లో రాణించే ప్రతిభా శాలిలు అని ప్రశంసించారు. రాజకీయంగా పద్మశాలీల ఐక్యత అవసరమని, రాబోయే శాసనసభ ఎన్నికల్లో కనీసం 10 నియోజకవర్గాల్లో విజయం సాధించాలని ఆకాంక్షించారు. జాగో తెలంగాణ వ్యవస్థాపకుడు, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ రాములు మాట్లాడుతూ, పద్మశాలీల ఐక్యతే విజయానికి మార్గమని, సమాజ సేవే వారి లక్ష్యంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో పగిడిమర్రి రాములు, బూస శ్రీనివాసరాజు, జ్యోతి పండాల, గడ్డం గోపాల్, సరిత తదితరులు విశేషంగా కృషి చేశారు. సంఘం నాయకులు కర్దాస్ మనోహర్, గడ్డం నాందేవ్, ఒగ్గు విట్టల్, మరెల్లి వెంకటయ్య, గడ్డం పాండు, మున్సిపల్ మేనేజర్ నీలి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## అనంతోజు పద్మశ్రీ రచించిన బతుకమ్మ పాటల పల్లకి పుస్తకాన్ని ఆవిష్కరించిన కేంద్ర మంత్రి బండి సంజయ్



**కరీంనగర్ వెలుతురు సెప్టెంబర్ 30:**
కరీంనగర్ వాస్తవ్యురాలు అనంతోజు పద్మ శ్రీ రచించిన బతుకమ్మ పాటల పల్లకి పుస్తకాన్ని కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ తెలంగాణ జానపదుల హృదయ స్పందనను పాటల రూపంలో రచించి 'బతుకమ్మ పాటల పల్లకి' పుస్తకాన్ని వెలువరించిన కవియిత్రి అనంతోజు పద్మశ్రీ అభినందనీయురాలన్నారు.. తెలంగాణ ప్రాంతీయ సంస్కృతిని పద్మశ్రీ అద్భుతంగా అక్షరబద్ధం చేశారని, తెలంగాణ సంప్రదాయాలకు పట్టం కట్టే ఇటువంటి మరిన్ని రచనలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కవయిత్రి కుటుంబ సభ్యులు జూపాక మల్లేశం, శాలిని, శ్రీజ తదితరులు పాల్గొన్నారు.

## దర్గమ్మగా వరంగల్ భద్రకాళి

**వరంగల్,సెప్టెంబర్30( వెలుతురు):**
వరంగల్‌లోని శ్రీ భద్రకాళి అమ్మవారి ఆలయంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు కన్నులపండువగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా అమ్మవారికి అర్చకులు విశేష పూజలు నిర్వహిస్తున్నారు. అమ్మవారిని మహాదుర్గ అలంకరణలో సుందరంగా అలంకరించారు. సింహవాహనంపై కొలువుదీరిన అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు భారీగా తరలి వచ్చారు. అమ్మవారి నామస్మరణతో ఆలయ ప్రాంగణం మారుమోగుతోంది. భక్తులు భారీగా రావడంతో అందుకు తగ్గట్లుగా ఏర్పాట్లు చేశారు.

# డిజిపిగా జితేందర్ పదవీవిరమణ

- ఘనంగా వీడ్కోలు పలికిన పోలీస్ అధికారులు
- తెలంగాణ పోలీసింగ్ అత్యంత నైపుణ్యం కలిగిందని వ్యాఖ్య

**హైదరాబాద్,సెప్టెంబర్30( వెలుతురు):** సాంకేతికతను ఉపయోగించడం, పోలీసులను సమన్వయంగా ఉపయోగించడం ద్వారా తెలంగాణ పోలీసులు అత్యుత్తమంగా పని చేస్తారని పదవీ విరమణ చేసిన డిజిపి జితేంద్ర తెలిపారు. నేషనల్, రాష్ట్ర స్థాయిలలో జరిగిన విపత్తుల నిర్వహణలో ఆయా బృందాల సహకారం ద్వారా ప్రజలను రక్షించడంలో విజయాలు సాధించామని ఆయన గుర్తుచేశారు. అలాగే కొత్త డిప్యూటీ పోలీస్ జనరల్ శివధర్ రెడ్డిని పరిచయం చేస్తూ.. అతని అనుభవం, ఉగ్రవాద, ఇంటెలిజెన్స్, అర్బన్ పోలీసింగ్‌లో నైపుణ్యం రాష్ట్రానికి ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. పోలీస్ సర్వీస్‌లో 33 సంవత్సరాల ఉన్నతమైన సేవల తర్వాత రాష్ట్ర డిజిపి జితేంద్ర పదవీ విరమణ చేశారు. వీడ్కోలు కార్యక్రమంలో తెలంగాణ పోలీస్ సీనియర్ అధికారులు, మాజీ అధికారులు, కుటుంబ సభ్యులు, స్నేహితులు మీడియా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జితేంద్ర మాట్లాడుతూ.. 'వీడ్కోలు అత్యంత ఉన్నత ప్రమాణాలతో ఏర్పాటు చేసారు. మార్చింగ్, బ్యాండ్ ప్రదర్శనలు, గుర్రాల బృందం ప్రదర్శన అద్భుతంగా జరిగాయి. ఈ కార్యక్రమం ఘనంగా జరిగేందుకు అకాడమీ డైరెక్టర్, సీనియర్ అధికారులు ఎంతో సహకరించారని అన్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ పోలీస్‌లలో తన అనుభవం అద్భుతమైనది అని తెలిపారు. పంజాబ్ నుండి ఆంధ్రప్రదేశ్‌కి కేటాయింపుపై, ఇక్కడి సీనియర్ అధికారుల మద్దతు, మార్గదర్శకత్వం నాకు గొప్ప స్ఫూర్తినిచ్చింది. ఇప్పుడు తెలంగాణ పోలీస్ మేము మా ఇల్లుగా భావిస్తున్నాం అని జితేంద్ర పేర్కొన్నారు. తమ




పదవీకాలంలో సాధించిన విజయాలను చెబుతూ.. గత 15 నెలల్లో రాష్ట్రంలో శాంతిభద్రతలు బాగా ఉన్నాయి.. నేరాలు అదుపులో ఉన్నాయి. మాదకద్రవ్యాలు, సైబర్ నేరాలు, అంతర్రాష్ట్ర ముఠాలు, బెట్టింగ్ రాకెట్లు ఇలా అన్ని కంట్రోల్ చేశామన్నారు. తన కుటుంబానికి, సీనియర్ అధికారులు, స్నేహితులు, ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ జితేంద్ర చివరగా.. తెలంగాణ పోలీస్ అభివృద్ధి కొనసాగాలి. నిరంతర శిక్షణ, సాంకేతికత, మానవ సామర్థ్యాల వినియోగం ద్వారా ప్రజలకు మరింత మెరుగైన సేవ అందించాలని అన్నారు.డిజిపి జితేందర్ పదవీ విరమణ చేశారు. డిజిపిగా 14 నెలలపాటు జితేందర్ పనిచేశారు. రాష్ట్ర పోలీసులు డిజిపి జితేందర్ కు ఫేర్ వెల్ పరేడ్ పదవీ విరమణ కార్యక్రమం నిర్వహించారు. జితేందర్ వీడ్కోలు కార్యక్రమానికి కొత్త డిజిపి శివధర్ రెడ్డి హాజరయ్యారు. సైబర్ క్రైమ్ నార్కోటిక్స్ కఠిన చర్యలు చేపట్టామని డిజిపి జితేందర్ తెలిపారు. పోలీసుశాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేశామని అన్నారు. అత్యాధునిక సాంకేతికత సాయంతో అనేక నేరాలు ఛేదించామని, కొన్ని సమస్యలను మానవతాకోణంలో పరిష్కరించామని చెప్పారు. బాధితులకు అండగా ఉండేందుకు పోలీసుశాఖ ఎల్లప్పుడూ సిద్ధం అని కొత్త డిజిపి శివధర్ రెడ్డికి వివిధ విభాగాల్లో చాలా అనుభవం ఉందని తెలియజేశారు. తన అనుభవంతో అద్భుతంగా విధులు నిర్వహిస్తారని భావిస్తున్నానని అన్నారు. తనకు సహాయ, సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. 33 ఏళ్ల పాటు పోలీసు సర్వీసులో ఉన్నానని, నేషనల్ పోలీస్ అకాడమీలో తనను ఎపి కేడర్ కు కేటాయించారని అన్నారు. ఇక్కడి అధికారులు తనకు ఎంతో సహకరించారని, డిజిపిగా ఉన్న 15 నెలల్లో శాంతిభద్రతలు అదుపులోకి తెచ్చానని చెప్పారు. రాష్ట్రంలో నేరాల రేటు తగ్గించేందుకు పలు చర్యలు చేపట్టామని, రాష్ట్ర పోలీసులకు జాతీయస్థాయిలో మంచి గుర్తింపు వచ్చిందని కొనియాడారు. కామారెడ్డి, నిజామాబాద్ వరదల్లో అనేకమంది ప్రాణాలను కాపాడామని, నార్కోటిక్స్, సైబర్ క్రైమ్ నేరాల కట్టడికి నిరంతర కృషి చేస్తున్నామని అన్నారు. బెట్టింగ్ మాఫియాపైనా లోతుగా దర్యాప్తు చేస్తున్నామని, ఇండియా జస్టిస్ రిపోర్ట్ ప్రకారం తెలంగాణ మొదటి స్థానంలో ఉందని, నేరాల ఛేదనలో టెక్నాలజీ చాలా కీలకంగా మారిందని పేర్కొన్నారు. రాష్ట్రంలో 10 లక్షల సిసి కెమెరాలతో నిఘా ఉందని, సంచలనం సృష్టించిన పలు కేసులను 48 గంటల్లోనే ఛేదించామని స్పష్టం చేశారు. మరణించిన తల్లిని గుర్తుచేసుకుని కంటతడి పెట్టారు.

## మద్ది ప్రభాకర్ రెడ్డికి 'విజయ స్వర్ణనంది' పురస్కారం ప్రదానం



**వెలుతురు, కల్వకుర్తి సెప్టెంబర్ 30 :** చారకొండ మండలం జేపల్లి గ్రామానికి చెందిన ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత (మాడ్గుల మండలం, కొలుకులప ల్లి పాఠశాల ఉత్తమ ఉపాధ్యాయుడు) మద్ది ప్రభాకర్ రెడ్డి 'విజయ స్వర్ణనంది' పురస్కారం అందుకున్నారు. శిఖరం ఆర్ట్ థియేటర్స్ ఆధ్వర్యంలో దేవి నవరాత్రుల సందర్భంగా హైదరాబాదులో జరిగిన కా ర్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్ మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా చేతుల మీదుగా పురస్కారం బహుకరించి, సన్మానించా రు. ఉపాధ్యాయుడిగా దశాబ్దాల పాటు సేవలందిస్తూ ఎంతోమంది విద్యార్థులను ఉన్నత స్థాయిలో తీర్చిదిద్దిన ప్రభాకర్ రెడ్డికి ఇటీవల ఉత్తమ ఉపాధ్యాయ పుర స్కారం అందుకున్న సందర్భంగా ఆయన కు విజయ స్వర్ణనంది పురస్కారం అంద జేయడం సముచితంగా ఉందని కొనియా డారు. తన సేవలను గుర్తించి శిఖరం ఆర్ట్ థియేటర్స్ పురస్కారంతో సత్కరించడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేస్తూ, సం స్థ కార్యదర్శి గొల్ల కృష్ణకి ప్రత్యేక కృతజ్ఞ తలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రభాకర్ రెడ్డికి పురస్కారం లభించడం పట్ల పాఠశాల ప్రిన్సిపాల్, పలువురు ఉపాధ్యాయులు, సిబ్బంది, జేపల్లి గ్రామస్తులు, పలువురు ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపారు.

## తొమ్మిదవ రోజూ కు చేరుకున్న దేవి నవరాత్రులు



**తిరుమలగిరి సాగర్ వెలుతురు సెప్టెంబర్ 30:** దేవి శరన్నవరాత్రులు పురస్కరించుకొని తొమ్మిదవ రోజూ అమ్మవారిని శ్రీదుర్గ దేవి అలంకరణ లో మంగళవారం దర్శనం ఇచ్చారు పురోహితులు గొట్టెముక్కుల నర్సింహా చారీ అమ్మవారిని సాక్షాత్తు అమ్మవారే దిగి వచ్చింది అనెల అద్భుతం గా అలంకారరించారు అనంతరం కాంసాని భాస్కర్ రెడ్డి సుమతి దంపతులచే దుర్గ అష్టోత్తర పటించి అభిషేకలు జరిపించి పూజలు అనంతరం భక్తుకులకి దుర్గ దేవి పురాణం వివరించారు.ఈ కార్యక్రమం లో గోపి కృష్ణ గోపినాధ్ రెడ్డి ప్రశాంత్ బ్రాహ్మం సందీప్ నితిన్ సంపత్ చెన్నకేశవ రెడ్డి కార్తీక్ సైదులు గణేష్ భార్గవ్ ధనుష్ మనిద్దిక్షిత్ భక్తులు తదితరులు పాల్గొన్నారు

## మృతుడి కుటుంబానికి ఉప్పల వెంకటేష్ చేయూత



**వెలుతురు, చారకొండ సెప్టెంబర్ 30 :** చారకొండ మండల పరిధిలోని జేపల్లి గ్రామంలో వంకేశ్వరం వెంక టయ్య అనారోగ్యంతో మృతి చెం దారు. ఈ విషయం గ్రామస్తుల ద్వారా తెలుసుకున్న మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటే ష్.. 75 కిలోల బియ్యం అందజేసి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా ఇంటి పెద్దను కోల్పోవ డం చాలా బాధాకరమని అధైర్య పడొద్దు అండగా ఉంటామని భ రోసాని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రవీందర్ రెడ్డి, మాజీ వార్డ్ సభ్యులు వెలిజాల వెంకటేష్, జైపాల్ నాయక్, నెమలిగుట్ట తండా యూత్ లీడర్ మణిరామ్, ఉప్పల వెంకటేష్ యు వసేన మున్నా రాథో డ్, పవన్ నాయక్, మహేష్ తదిత రులు పాల్గొన్నారు.

## ఎవరిని మోసం చేయడానికీ ఎన్నికలు

- ప్రభుత్వం తీరుపై మండిపడ్డ ఎంపి ఈటెల

**హనమకొండ,సెప్టెంబర్30( వెలుతురు):** ఎవరిని మోసం చేయడం కోసం ఎన్నికల షెడ్యూల్ విడుదల చేశారని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ప్రశ్నించారు. కోర్టులో చెల్లదని తెలిసికూడా బీసీలకు 42శాతం రిజర్వేషన్ ప్రకటించి.. గందరగోళానికి గురి చేస్తున్నారని విమర్శించారు. మంగళవారం హనుమకొండ జిల్లా కమలాపూర్‌లోని ఆయన



నివాసంలో భాజపా శ్రేణులతో ఈటల సమావేశమయ్యారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. బిహార్, మహారాష్ట్రలో రిజర్వేషన్లపై నమోదైన పలు కేసులను సుప్రీం కోర్టు కొట్టివేసిందన్నారు. ఎవరూ కోర్టుకు వెళ్లొద్దని ముగ్గురు మంత్రులు చెబుతున్నారు. కోర్టుకు వెళ్తే అభ్యంతరం ఏంటని నేను ప్రశ్నిస్తున్నా. ఎన్నికల్లో ఓటు కోసం డబ్బులు ఖర్చుపెట్టొద్దని రాష్ట్ర ఎన్నికల కమిషన్ చెబుతోంది. నల్గొండ జిల్లాలోని గిరిజన తండాల్లో బీసీలు లేకున్నా.. రిజర్వేషన్ ప్రకటించారు. మా పార్టీ తరఫున శాసనసభలో, కౌన్సిల్‌లో పూర్తి మద్దతిచ్చాం. అనుభవం లేకపోవడం వల్లే ఈ పరిస్థితి నెలకొంది. మా మీద అనవసరంగా బురద చల్లొద్దని ఈటల అన్నారు.

## చుక్కలు చూపిస్తున్న బంగారం ధరలు

- తాజాగా మరో రూ.1420 పెరుగుదల
- లక్షా 61వేలకు చేరిన కిలో వెండి

**హైదరాబాద్,సెప్టెంబర్30( వెలుతురు):** 2025 దసరా, దీపావళి పండుగల వేళ బంగారం కొనుగోలుదారులకు వరుస షాక్‌లు తలుగుతున్నాయి.



పండుగ వేళ పసిడి ధరలు భారీగా పరుగులు పెడుతున్నాయి. మొన్నటి వరకు వందల్లో పెరిగిన గోల్డ్ రేట్స్.. ఇప్పుడు వేలల్లో పెరుగుతోంది. వరుసగా రెండో రోజు వెయ్యిగా పైగా పెరిగింది. నిన్న 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారంపై రూ.1410 పెరగగా.. ఈరోజు రూ.1420 పెరిగింది. అలానే 22 క్యారెట్లపై రూ.1300, రూ.1300 పెరిగింది. దీంతో పసిడి ధర ఆల్‌టైమ్ రికార్డులను నమోదు చేస్తోంది. బులియన్ మార్కెట్‌లో మంగళవారం 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,08,450గా.. 24 క్యారెట్ల ధర రూ.1,18,310గా నమోదైంది. హైదరాబాద్ మార్కెట్‌లో ఇవే ధరలు కొనాగుతున్నాయి. తులం 50 వేలు ఉన్నప్పుడు ఎక్కువ ధర అనుకున్నారు. ఇప్పుడు ఏకంగా లక్ష 20 వేలకు చేరువైంది. ఇంకొన్నిరోజులు గడిస్తే సామాన్య జనాలు బంగారం గురించి మర్చిపోవాలేమో అని అనిపిస్తోంది. బంగారం పెరుగుల ఇలానే ఉంటుందని ఇటీవల నిపుణులు చెప్పారు. మరికొన్ని నెలల్లో రెండు లక్షల రూపాయలకు వెళ్లినా ఆశ్చర్యపోనక్కర్లేదు. బంగారంతో పాటు వెండి ధర కూడా భారీ స్థాయిలో పెరుగుతోంది. ముఖ్యంగా ఈ 10 రో ఓజుల్లో ఏకంగా 16 వేలు పెరిగింది. ఈ రెండు రోజుల్లో వరుసగా వెయ్యి పెరిగింది. ఈరోజు బులియన్ మార్కెట్‌లో కిలో వెండి రూ.1,51,000గా ఉంది. తెలుగు రాష్ట్రాల్లో కిలో వెండి ఒక లక్ష 61 వేలుగా నమోదైంది. ధంతేరాస్, దీపావళి సీజన్‌లో బంగారం కొనుగోళ్లు ఎక్కువగా ఉంటాయి. పండుగ సీజన్‌లో బంగారం, వెండి ధరలు ఇంతలా పెరిగిపోతుండటం సామాన్యులను కలవరపరుస్తోంది. ప్రపంచంలో ఆర్థిక పరిస్థితులు, రాజకీయ ఉద్రిక్తతలు, వాణిజ్య యుద్ధాలు, రూపాయి విలువ, ఫెడ్ వడ్డీ రేట్లు, సెంట్రల్ బ్యాంకు బంగారం రిజర్వులు.. పలు కారణాల వల్ల గోల్డ్ అండ్ సిల్వర్ రేట్స్ ప్రభావితం అవుతాయన్న విషయం తెలిసిందే.

## హైదరాబాద్‌లో పలుచోట్ల మరోమారు వర్షం

**హైదరాబాద్,సెప్టెంబర్30 ( వెలుతురు):** హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో మంగళవారం మధ్యాహ్నం భారీ వర్షం కురిసింది. మధ్యాహ్నం వరకు బాగా ఎండ కాసింది. 2.40 నిమిషాల సమయంలో ఉన్నట్టుండి భారీ వర్షం మొదలైంది. అరగంట పాటు వర్షం దంచికొట్టింది. ఉన్నట్టుండి వర్షం పడ్డంతో జనాలు తీవ్ర ఇబ్బందుపడాల్సి వచ్చింది. మరో నాలుగు రోజులు తెలంగాణ వ్యాప్తంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ తెలిపింది. పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని తెలిపింది. అల్పపీడన ప్రభావంతో రెండు తెలుగు రాష్ట్రాల్లో వర్షాలు పడతాయని వెల్లడించింది. ఏపీలోని పలు జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ప్రకటించింది. ఇక, అల్లూరి, పార్వతీపురం, కాకినాడ, యానాం, ఉభయ గోదావరి జిల్లాలతోపాటు నెల్లూరు, తిరుపతి జిల్లాలలో రానున్న 24 గంటల్లో పలుచోట్ల వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. వర్షాల నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు నివారణ సంస్థ అప్రమత్తమైంది. జిల్లా కలెక్టర్లకు కీలక సూచనలు చేసింది.

## ఎన్నికలు జరిగేనా.. కోర్టు ఆదేశాలు కండిషన్స్ అప్లై

- మరాఠ సీన్ రిపీట్ అవుతుందా

**హైదరాబాద్, సెప్టెంబర్ 30, ( వెలుతురు)** ఒక అడుగు ముందుకు..రెండు అడుగులు వెనక్కు. ఏడాదిగా స్థానిక సమరం తెలంగాణలో హీటెక్కిస్తోంది. ఎప్పుడు రేపోమాపో ఎన్నికలన్నట్లుగానే డెవలప్‌మెంట్స్ కనిపిస్తూ వస్తున్నాయ్. కానీ ఈ సారి ఇంకా డిఫరెంట్ సినారియో ఉంది. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ..2011 జనాభా లెక్కల ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం ముందుకెళ్తోంది.ఓ వైపు రిజర్వేషన్ల పెంపు అంశం కోర్టులో పెండింగ్‌లో ఉండగానే..ఇటు తెలంగాణ ఎన్నికల సంఘం స్థానిక ఎన్నికలకు షెడ్యూల్ విడుదల చేసింది. అక్టోబర్ 9వ తేదీన నోటిఫికేషన్..అదే రోజు నామినేషన్లు ప్రారంభమవుతాయని ఎస్ఈసీ తెలిపింది. అయితే ఇప్పటికే రిజర్వేషన్ల కోటా 50శాతం దాటడంపై హైకోర్టు హౌస్ మోషన్ పిటిషన్ దాఖలైంది. విచారణ జరిపిన హైకోర్టు..తదుపరి విచారణను అక్టోబర్ 8కి వాయిదా వేసింది. ఈ నేపథ్యంలో అక్టోబర్ 8న కోర్టు ఇచ్చే ఆదేశాలే లోకల్ బాడీ ఎన్నికల ఉన్నట్లా..లేనట్లా అనేది తేల్చనుంది.రిజర్వేషన్లపై జీవో రద్దు చేయాలంటూ వేసిన పిటిషన్లపై విచారణ జరిపిన హైకోర్టు..కావాలంటే ఎన్నికలను వాయిదా వేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి సూచించింది. గవర్నర్ దగ్గర బిల్లు పెండింగ్‌లో ఉన్నప్పుడు జీవో ఎలా ఇస్తారు.? 50 శాతానికి మించి రిజర్వేషన్లు ఉండకూడదన్న విషయం తెలియదా..? అంటూ ప్రశ్నించింది కోర్టు. ఈ సందర్భంగా గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన మూడు తీర్పులనూ హైకోర్టులో ప్రస్తావించారు పిటిషనర్ తరపు న్యాయవాది.అయితే సెప్టెంబర్ 30లోపు ఎన్నికలు నిర్వహించాలని కోర్టు ఆదేశించిందన్న విషయాన్ని లేవనెత్తారు అడ్వకేట్ జనరల్. దీంతో అవసరమైతే మరో 2, 3నెలల సమయం కోరుతూ అఫిడవిట్ వేసుకోవాలని సలహా ఇచ్చింది కోర్టు. అలాగే నోటిఫికేషన్ ఎప్పుడు ఇస్తారని ఈసీని హైకోర్టు అడగగా ఏ క్షణంలోనైనా నోటిఫికేషన్ ఇస్తామని ఈసీ చెప్పింది. ఒకవేళ ఎన్నికల నోటిఫికేషన్ వచ్చినా విచారిస్తామని స్పష్టం చేసింది న్యాయస్థానం. ఈ క్రమంలో అక్టోబర్ 8న హైకోర్టు ఇచ్చే ఆదేశాల మీదే లోకల్ బాడీ ఎన్నికల నిర్వహణ ఆధారపడి ఉంటుంది.మహారాష్ట్ర ఎపిసోడ్‌ను గుర్తు



చేస్తున్నారు లీగల్ ఎక్స్‌పర్ట్స్. మహారాష్ట్రలో అక్కడి ప్రభుత్వం..స్థానిక ఎన్నికల్లో 50శాతం లిమిట్‌ను దాటి..రిజర్వేషన్లు పెంచి..ఎన్నికలు వెళ్లింది. ఎన్నికలు అయిపోయాయి. స్థానిక ఎన్నికల కూడా ఫలితాలు వచ్చాయి. ఆ తర్వాత ఆరు నెలలకు కోర్టు విచారణ చేపట్టి..ఎన్నికల్లో గెలిచిన వారి సభ్యత్వాలను కూడా రద్దు చేసింది. మళ్లీ రిజర్వేషన్ల కోటా 50శాతానికి లోబడి..ఎన్నికలు పెట్టాలని ఆదేశించింది.న్యాయస్థానం ఆర్డర్స్ ప్రకారం మహారాష్ట్రలో మళ్లీ స్థానిక ఎన్నికలు నిర్వహించాల్సి వచ్చింది. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం 50శాతం రిజర్వేషన్ దాటొద్దన్న నిబంధనను అతిక్రమించడానికి వీల్లేదు. ఈ క్రమంలో తెలంగాణలో కూడా స్థానిక ఎన్నికల్లో బీసీ కోటా ఇప్పట్లో సాధ్యం కాదన్న టాక్ వినిపిస్తోంది. ఒకవేళ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే షెడ్యూల్ రిలీజ్ చేసింది కాబట్టి..ఎన్నికలు ఆపొద్దు అనుకుంటే చట్టప్రకారం బీసీ రిజర్వేషన్లు ఇంప్లిమెంట్ కాకుండానే ఎలక్షన్స్ జరుగొచ్చు. ఒకవేళ బీసీ కోటా అమలు చేశాకే స్థానిక ఎన్నికలు నిర్వహించాలంటే మాత్రం..లోకల్ బాడీ పోల్స్ మరోసారి వాయిదా పడటం ఖాయమని అంటున్నారు లీగల్ ఎక్స్‌పర్ట్స్.మరోవైపు ఇప్పటికే గ్రామాల్లో స్థానిక అలజడి స్టార్ట్ అయింది. పోటీ చేసే అభ్యర్థులు ఆల్రెడీ ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. సరిగ్గా ఇదే టైమ్‌లో దసరా పండుగ కూడా వస్తుంది. దీంతో ఎన్నికల బరిలో నిలవాలనుకునే ఆశావహులు కూడా కోర్టు టెన్షన్ పెడుతోంది. ఎన్నికలు జరుగుతాయో..వాయిదా పడుతాయో తెల్వదు.ఎన్నికలు జరగవని ఖర్చు పెట్టుకుండా ఉంటే వెనకబడిపోయే పరిస్థితి. ఒకవేళ ఓటర్లను మచ్చిక చేసుకునేందుకు దసరా సందర్భంగా యాటలు, లిక్కర్ బాటిల్స్ ఇస్తే ఖర్చు తడిసిమోపెడు అవడం ఖాయం. తీరా అంత ఖర్చు పెట్టి హంగామా చేశాక ఎన్నికలు వాయిదా పడితే పరిస్థితి ఏంటని లోకల్ లీడర్లు కూడా ఆందోళనలో ఉన్నారట. ఈ నేపథ్యంలో అక్టోబర్ 8న హైకోర్టు తీర్పు ఎలా ఉండబోతుందో..? స్థానిక పోరు ఉన్నట్లా.? లేనట్లా.? అనేది వారం రోజులు వెయిట్ చేయాల్సిందే.

## తుల్జా భవాని మాత దర్శించిన ఎస్సి కార్పొరేషన్ మాజీ చైర్మన్ వై. నరోత్తం






**జహీరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 30:** దేవి శరన్నవరాత్రుల సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఎస్సి కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ వై. నరోత్తం మంగళవారం మొగుడంపల్లి మండలం ఖాంజమల్‌పూర్ (భవానమ్మపల్లి) గ్రామంలో వెలసిన శ్రీ తుల్జా భవాని మాత ఆలయంను సందర్శించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాత తుల్జా భవాని ఆశీస్సులు తీసుకొని రాష్ట్ర ప్రజల శాంతి, సమృద్ధి, మరియు అభివృద్ధి కోసం ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు శికారి గోపాల్, యస్. శ్రీనివాస్, ఇప్పెపల్లి రాములు, శ్రీమంత్ రావు, చెంగల్ జైపాల్, సురేష్, శిరీష్, మాణయ్య, రామారావు, పర్శ రాములు, బి. శివరాం, బి. పాపన్న, బి. ఈరన్న, యం. నాగేష్, శ్రీనివాస్, జమాల్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎంఐఎం పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి సిద్ధం

**- ఎంఐఎం పార్టీ మండల అధ్యక్షులు షేక్ రబ్బాని...**



**జహీరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 30:** వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గంలోని ఝరాసంగం మండలంలో ఆల్ ఇండియా మజ్లిస్–ఎ–ఇత్తెహాద్–ఉల్–ముస్లిమీన్ (ఎంఐఎం) పార్టీ పూర్తి స్థాయిలో పోటీ చేస్తుందని పార్టీ మండల అధ్యక్షులు షేక్ రబ్బాని ప్రకటించారు. మండలంలోని పలు గ్రామాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, "ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను ప్రభుత్వం పూర్తిగా నెరవేర్చలేకపోయింది. కొన్ని హామీలు అమలయ్యాయి కానీ అవి కూడా పూర్తిస్థాయిలో లేవు," అని విమర్శించారు. దేశంలో లౌకిక విధానానికి ప్రమాదం బిజెపి రూపంలో కనిపిస్తోందని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు సరిపడే యూరియా సరఫరాలో విఫలమయ్యాయని ఆయన అన్నారు. స్థానికంగా ఎదురవుతున్న సమస్యల విషయంలో ఎంఐఎం ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలుస్తుందన్నారు. షేక్ రబ్బాని మాట్లాడుతూ, "ఈసారి జడ్పిటిసి, ఎంపీటిసి, సర్పంచ్ స్థానాల్లో ఎంఐఎం అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలి. ముస్లింలు, దళితులు, క్రిస్టియన్‌లు, వెనుకబడిన కులాలు అందరూ ఒక్కటై అన్యాయ పాలనకు గుణపాఠం చెప్తాం. 'జై భీమ్ – జై మీమ్' నినాదంతో పోరాటానికి సిద్ధమవుతున్నాం," అని స్పష్టం చేశారు. ఈ ఎన్నికల్లో ఝరాసంగం మండలానికి చెందిన అభ్యర్థులు ఇప్పటికే సిద్ధంగా ఉన్నారని, ఒక జెడ్పిటిసి, నాలుగు ఎంపీటిసి స్థానాలకు ఎంఐఎం అభ్యర్థులు పోటీ చేస్తారని తెలిపారు. రిజర్వేషన్లను తారుమారు చేసి ముస్లింల ప్రాధాన్యత తగ్గించేందుకు కుట్ర జరుగుతోందని ఆరోపించారు. అన్యాయంగా ముస్లింలకు స్థానాలు లేకుండా చేసిన రాజకీయ నాయకులకు ప్రజలు ఈ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతారనే నమ్మకం తమకుందని షేక్ రబ్బాని ధీమా వ్యక్తం చేశారు.

## సిమెంట్ లోడుతో గంజాయి సరఫరా

**- శివారులో భారీగా గంజాయి పట్టివేత**

**- 6కోట్ల విలువ ఉంటుందని అంచనా**



**హైదరాబాద్,సెప్టెంబర్30( వెలుతురు):** మత్తుపదార్థాల నివారణకు ప్రభుత్వం ఎన్ని చర్యలు చేపట్టినా, వాటిని సరఫరా చేసే వారు కొత్త మార్గాలతో వెళుతున్నారు. సిమెంట్ బ్యాగుల మాటున గంజాయిని సరఫరా చస్తూ పట్టుబడ్డారు. దుండగులు ఎక్కడో ఓ చోట అక్రమంగా మాదకద్రవ్యాల రవాణా కొనసాగిస్తూ.. భావితరాల భవిష్యత్తును నాశనం చేస్తున్నారు. మత్తు పదార్థాల వినియోగం వల్ల విద్యార్థుల భవిష్యత్ అంధకారమవుతుంది. ప్రభుత్వం ఎన్ని అవగాహన కార్యక్రమాలు, చర్యలు తీసుకున్న మాదకద్రవ్యాల వ్యాపారం మాత్రం ఆగడం లేదు. ఈ నేపథ్యంలో మత్తు పదార్థాల నివారణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఈగల్ టీమ్‌ను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. డ్రగ్స్, గంజాయి అక్రమ రవాణాను అడ్డుకోవడానికి ఈగల్ టీమ్ పోలీసులు ఇతర అధికారుల సహకారంతో కలిసి ముమ్మరంగా తనిఖీలు చేస్తూ.. మాదకద్రవ్యాల రవాణాను చాల వరకు అడ్డుకున్నారని చెప్పవచ్చు. ఈ మేరకు ఈగల్ టీమ్ చేపట్టిన దాడుల్లో భారీ మొత్తంలో మత్తుపదార్థాలను కూడా స్వాధీనం చేసుకున్నారు. తాజాగా మరోసారి నగరంలో భారీగా గంజాయి పట్టిబడింది. అబ్దుల్లాపూర్ మెట్‌లో భారీ మొత్తంలో గంజాయి పట్టుకున్నట్లు రాచకొండ పోలీసులు తెలిపారు. పోలీసులు తెలిపిన కథనం ప్రకారం.. అబ్దుల్లాపూర్ మెట్‌లో భారీగా గంజాయిను పట్టుకున్నట్లు తెలిపారు. గంజాయిని ఒడిశా నుంచి రాజస్థాన్‌కు తరలిస్తుండగా అబ్దుల్లాపూర్ మెట్టు, కొత్తగూడ వద్ద తనిఖీ చేసి పట్టుకున్నట్లు పేర్కొన్నారు. దుండగులు అతి తెలివితో.. ఆఅఓ వ్యానులో సిమెంట్ బ్యాగుల చాటున గంజాయి దాచినట్లు చెప్పారు. తనిఖీల్లో భాగంగా.. డిసిఎంను తనిఖీ చేయగా.. ఆ సిమెంట్ బ్యాగుల మధ్య 1210 కిలోల గంజాయిను గుర్తించినట్లు పేర్కొన్నారు. గంజాయి విలువ సుమారుగా రూ.6 కోట్లుగా ఉంటుందని పోలీసులు అంచనా వేస్తున్నారు. గంజాయిని స్వాధీనం చేసుకుని, ఆఅఓను పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

## బండలేమూర్ గ్రామంలో ఎస్సీ రిజర్వేషన్ రాలేదని దళితుల ఆగ్రహం

**- స్థానికసంస్థల ఎన్నికలు బహిష్కరిస్తాం**

**- ఇబ్రహీంపట్నం ఆర్డీవో కి మంచాల ఎంపీడీవో కి దళితులు వినతి పత్రం**



**మంచాల వెలుతురు సెప్టెంబర్ 30:** మంచాల మండలం స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్, ఖరారులో భాగంగా బండలేమూర్ గ్రామంలో ఉన్న ఎస్సీ వర్గానికి ఎంపీటీసీ లో గాని సర్పంచి కాగానే వార్డ్ మెంబర్లగాని రిజర్వేషన్ కల్పించినందుకు స్థానిక సంస్థల ఎన్నికలు బహిష్కరిస్తాం అని డిమాండ్, చేస్తూ బండలేమూర్ గ్రామానికి చెందిన దళితులు ఇబ్రహీంపట్నం ఆర్డిఓ కి మంచాల మండలం ఎంపీడీవో కి వినతిపత్రం అందజేశారు ఈసందర్భంగా దళితులు ఆకారం కృష్ణ మాజీ వార్డుసభ్యుడు జోగుశ్రీనివాస్ మాట్లాడుతూ గత 40 సంవత్సరాల క్రితం బండలేమూర్ గ్రామం ఆరుట్ల గ్రామపంచాయతీ పరిధిలో ఉండేది అన్నారు ఆరుట్ల గ్రామపంచాయతీ నుండి విడిపోయి బండలేమూర్ గ్రామపంచాయతీ ఏర్పడి 40సంవత్సరాలు అవుతున్న సర్పంచిగా కానీ ఎంపీటీసీగా కానీ దళితులకు ఎస్సీ రిజర్వేషన్ ఇప్పటివరకు కాలేదు అన్నారు ఒకసారి రెండువార్డ్ మెంబర్లు ఎస్సీలకు రిజర్వేషన్ అయ్యాయి అన్నారు అసలు ఓటర్లే లేని గ్రామాల్లో రిజర్వేషన్లు కల్పిస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 200 ఓట్లు ఉన్నా ఎస్సీవర్గానికి రిజర్వేషన్ కల్పించకపోవడం సిగ్గుచేటు అన్నారు బండలేమూర్ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో మంచాల మండల ఎన్నికల అధికారులు వివక్ష ప్రదర్శించారు అన్నారు స్థానికసంస్థల ఎన్నికల్లో పాల్గొనకుండా ఎస్సీల హక్కులను కళ రాశారు ఎంపీటీసీ, సర్పంచ్ స్థానాలతోపాటు గ్రామంలో 10పంచాయితీ వార్డులు ఉన్నాయి ఎంపీటీసీ సర్పంచ్ స్థానాలను ఎస్టీ రిజర్వేషన్ చేశారు కాగా 10వార్డు స్థానాల్లో కూడా ఐదు వార్డులు ఎస్టీలకు రిజర్వ్ చేశారు ముడుస్థానాలు బిసి లకు రిజర్వ్ చేయగా మరో రెండు స్థానాలు జనరల్ రిజర్వ్ చేశారు సుమారు 200ఓటర్లు ఉన్న ఎస్సీలకు మాత్రం ఒక్కస్థానం కూడా రిజర్వేషన్ చేయలేదు పంచాయితీ పాలకవర్గం దళితుల ప్రాతినిథ్యం లేకుండా అడ్డుకుంటున్నారని మండిపడ్డారు మాహక్కుల ప్రకారం మాకు రావలసిన రిజర్వేషన్లు ఎన్నికల అధికారి పక్షపాత ధోరణి కారణంగా పొందలేకపోతున్నాం అందుకే స్థానికసంస్థల ఎన్నికలకు దళితులు దూరంగా ఉండాలి అనుకుంటున్నారు అనితమరి దృష్టికి తీసుకు వచ్చామని ఆర్డిఓ తో చెప్పారు ఈకార్యక్రమంలో కొంకాని విజయ్ కుమార్ లింగస్వామి మహేష్, దిలీప్ శివ తదితరులు పాల్గొన్నారు

## భారతీయ జనతా పార్టీ మనోహరాబాద్ మండల ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించిన మండల పార్టీ అధ్యక్షులు బక్క వెంకటేష్ గౌడ్



**మనోహరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 30:** మంగళవారం రోజున మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం కాళ్లకల్ గ్రామంలో మండల అధ్యక్షులు వెంకటేష్ గౌడ్ ఆద్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమలో బీజేపీ పార్టీ బలోపేతం కోసం మరియు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలం నుండి ఎంపీటీసీ, జెడ్పిటిసి స్థానాలు కైవసం చేసుకోవాలని దానికోసం ప్రతి ఒక్క కార్యకర్త తమ వంతు కృషిగా ముందుకు రావాలని సమావేశంలో చర్చించడం జరిగింది ఈ కార్యక్రమంలో రాష్ట్ర సర్పంచ్ ల ఫోరం ఉపాధ్యక్షులు నత్తి మల్లేష్, మాజీ సర్పంచ్ జక్కిడి నరేందర్ రెడ్డి, భాషబోయిన చంద్రశేఖర్ గారు,అసెంబ్లీ కన్వినర్ సాయి బాబా, మాజీ మండల అధ్యక్షులు నరేందర్ చారి, సీనియర్ నాయకులు, పురం మహేష్ ప్రభాకర్ గౌడ్, కొల్తూరి నరేష్ గౌడ్, కుంట మహేష్ నర్సింలు ముదిరాజ్, ఆంజనేయులు,వేణుగోపాల్ రెడ్డి,L. ప్రభాకర్ గౌడ్,మండల ప్రధాన కార్యదర్శి సాయి కిరణ్ గౌడ్,మండల ఉపాధ్యక్షులు సాదు సత్యనారాయణ, కిరణ్ కుమార్, చాకలి మల్లేష్, చర్లపల్లి రాజేష్ గౌడ్, మండల కార్యదర్శులు నర్సుగారి కృష్ణ, శ్రీకాంత్ యాదవ్,కొత్తూరు మల్లేష్ ముదిరాజ్, ఎర్రోళ్ల కృష్ణ,బీజేవైఎం నాయకులు కుమ్మరి నాగరాజు, ప్రణయ్, , గిరీష్,నాయకులు శ్రీశైలం, మురళి,ప్రశాంత్, బిక్షపతి,ఆంజనేయులు యాదవ్,ఆంజనేయులు ముదిరాజ్,తలారి రమేష్,ఏమా నాగరాజు తదితరులు పాల్గొన్నారు

## దోమడుగులో వైభవంగా దేవి నవరాత్రి పూజలు

**దుర్గా దేవిని దర్శించుకొని, అన్నదానంలో పాల్గొన్న కాట సుధా శ్రీనివాస్ గౌడ్**






**గుమ్మడిదల వెలుతురు సెప్టెంబర్ 30:** దేవి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గుమ్మడిదల మున్సిపాలిటీ దోమడుగు గ్రామంలో మాజీ ఎంపీటీసీ గోవర్ధన్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన దుర్గామాత అమ్మవారి పూజా కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు, అమీన్ పూర్ 15వ వార్డ్ కౌన్సిలర్ కాట సుధా శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా దుర్గామాత అవతారాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం, భక్తుల కోసం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. నిర్వాహకులు సుధా ని ఘనంగా సన్మానించారు.

## సూపర్ సిక్స్‌ను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**- చేసిన పనులు చెప్పకుంటేనే తెలిసేది**

**- పార్టీ నేతలతో బాబు టెలికాన్ఫరెన్స్**

**అమరావతి,సెప్టెంబర్30( వెలుతురు):** ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, పార్టీ నేతలకు ఏపీ సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం చేపట్టిన సూపర్ సిక్స్ పథకాలకు ప్రాచుర్యం దక్కేలా చేయాలన్నారు. పథకాలను ఎవరికి వారు తమ సొంతం చేసుకుని ప్రజల్లోకి వెళ్లాలన్నారు. అప్పుడే చేసిన పనులు ప్రజలకు తెలుస్తాయని అన్నారు.




మంగళవారం సీఎం వారితో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. చేసిన పనులు చెబితేనే ప్రజల్లో ప్రభుత్వం పట్ల నమ్మకం పెరుగుతుందన్నారు. ప్రజలతో మమేకమే కాదు.. మంచి పేరు తెచ్చుకోవాలి. పార్టీకి ప్రజాప్రతినిధులు, నేతలే ప్రతినిధులు. వ్యవహారశైలితో పార్టీకి, ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. గత ప్రభుత్వం ట్రూఅప్ పేరుతో విద్యుత్ ఛార్జీలను పెంచింది. కూటమి ప్రభుత్వం ట్రూడౌన్ పేరుతో తగ్గించింది. సోలార్, విండ్ సంప్రదాయేతర ఇంధన వనరుల ఉత్పత్తిపై దృష్టిపెట్టాం. సమర్థ పాలనకు.. అసమర్థ పాలనకు ఉన్న తేడాను ప్రజలకు వివరించాలని ఈ సందర్భంగా సూచించారు. జీఎస్టీ సంస్కరణలతో కలిగే లాభాలను ప్రజలకు తెలపాలి. ప్రజలు మనవైపు ఉంటే రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది. కూటమిగా ఉన్నాం.. అద్భుత విజయాన్ని కట్టబెట్టారు. అంతకుమించిన స్థాయిలో మళ్లీ విజయం దక్కేలా కూటమి పార్టీలు బలపడాలని చంద్రబాబు దిశానిర్దేశర చేశారు. వచ్చే ఎన్నికల్లో ఇంతకు మించి అన్నట్లుగా విజయం సాధించాలన్నారు. అందుకు కూటమి పార్టీలన్నీ తమ పరిధిలో బలపడాలన్నారు. ఎవరికి వారు కలుపుకుని పోవాలన్నారు. ప్రజల్లో విశ్వాసం కలిగించాలని కూడా సూచించారు. గత ప్రభుత్వం ట్రూ అప్ ఛార్జీల పేరుతో విద్యుత్ ఛార్జీలను పెంచింది.. కూటమి ప్రభుత్వం ట్రూ డౌన్ పేరుతో విద్యుత్ ఛార్జీలను తగ్గిస్తోందన్నారు సీఎం చంద్రబాబు. పీక్ లోడ్ లో కరెంట్ కొనుగోలు చేయకుండా.. స్వాపింగ్ విధానాన్ని అనుసరించాం.. దీంతో తక్కువ ధరకు విద్యుత్ అందుబాటులోకి వచ్చింది. సోలార్, విండ్ వంటి సాంప్రదాయేతర ఇంధన వనరుల ఉత్పత్తిపై ఫోకస్ పెట్టాం. సమర్థ పాలనకు.. అసమర్థ పాలనకు ఉన్న తేడాలను ప్రజలకు వివరించాలి.. జనాభాలో 13 శాతం మందికి పెన్షన్ల ద్వారా ఆర్థిక సాయం చేస్తున్నాం.. అతి పెద్దదైన ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో కూడా పెన్షన్ల నిమిత్తం కేవలం రూ.5,,500 కోట్లు మాత్రమే ఇస్తున్నారని చంద్రబాబు తెలిపారు.. ఏపీలోని కూటమి ప్రభుత్వం ఏడాదికి రూ.33 వేల కోట్లకు పైగా నిధుల్ని పెన్షన్ల రూపంలో పంపిణీ చేస్తోంది. ఆటోడ్రైవర్ల సేవలో పథకం కింద ఆటో, క్యాబ్ డ్రైవర్లకు రూ. 15 వేలు ఇస్తున్నాం.. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు.. ఇక, జీఎస్టీ సంస్కరణలతో కలిగే లాభాలను ప్రజలకు వివరించాలని సూచించారు సీఎం చంద్రబాబు.. సూపర్ సిక్స్–సూపర్ హిట్ దీన్ని ప్రజలకు చెప్పాలి? ఓనర్ షిప్ తీసుకోవాలి. రాష్ట్ర ప్రభుత్వం చేసే మంచి పనులు ప్రజలకు తెలిస్తే? ప్రజలు మనవైపే నిలుస్తారు. ప్రజలు మనవైపు ఉంటే? రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది. కూటమిగా ఉన్నాం.. అద్భుతమైన విజయాన్ని కట్టబెట్టారు. అంతకు మించిన స్థాయిలో మళ్లీ విజయం దక్కేలా కూటమి పార్టీలు బలపడాలి అంటూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కీలక వ్యాఖ్యలు చేశారు.

## రహ్మాత్ నగర్‌లో పలు అభివృద్ధి కార్యక్రమాలు

**- శంకుస్థాపనలుచేసిన మంత్రి వివేక్**

**హైదరాబాద్,సెప్టెంబర్30( వెలుతురు):** మంత్రి వివేక్ వెంకటస్వామి మంగళవారం హైదరాబాద్ రహమత్ నగర్ లో పర్యటించారు. రహమత్ నగర్ డివిజన్ లో పర్యటించిన మంత్రి పార్టీ శ్రేణులతో కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. రహమత్ నగర్ డివిజన్ లోని ఇందిరాగాంధీ నగర్ లో కమ్యూనిటీ హాల్ కు శంకుస్థాపన చేశారు మంత్రి వివేక్. రూ. కోటి 53 లక్షలతో నిర్మించనున్న కమ్యూనిటీ హాల్ కు శంకుస్థాపన చేశారు మంత్రి వివేక్ వెంకటస్వామి. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ చైర్మన్ మల్రెడ్డి రామిరెడ్డి, అజారుద్దీన్, సీఎన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. అనంతరం రహమత్ నగర్ డివిజన్ ఇందిరానగర్ ఫేజ్ 2 లో మరో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు మంత్రి వివేక్ వెంకటస్వామి. రూ. కోటి 30 లక్షలతో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు మంత్రి వివేక్. ఈ కార్యక్రమంలో అధికారులు, స్థానిక నేతలు పాల్గొన్నారు. రహమత్ నగర్ డివిజన్ ప్రతిభా నగర్ లో రూ. 99 లక్షల 50 వేలతో నిర్మించనున్న క్మయునిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు మంత్రి వివేక్. బ్రహ్మశంకర్ నగర్ లో కమ్యూనిటీ హాల్, సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు మంత్రి వివేక్. రూ. కోటి 28 లక్షలతో నిర్మించనున్న కమ్యూనిటీ హాల్ కు శంకుస్థాపన చేశారు మంత్రి వివేక్ వెంకటస్వామి.

## డీలక్స్ బస్సులో ఫ్రీ టికెట్ కోసం మహిళ గలాటా

**- కండక్టర్ నిరాకరణతో బస్సుకు అడ్డంగా పడుకుని హల్‌చల్**

**కొత్తగూడెం,సెప్టెంబర్30( వెలుతురు):** డీలక్స్ బస్సు ఎక్కిన మహిళ తనకు ఫ్రీ టికెట్ ఇవ్వాలంటూ హల్ చల్ చేసిన ఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో చోటు చేసుకుంది. లక్ష్మీ దేవిపల్లి మండలం శేషగిరినగర్ పంచాయతీకి చెందిన బోయ చిట్టి (36) కొత్త గూడెం బస్టాండ్లో ఖమ్మం వెళ్లే డీలక్స్ బస్సు ఎక్కింది. ఆధార్ కార్డు చూపుతూ తనకు ఫ్రీ టికెట్ ఇవ్వాలని కండక్టర్ ను అడిగింది. అయితే ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లోనే మహిళలకు ఫ్రీ టికెట్ ఇస్తారని, డీలక్స్ లో ఉచిత ప్రయాణం లేదని కండక్ట ర్ ఆమెకు చెప్పాడు. అయినా వినకుండా తనకు ఫ్రీ టికెట్ ఇవ్వాలని ఆమె కండక్టర్ తో వాదనకు దిగింది. దాంతో కండక్టర్ చిట్టిని చుంచుపల్లి మండలం విద్యానగర్ లో బస్సు నుంచి కిందికి దించాడు. దాంతో తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేసినమహిళ బస్సుకు అడ్డుగా పడుకొని హల్ చల్ చేసింది. బస్సు కండక్టర్, తోటి ప్రయాణికులు చెప్పినా వినక పోవడంతో కండక్టర్ పోలీసులకు సమాచారం ఇచ్చాడు. పోలీసులు అక్కడికి చేరుకొని మహిళకు నచ్చజెప్పి పంపించారు. మహిళా ప్రయాణికురాలు బస్సుకు అడ్డంగా కూర్చోవడంతో కొద్దిసేపు ట్రాఫిక్ జామ్ ఏర్పడింది.

## దుర్గాదేవి అలంకారంలో కనకదుర్గమ్మ

**- వర్షంలోనూ దర్శనానికి క్యూ కట్టిన భక్తులు**

**విజయవాడ,సెప్టెంబర్30( వెలుతురు):** విజయవాడ ఇంద్రకీలాద్రిపై శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. మంగళవారం అమ్మవారు శ్రీ దుర్గాదేవి అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. అమ్మవారి దర్శనానికి భక్తులు పోటెత్తారు. వర్షం కారణంగా విజయవాడ ఇంద్రకీలాద్రి అమ్మవారి దర్శనానికి వస్తున్న భక్తులు కాస్త ఇబ్బంది పడ్డారు. ఉచిత దర్శనం క్యూ లైన్‌లో వస్తున్న భక్తులు వానలో తడవాల్సిన పరిస్థితి ఏర్పడింది. దుర్గాష్టమి సందర్భంగా ఉదయం నుంచి భక్తులు పెద్ద ఎత్తున అమ్మవారి దర్శనానికి పోటెత్తారు. మధ్యాహ్నం ఒక్కసారిగా వర్షం కురిసింది. వర్షాన్ని సైతం లెక్క చేయకుండా క్యూ లైన్లలో భక్తులు బారులు తీరారు. వర్షం వచ్చినా భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

# పరమ వైభవం నేతుమే తత్ స్వరాష్ట్రం!



## రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ కు 100 ఏళ్లు....

## ప్రపంచంలోనే అతిపెద్ద ఎన్జీవో "ఆర్ఎస్ఎస్"

## ఆర్ఎస్ఎస్ సంస్థ ఒక దేశభక్తుల ఆర్మీ.....

శతాబ్ది ఉత్సవాల సందర్భంగా ఆర్ఎస్ఎస్ ప్రస్థానంపై కరీంనగర్ విభాగ్ నుండి ప్రత్యేక కథనం ...

తెలంగాణ ప్రాంత పూర్వ సంఘచాలక్ బూర్ల దక్షిణామూర్తి జీ ఇంటర్వ్యూ...

ఆర్ఎస్ఎస్ గురించి క్లుప్తంగా...

**కరీంనగర్ వెలుతురు సెప్టెంబర్ 30:**
రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ను సంక్షిప్తంగా ఆర్.ఎస్.ఎస్. అంటారు. భారతదేశాన్ని తమ మాతృభూమిగా భావించే ప్రజల ప్రయోజనాలను రక్షించడమే ఆశయంగా డాక్టర్ కేశవ్ రావు బలి రామ్ పంత్ హెడ్గేవార్ (డాక్టర్ జి) ఆర్ఎస్ఎస్ సంస్థను మహారాష్ట్రలోని నాగపూర్ లో 1925 న విజయదశమి రోజున ప్రారంభించారు. పదిమంది చిన్నపిల్లలతో మొదలుపెట్టిన ఆర్ఎస్ఎస్ నేడు కోట్లాదిమంది స్వయం సేవకులను కలిగి , దేశ,సమాజ సేవలో అత్యంత ప్రభావిత సంస్థగా మారింది. ఈ విజయదశమి రోజున 100 వ ఏటా ప్రవేశిస్తుంది . ఎటువంటి సభ్యత్వ నమోదు, ఐడెంటిటీ కార్డులు వంటివి లేకుండా ఆర్ఎస్ఎస్ వందేళ్లు దిగ్విజయంగా పూర్తిచేసుకుని ప్రపంచంలోనే అతిపెద్ద స్వచ్ఛంద సంస్థగా (ఎన్జీవో) ఖ్యాతిగాంచిన జాతీయవాద సంస్థ గా, దేశభక్తుల ఆర్మీగా ఆర్ఎస్ఎస్ నిలిచింది. ఆర్ఎస్ఎస్ ఆలోచన విధానాన్ని వ్యాప్తి చేయడానికి ఎన్నో అనుబంధ సంస్థలకు దారి చూపింది. ఒకనాడు మహారాష్ట్రకే పరిమితమైన ఆర్ఎస్ఎస్ నేడు దేశంలోని అన్ని రాష్ట్రాలు, జిల్లాలు, మండలాలు, గ్రామాలకు విస్తరించింది.

### ఆర్ఎస్ఎస్ పురుడు పోసుకుంది ఇలా...

నాటి బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా స్వాతంత్ర ఉద్యమంలో కాంగ్రెస్ కార్యకర్తగా ఉన్న డాక్టర్ హెడ్గేవార్ జి 1921లో గాంధీ జి ఇచ్చిన పిలుపు మేరకు అటవి సత్య గ్రహంలో పాల్గొనడం తో ఆనాటి బ్రిటిష్ ప్రభుత్వం విదర్భలోని అకోలా జైల్లో ఒక సంవత్సరం పాటు డాక్టర్ జి ని నిర్బంధించారు. నాడు జైలులోని దేశభక్తుల మధ్య జరిగిన చర్చోప చర్చల్లో డాక్టర్ హెడ్గేవార్ మదిలో పురుడు పోసుకున్నదే ఆర్ఎస్ఎస్...1925 నుంచి 1940 వరకు డాక్టర్ హెడ్గే వార్, 1940 నుంచి 1973 వరకు మాధవ సదాశివ గోల్వాల్కర్ ( గురూజీ) , 1973 నుంచి 1983 వరకు మధుకర్ దత్తాత్రేయ దేవరస్ ప్రొఫెసర్ రాజేంద్ర సింహ జి 1994 నుంచి 2000 వరకు, , కే. సుదర్శన్ జి 2000 నుంచి 2009 వరకు , 2009 నుండి నేటి వరకు డా. మోహన్ రావు భగవత్ జి లు సర్ సంఘ చాలకులుగా పనిచేసి ఆర్ఎస్ఎస్ ను విజయపథం లో నడిపించారు. ఆర్ఎస్ఎస్ ను ఒక మహా వృక్షం మాదిరిగా యావత్ భారతదేశం అంతటా విస్తరించడానికి తమ జీవితాలను ధార పోశారు...

### ఆర్ఎస్ఎస్ నిత్య కార్యకలాపాలు..

రాష్ట్రీయ స్వయసే సంఘ్ శాఖలలో మొదటగా ధ్వజారోహణము, సూర్య నమస్కారములు, యోగ, , ఆటలు, కర్ర సాము, సుభాషితాలు, అమృత వచనాలు , సూచనలు, భారతీయ చరిత్ర , సంస్కృతి, సాంప్రదాయాలను తెలియజేసే ప్రసంగాలు, ఒకరితో ఒకరు సత్సంబంధాలు పెంచుకోవడం వంటి కార్యక్రమాలు నిత్యం జరుగుతుంటాయి. చివరగా ప్రార్థన వంటి విషయాలు నిత్యం జరుగుతూ ఉంటాయి..

### ఆర్ఎస్ఎస్... సంఘ్ పరివార్ (అనుబంధ సంస్థలు)

ఆర్ఎస్ఎస్ పుట్టిందే మాతృభూమి సేవ కోసం... హైందవాన్ని ఒక మతంగా కాక ఒక జీవన విధానంగా, భారత ప్రజలను భరతమాత రూపంగా భావించి , భారతదేశాన్ని తమ మాతృభూమిగా భావించే ప్రజల కోసం , దేశ సంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షించడం కోసం , సమాజసేవ కోసం ఆర్ఎస్ఎస్ పనిచేస్తున్న స్వయం సేవకులు సంఘ్ పరివార్ నిర్మాణం చేపట్టారు. సమాజంలోని రైతులు ,విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులు, కార్మికులు, న్యాయవాదులు, డాక్టర్లు, వెనుకబడిన వర్గాలకు ప్రాతినిధ్యం వహించే విధంగా ఎన్నో అనుబంధ సంస్థలను స్వయం సేవకులు ప్రారంభించారు. సరస్వతి శిశు మందిర్, అఖిల భారత విద్యార్థి పరిషత్ ( ఏబీవీపీ) ,భారతీయ మజ్దూర్ సంఘ్ ( బిఎంఎస్), భారతీయ కిసాన్ సంఘ్, అఖిల భారతీయ రాష్ట్రీయ సైక్షిక్ మహా సంఘ్, ఆరోగ్యభారతి, విద్యా భారతి, స్వదేశీ జాగరణ మంచ్, వనవాసి కళ్యాణ ఆశ్రమం, సంస్కార భారతి, విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ , రాష్ట్రీయ సేవికాసమితి , భారతీయ



జనతా పార్టీ ,వనబంధు పరిషత్,లఘు ఉద్యోగ్ భారతి,సేవా సహయోగ్,సేవా ఇంటర్నేషనల్,,దుర్గా వాహిని, సామాజిక సమరసత మంచ్, ఆర్గనైజర్,పాంచజన్య, ప్రజ్ఞ భారతి, పరిశోధనా సంస్థ,భారతీయ విచార్ సాధన,సంస్కృత భారతి, భారత్ వికాస్ పరిషత్, జమ్మూ మరియు కాశ్మీర్ స్టడీ సర్కిల్, దృష్టి సంస్థాన్,హిందూ హెల్ప్‌లైన్, హిందూ స్వయం సేవక్ సంఘ్, హిందూ మున్నాని,అఖిల భారతీయ సాహిత్య పరిషత్, వివేకానంద కేంద్రం,తరుణ్ భరత్, అఖిల భారతీయ గ్రాహక్ పంచాయితీ,హిందుస్థాన్ సమాచార్,విశ్వ సంవద్ కేంద్రం, జనకళ్యాణ్ బ్లడ్ బ్యాంక్, ఇతిహాస్ సంకలన సమితి, జాగృతి, మాధవ సేవా సమితి , స్త్రీ శక్తి జాగరణ్,ఏకల్ విద్యాలయ, ధర్మ జాగరణ్,భారత భారతి, సావర్కర్ అధ్యాయన్,శివాజీ అధ్యాయన్ కేంద్రం, పతిత్ పావన్ సంగటన్, హిందూ ఏక్తా, అనాధ ఆ శ్రమా లు, ఆస్పతులు, వృత్తి నైపుణ్య కేంద్రాలు , గో సంరక్షణ కేంద్రాలు ఇంకా లెక్కలేనన్ని. .సంస్థలు ఇవన్నీ స్వయం సేవకులు ఆయా స్థానిక అవసరాల కు అనుగుణంగా నిర్వహిస్తున్నారు.
పై సంస్థలన్నీ కూడా స్వయం ప్రతిపత్తి కలిగి ఆయా రంగాల్లో అవి తన పని చేసుకొని పోతున్నప్పటికీ అవసరమైన సందర్భాల్లో ఆర్ఎస్ఎస్ నుండి సలహాలు సూచనలు ప్రేరణ పొందుతాయి.



### ఆర్ఎస్ఎస్ ది నిస్వార్థ సేవ....

1947.48 మధ్య దేశ విభజన సమయంలో, 1962 లో భారత్ చైనా యుద్ధంలో , 1972 లో భారత్ పాకిస్తాన్ యుద్ధ సమయంలో , భూకంపం, తుఫానులు, రైలు , విమాన, బస్సు ప్రమాదాలు , కరువు కాటకాలు, ప్రకృతి , కరోనా వంటి మహమ్మారి విపత్తుల సమయంలో ఆర్ఎస్ఎస్ చేపట్టిన సేవా కార్యక్రమాలకు దేశవ్యాప్తంగా మన్నలను అందుకుంది.

### ఆర్ఎస్ఎస్ ను దగ్గర నుంచి చూసిన వారికి అర్థమయ్యేది ఏమిటంటే....

ఆర్ ఎస్ ఎస్ శాఖ లను మాత్రమే నిర్వహిస్తుంది. దేశ వ్యాప్తంగా లక్ష లాది శాఖ లను నిర్వహించి వ్యక్తుల నిర్మాణం ద్వారా , దేశ సంస్కృతి ,సాంప్రదాయాల పరిరక్షణ తోపాటు , సంక్షోభ సమయంలో దేశానికి సేవ చేయగల స్వయం సేవకులను (వాలంటీర్ల)ను తయారు చేయడమే...

## తెలంగాణ ప్రాంత పూర్వ సంఘ చాలక్ బూర్ల దక్షిణామూర్తి తో ముఖాముఖి....

**దక్షిణామూర్తి జి మీరు ఆర్ఎస్ఎస్ లో ఎప్పుడు చేరారు..? ఏయే హోదాల్లో పనిచేశారు.. ?**

వృత్తి రీత్యా కరీంనగర్ లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ గా పని చేశాను.1978 నుండి ఆర్ఎస్ఎస్ క్రియాశీల కార్యకర్తను... అనంతరం కరీంనగర్ శాఖ కార్యవాహ, నగర కార్యవాహ, జిల్లా బౌద్ధిక్ ప్రముక్, విభాగ్ సహకార్యవాహ, తెలంగాణ ప్రాంత బౌద్ధిక్ ప్రముక్, ఆరు సంవత్సరాలు తెలంగాణ ప్రాంత సంఘ చాలాక్, ప్రస్తుతం తెలంగాణ కార్యకారిణి సభ్యులుగా పనిచేస్తున్నాను..

**కరీంనగర్ విభాగ్ ఆర్ఎస్ఎస్ కార్యకలాపాలు ఎప్పటినుండి ప్రారంభమయ్యాయి..?**

**కరీంనగర్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఆర్ఎస్ఎస్ విస్తరణ కోసం పనిచేసిన వ్యక్తుల గురించి.**

1954 నుండి కరీంనగర్లో సంఘ కార్యకలాపాలు ప్రారంభమయ్యాయి. విజయవాడ ప్రాంతానికి చెందిన సముద్రాల నాగభూషణం ఇక్కడి ప్రాంతంలోని ప్రముఖులను కలిసి శాఖలను ప్రారంభించారు. ముఖ్యంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో1936 లోనే సంఘ కార్యక్రమాలు కొనసాగాయి. కోరుట్ల ప్రాంతానికి చెందిన కస్తూరి ఎల్లప్ప వృత్తిరీత్యా పూణేకి వెళ్లారు. అప్పటికే పూణేలో సంఘ కార్యక్రమాలు విస్తృతంగా జరగడంతో ఆయన కోరుట్ల లో సంఘ పనులను ఆ సమయంలోనే ఆరంభించారు. సముద్రాల నా భూషణం అనంతరం సంఘ విస్తరణ కోసం శ్యాం ప్రకాష్, కొయ్యడ శ్రీధర్ , కళ్లెపు విద్యాసాగర్, భాను సింగ్ లాంటి ఎందరో సంఘం కోసం పనిచేశారు. ముఖ్యంగా కొయ్యడ శ్రీధర్ ఇక్కడ ఐదు సంవత్సరాలు ఓ తపస్సుల సంఘ కార్యం కోసం పనిచేశారు.

**రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాలను ఏ విధంగా జరపాలనుకుంటుంది... కరీంనగర్లో ఉత్సవాలను ఏ విధంగా నిర్వహిస్తున్నారు..?**



రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాలు పంచ పరివర్తన్ లక్ష్యం దిశగా కొనసాగుతున్నాయి. ఇందులో ముఖ్యంగా ఐదు అంశాలను స్వయం సేవకులు ప్రతి ఇంటికి వెళ్లి తెలియజేసే విధంగా కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. 1) కుటుంబ ప్రబోధన్.. ఇందులో ముఖ్యంగా కుటుంబ వ్యవస్థ కాపాడుకోవడం, కుటుంబమంతా వారానికి ఒకసారి గుడికి వెళ్లడం, కలిసి భోజనం, భజన చేయడం, కలిసి తీర్థయాత్రలు చేయడం, రామాయణం మహాభారతం పిల్లలకు చెప్పడం, ఇంటిలో మాతృభాషలో మాట్లాడడం . 2) పర్యావరణం పై చెట్లను పెంచడం, విద్యుత్, నీరు పొదుపు చేయడం, సింగిల్ యూస్ ప్లాస్టిక్ ను నివారించడం, పరిసరాల శుభ్రత. 3) సామాజిక సమరత పై గడపలోనే కులం గడప దాటితే హిందువులం, మనమంతా హిందువులం, మనమంతా బంధువులం. అస్పృశ్యతకు తావులేని సమాజ నిర్మాణం. 4) స్వదేశీ లో భాగంగా స్వదేశీ వస్తువులు వాడడం , పెళ్లి , పుట్టినరోజు వేడుకల్లో సనాతన సాంప్రదాయం , భారతీయ భాషలను ప్రోత్సహించడం. 5) పౌర నియమాలు/ బాధ్యతలలో భాగంగా దేశం పట్ల ప్రేమ, భక్తి భావన కలిగి ఉండడం, పౌర నియమాలు పాటించడం, అన్ని సందర్భాలలో క్యూ పద్ధతి పాటించడం , ట్రాఫిక్ నిబంధనలు శ్రద్ధగా పాటించడం, పరిసరాలను, దర్శనీయ స్థలాలను శుభ్రంగా ఉంచడం లాంటి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లే విధంగా ఆర్ఎస్ఎస్ పంచ పరివర్తన్ దిశగా ప్రయాణాన్ని కొనసాగిస్తుంది.

**ఆర్ఎస్ఎస్ కరీంనగర్ విభాగ్లో మీరు మరిచిపోలేని సంఘటనలు, అనుభూతులు ఏమైనా ఉన్నాయా...?**

కరీంనగర్ వాస్తవ్యుడిగా ఆర్ఎస్ఎస్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా బలోపేతం కావాలనే ఆకాంక్ష ఎప్పటినుంచో ఉంది . ఆ కోరిక నేడు నెరవేరింది . ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా లక్షలాదిమంది స్వయం సేవకులు, ప్రతి గ్రామ గ్రామాన స్వయంసేవకులు, శాఖలు ఏర్పాటు కావడం , సంఘ కార్యక్రమాలు, కార్యకలాపాలు కొనసాగడం సంతోషంగా ఉంది. అలాగే సంఘ విస్తరణలో భాగంగా పనిచేసిన కొంతమందిని కోల్పోవడం బాధాకరంగా ఉంది. ముఖ్యంగా ఉమ్మడి జిల్లాలో నక్సలైట్లు పెట్టిన ఇబ్బందులతో ప్రాణాలు కోల్పోయిన రామన్న, గోపన్న, జితేందర్ రెడ్డి ల మరణం ఎప్పుడు బాధ కలిగిస్తుంటాయి.


**ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా చివరగా మీరిచ్చే సందేశం....**

ఆర్ఎస్ఎస్ ను ప్రతి ఒక్కరూ అర్థం చేసుకోవాలి. ఆర్ఎస్ఎస్ ఒక పవర్ హౌస్ లాంటిది. ఒక పవర్ హౌస్ నుండి కరెంటు దేశంలోని అన్ని అవసరాలకు ఎలా ఉపయోగపడుతుందో ... ఆర్ఎస్ఎస్ కూడా అదేవిధంగా దేశం కోసం ఉపయోగపడే పని చేస్తుంది. ముఖ్యంగా వ్యక్తి సరైన వాడైతే సమాజం కూడా సరైన దిశలో ప్రయాణిస్తుంది. సంఘం నిర్వహించే శాఖ పద్ధతి ద్వారా వ్యక్తి నిర్మాణాన్ని చేస్తుంది. గంటసేపు శాఖలో జరిగే వివిధ కార్యక్రమాల తో వ్యక్తి వికాసం కోసం కృషి చేస్తుంది. హిందూ సమాజాన్ని సంఘటితం చేయడం, దేశాన్ని ప్రపంచంలోనే గురువు స్థానంలో ఉంచాలనే సంకల్పంతో ఆర్ఎస్ఎస్ నిరంతరం పనిచేస్తుంది.

# కరూర్ ఘటన కలచివేసింది

**- నాపై కోపం ఉంటే చర్య తీసుకోండి**

**- టివికె నేత విజయ్ వీడియో సందేశం**




**చెన్నై,సెప్టెంబర్30( వెలుతురు):**
కరూర్ తొక్కిసలాటపై తమిళగ వెట్రి కజగం (టివికె) పార్టీ అధినేత విజయ్ వీడియో సందేశం విడుదల చేశారు. ఘటన జరిగిన తర్వాత తొలిసారి విజయ్ తన సందేశం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కరూర్ ఘటన నన్ను తీవ్రంగా కలచివేసింది. నాపై అమితమైన ప్రేమతో ప్రజలు ర్యాలీకి తరలివచ్చారు. త్వరలోనే కరూర్ వెళ్లి బాధితులను పరామర్శిస్తా. మేము ఎలాంటి తప్పు చేయకున్నా మాపై కేసు పెట్టారు. నిజం త్వరలోనే బయటపడుతుంది. ఏం జరిగిందనేది ప్రజలకు వాస్తవాలు తెలుసు. ఇలాంటి పరిస్థితులను ఎప్పుడూ ఎదుర్కోలేదు. నా హృదయం ఆవేదనతో నిండిపోయింది. సిఎం స్టాలిన్ ప్రతీకారం తీర్చుకోవాలని చూస్తున్నారా. స్టాలిన్ కావాలంటే నాపై ప్రతీకారం తీర్చుకోవచ్చు. కానీ, నాపై కోపం.. మా నాయకులపై చూపించవద్దు. కరూర్‌లో ఈ పరిస్థితి ఎందుకు వచ్చింది. నేను ఎప్పుడూ ఎవరికీ అపకారం తలపెట్టలేదు. మా నాయకులపై కేసులు ఎందుకు పెడుతున్నారు. ర్యాలీ కోసం అన్ని జాగ్రత్తలు తీసుకున్నా.. ఊహించని ఘటన జరిగింది. ఇకపై మరింత బలంగా ప్రజల్లోకి వెళ్తాం అని అన్నారు.

# చిన్న కంట్రాక్టర్లకు దసరా కానుక

**5లక్షల వరకు చెల్లింపులకు ఆర్థిక శాఖ నిర్ణయం**

**అమరావతి,సెప్టెంబర్30( వెలుతురు):**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక శాఖ దసరా పండుగ వేళ చిన్న కాంట్రాక్టర్లకు శుభవార్త చెప్పింది. దీంతో 2014-19 మధ్య పనులు చేసి సుదీర్ఘ కాలంగా బిల్లుల కోసం వేచిచూస్తున్న చిన్న కాంట్రాక్టర్లకు భారీ ఊరట లభించనుంది. వీరికి చెల్లించాల్సిన మొత్తాన్ని చెల్లించాలని నిర్ణయించారు. రూ.5 లక్షల మేర పనులు చేసిన అన్ని బిల్లులు చెల్లించాలని ఆర్థిక శాఖ నిర్ణయం తీసుకుంది. అలాగే.. 2019 నుంచి నేటి వరకు చేపట్టిన వాటిలో రూ.5 కోట్ల మేర బిల్లుల చెల్లింపులు కూడా చేస్తున్నట్లు ప్రకటించింది. ఆర్థిక శాఖ నిర్ణయంతో దాదాపు రూ.400 కోట్ల మేర చిన్న కాంట్రాక్టర్లకు లబ్ది చేకూరనుంది.ఏపీలో కూటమి ప్రభుత్వం కొలువుదీరిన నాటి నుంచి ఇప్పటి వరకు పలు దఫాలుగా నాటి పెండింగ్ బిల్లుల చెల్లింపులను చేసుకుంటూ వచ్చింది. అయితే.. దసరా పండుగ సందర్భంగా బిల్లుల చెల్లింపుల ప్రక్రియ భారీగా చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. ఈ మేరకు ఆర్థిక శాఖ నిర్ణయం తీసుకుంది. ఒకటి, రెండు రోజుల్లో చిన్న కాంట్రాక్టర్ల అకౌంట్లలోకి బిల్లుల సొమ్ము జమ కానున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో చిన్న కాంట్రాక్టర్లు.. సీఎం చంద్రబాబుకు, కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం కొలువు తీరిందని హర్షం వ్యక్తం చేస్తున్నారు.



# చెన్నై ఎన్నోర్ పవర్ ప్లాంట్‌లో ఘోర ప్రమాదం

**- కట్టడం కూలి 9 మంది కూలీలు మృతి**

**చెన్నై,సెప్టెంబర్30( వెలుతురు):**
చెన్నై ఎన్నోర్ పవర్ ప్లాంట్‌లో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. నిర్మాణంలో ఉన్న కట్టడం కూలి 9 మంది కూలీలు మృతి చెందారు. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు, రెస్క్యూ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకున్నారు. గాయపడ్డవారిని ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ప్రాథమిక సమాచారం మేరకు ప్రమాదం ఎలా జరిగిందంటే.. మంగళవారం ఎన్నోర్ పవర్ ప్లాంట్‌లో ఆర్చ్ నిర్మాణం జరుగుతోంది. ఈ సమయంలో ఊహించని విషాదం చోటుచేసుకుంది.ఆర్చ్ ఒక్కసారిగా కుప్పకూలింది. 30 అడుగుల పైనుంచి కిందపడింది. శిథిలాల కింద పడి 9 మంది కార్మికులు చనిపోయారు. ఓ కార్మికుడు అత్యంత తీవ్రంగా గాయపడగా.. పది మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు. పోలీసులు, రెస్క్యూ సిబ్బంది గాయపడ్డ వారిని స్టేన్లీ గవర్నమెంట్ ఆస్పత్రికి తరలించారు. దీనిపై ది అవదీ పోలీస్ కమిషనరేట్ స్పందిస్తూ.. 'ఆర్చ్ ఎందుకు కూలిందో సరైన కారణంగా ఇంకా తెలియరాలేదు. సంఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని తెలిపింది.

https://epaper.velthuru.com

# ముస్లిం మహిళల ఆర్థిక స్వావలంబన దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం

## - మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్











**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 30:** ముస్లిం మహిళల ఉపాధి అవకాశాలను విస్తరించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుంటోందని మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ స్పష్టం చేశారు. పేద ముస్లిం మహిళల ఆర్థిక స్థితి బలోపేతం చేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని రహ్మత్‌నగర్‌లో ముస్లిం మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమాన్నీ రవాణా–బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ లతో కలిసి ప్రారంభించారు.

మంత్రి కామెంట్స్...

రాష్ట్రవ్యాప్తంగా 42,230 కుట్టు మిషన్ల పంపిణీ లక్ష్యం. ఇప్పటివరకు 10,490 మహిళలకు మిషన్లు అందజేశారు. మిగతా మిషన్లు త్వరితగతిన పంపిణీ చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. "కుట్టు మిషన్ పథకం మహిళల ఆర్థిక స్వావలంబనతో పాటు కుటుంబ భద్రతకు దోహదం చేస్తుంది" అని మంత్రి పేర్కొన్నారు. ఇటీవలే ప్రారంభించిన ఇందిరమ్మ మైనారిటీ మహిళా యోజన కింద వితంతువులు, విడాకులు పొందినవారు, అనాథలు, ఒంటరి మహిళలకు ఒక్కసారి 50,000 ఆర్థిక సాయం అందజేస్తున్నట్లు గుర్తు చేశారు. రేవంతన్నా కా సహారా - మిస్కీను కో లియే పథకం కింద ముస్లిం ఫఖీర్, దూదేకుల వర్గాలకు ఒక్కొక్కరికి 1 లక్ష గ్రాంటుతో మోపెడ్ వాహనాలు అందజేస్తున్నట్టు తెలిపారు. త్వరలో ప్రారంభమయ్యే పథకాలు గూర్చి వెల్లడిస్తూ..

తుర్కా కాషా ముస్లింలకు టూల్‌కిట్లు (1,500 మందికి –15 కోట్లు).

అనాథ/సెమి ఆర్ఫన్ మైనారిటీ ప్రొఫెషనల్ గ్రాడ్యుయేట్లకు ఉచిత ల్యాప్‌టాప్‌లు (2,000 మందికి – 10 కోట్లు).

పేద మైనారిటీ బాలికలకు ఉచిత స్కూటర్లు (1,250 మందికి –12.50 కోట్లు).

దివ్యాంగ మైనారిటీలకు రిమోట్ ఆపరేటెడ్ ట్రైసైకిళ్లు (1,000 మందికి –5 కోట్లు).

MBBS, BDS, లా పట్టభద్రులకు ఒక్కొక్కరికి ?2.00 లక్షల ఆర్థిక సాయం (1,000 మందికి –20 కోట్లు).

మైనారిటీ డ్రైవర్లకు గూడ్స్ క్యారియర్ వాహనాలు (530 మందికి –26.50 కోట్లు) ఖర్చు చేస్తున్నామన్నారు.

ఇప్పటికే అమలులో ఉన్న ఇతర పథకాలను ప్రస్తావిస్తూ..

మూసీ ప్రాజెక్ట్ పునరావాసం: హైదరాబాద్, రంగారెడ్డి, మెద్చల్ జిల్లాల్లోని 139 మైనారిటీ కుటుంబాలకు 2.00 లక్షల రుణం (70% సబ్సిడీ ం 30% స్త్రీనిధి రుణం). ఇప్పటివరకు 1.94 కోట్లు సబ్సిడీ విడుదల.

ఇందిరమ్మ మైనారిటీ మహిళా శక్తి: 42,230 కుట్టు మిషన్ల పంపిణీకి అనుమతి.

ఇప్పటివరకు 10,490 మిషన్లు పంపిణీ చేశారు.

ఇందిరమ్మ మైనారిటీ మహిళా యోజన: వితంతువులు, విడాకులు పొందినవారు, నిరాధారులు, అనాథలు, అవివాహిత మహిళలకు ఒక్కసారి 50,000 గ్రాంటు. లక్ష్యం – 5,000 మంది లబ్ధిదారులు.

రేవంత్ అన్నా కా సహారా: పండ్లు, కూరగాయలు, మొబైల్ టిఫిన్లు అమ్ముతూ జీవనోపాధి సాగించే పేద ముస్లింలకు మోపెడ్ వాహనాలు. తొలి దశలో 500 మందికి పంపిణీ.

బడ్జెట్ కేటాయింపులు

2025–26 ఆర్థిక సంవత్సరంలో ముస్లింలు, సిక్కులు, బౌద్ధులు, జైనులు, పార్సీలు వంటి మైనారిటీ వర్గాల కోసం పలు సంక్షేమ పథకాలకు 756 కోట్లు కేటాయింపు. మైనారిటీల ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా పథకాల అమలు కొనసాగుతోంది. ఈ కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, గడ్డం వివేక్, మీర్జా రహ్మత్ బేగ్, మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్లు ఒబెదుల్లా కొత్వాల్ ,క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్ ఎంపీ అనిల్ కుమార్ , అజారుద్దీన్, కాంతి వెస్లీ, తదితరులు పాల్గొన్నారు.

# వర్ష బాధితులకు సిపెం నేతల పరామర్శ

### - అధికార పార్టీ నేతలు ఎక్కడంటూ విమర్శలు

**కర్నూలు,సెప్టెంబర్30( వెలుతురు):**

భారీ వర్షాల కారణంగా సర్వం కోల్పోయిన నిరాశ్రయులైన బాధితులకు మేమున్నామంటూ ఆసరా కల్పించాల్సిన ఎంపి, ఎమ్మెల్యేలు ఎక్కడ అని సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్ నిలదీశారు. జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వెంకటేశులు, పట్టణ కార్యదర్శి లక్ష్మన్న, నాయకులు గోపాల్, శ్రీనివాసులు, వెంకటేష్ తో కలసి ఆదోని పట్టణంలోని డిఎస్పీ బంగ్లా ఏరియా లో భారీ వర్షాలకు నష్టపోయిన బాధితులను పరమర్శించారు. ఈ సందర్భంగా గౌస్ దేశాయ్ మాట్లాడారు. గత శనివారం అర్థ రాత్రి కురిసిన భారీ వర్షం కురవడంతో ఇళ్ల లో నీరుచేరి ఈ ప్రాంతంలో 15 కుటుంబాలు సర్వం కోల్పోయరన్నారు. వారిని ఆదుకోవడంలో రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం కళ్లకు కట్టినట్లు కనబడుతుందన్నారు. ఇళ్లలోకి నీరు చేరి నష్టపోయిన బాధిత కుటుంబాలకు రూ. 20వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు. ఆదోని పట్టణం గత వారం రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలకు పట్టణ ప్రజలు అతలాకుతులం అయ్యారని వర్షాలలో సర్వస్వం కోల్పోయి, వీధినపడి, సహాయం చేసే అధికారుల రాక కోసం ఎదురుచూపులు చూస్తున్న పట్టించుకునే నాధుడే కరువయ్యారన్నారు. జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు వెంకటేసులు మాట్లాడుతూ.. భారీ వర్షాలకు నష్టపోయిన బాధితులకు తక్షణ సాయం అందించడంలో రెవెన్యూ అధికారులు పూర్తిగా విఫలం చెందారన్నారు. ఆర్థిక సహాయం, నిత్యవసర సరుకులు అందించాలన్నారు. కూలి పనులు చేస్తే తప్ప పూట గడవని పేద కుటుంబాలు ఉన్న కొద్దిపాటి తిండి గింజలు కూడా భారీ వర్షానికి ఇళ్లలోకి నీరు చేరి నష్టపోయామని స్థానిక మహిళలు సిపిఎం నాయకత్వానికి మొరపెట్టుకున్నారు. ఈ భారీ వర్షాలకు వీధిలైట్లు లేక రోడ్డు సౌకర్యం లేక కారు మబ్బుల్లో విష పురుగుల మధ్య జీవనం సాగించాల్సిన దౌర్భాగ్య పరిస్థితి ఉందని వారు తెలిపారు. అదే విధంగా గత వారం రోజుల నుండి త్రాగడానికి మంచినీరు కూడా సరిగ్గా లేని పరిస్థితి ఉందని అన్నారు. ఇప్పటికైనా ఆదోని సబ్ కలెక్టర్ , సంబంధిత అధికారులు పరిశీలించి నష్టపోయిన పేద కుటుంబాలు అందరికీ ఆర్థిక సహాయం, నిత్యవసర సరుకులు, కనీస మౌలిక సదుపాయాలు వెంటనే కల్పించాలని వారు కోరారు.

# దక్షిణ కొరియాలో మంత్రుల పర్యటన

### - విశాఖ సిఐఐ సదస్సుకు పారిశ్రామికవేత్తలకు ఆహ్వానం

### - కియా ప్రతినధులతో మంత్రుల బృందం భేటీ

**అమరావతి,సెప్టెంబర్30( వెలుతురు):**

విశాఖ సిఐఐ సదస్సుకు హాజరుకావాలని దక్షిణ కొరియాలో మంత్రులు నారాయణ, బీసీ జనార్ధన్‌రెడ్డిలు పారిశ్రామికవేత్తలకు ఆహ్వానం పలికారు. కొరియాలో మంత్రుల బృందం పర్యటన కొనసాగుతోంది. రాష్ట్రానికి పెట్టుబడుల సాధనే లక్ష్యంగా దక్షిణ కొరియా రాజధాని సియోల్‌లో పర్యటిస్తున్న మంత్రులు, దక్షిణ కొరియాలోని ఇండియన్ ఎంబసీ అధికారులు, ఏపీ ఈడీబీ అధికారులను కలిశారు. విశాఖలో నవంబర్‌లో జరిగే పెట్టుబడిదారుల సదస్సుకు రావాలని ఆహ్వానించారు. సియోల్‌లో ప్రముఖ మల్టీ నేషనల్ కంపెనీ లొట్టే సంస్థ ప్రతినిధులతో సమావేశమైన మంత్రులు, ఉన్నతాధికారులు.. ప్రపంచవ్యాప్తంగా ఫుడ్, కెమికల్స్, ఫార్మా రంగాలలో పెట్టుబడులు పెట్టే లొట్టే గ్రూప్‌ను ఏపీకి ఆహ్వానించారు. అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా నవంబర్ 14, 15 తేదీల్లో విశాఖ వేదికగా నిర్వహించనున్న 30వ సీఐఐ భాగస్వామ్య సదస్సుకు లొట్టే సంస్థ ప్రతినిధులను ప్రత్యేకంగా ఆహ్వానించారు. కియా కార్ల పరిశ్రమ హెడ్ క్వార్టర్స్‌ను సందర్శించి..ఆ సంస్థ సీనియర్ వైస్ ప్రెసిడెంట్, ఇతర అధికారులతో సమావేశమయ్యారు. గ్లోబల్ మార్కెట్‌లో కియా కార్ల అమ్మకాలు, కియా యూనిట్‌ల విస్తరణపై చర్చించారు. ఏపీలో కియా యూనిట్‌కు ప్రభుత్వం అందిస్తున్న సహకారం, ప్లాంట్ విస్తరణ వంటి అంశాలపై చర్చించారు.సీఎం చంద్రబాబు నాయకత్వంలో ఏపీలో పెట్టుబడిదారులకు కల్పిస్తున్న అవకాశాలను కియా ప్రతినిధులకు మంత్రులు వివరించారు.

# లోకల్ లో జనం "హ్యాండ్" ఇస్తారా? అండగా నిలబడతారా?

**హైదరాబాద్, సెప్టెంబర్ 30, ( వెలుతురు)**



తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుపై జనాభిప్రాయం తెలిపే ఎన్నికలు త్వరలో జరగనున్నాయి. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో పార్టీ పరిస్థితి, ప్రభుత్వ పనితీరుపై ప్రజలు ఏమనుకుంటున్నారన్న దానిపైనే స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలు తేల్చి చెప్పబోతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఇప్పటికే రెండేళ్లు దాటి పోయింది. ఈ రెండేళ్లలో ఒకే ఒక ఉప ఎన్నిక జరిగింది. కంటోన్మెంట్ నియోజకవర్గంలో జరిగిన ఉప ఎన్నికల్లో విజయం సాధించినప్పటికీ అది అధికారంలో ఉన్న పార్టీపై ప్రజలు మొగ్గు చూపారని అనుకోవాలి. కానీ నేడు అలా కాదు. రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికలు జరుగుతున్నాయి. పల్లెలు, పట్టణాలలో ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు.అయితే ఈ ఎన్నికలు కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రతిష్టాత్మకమని చెప్పాలి. ఎందుకంటే ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడంతో పాటు ఇచ్చిన హామీలను ఏ మేరకు అమలు జరిపారన్న దానిపైనే ఈ ఎన్నికల్లో ప్రజలు ఓట్లు వేసే అవకాశముంది. ప్రధానంగా రైతులు యూరియా కొరతతో ఇబ్బందులు పడుతున్నారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీ, రైతు భరోసా పథకాన్నిఅమలు చేసినప్పటికీ యూరియా కొరత కొంత రైతుల్లో అసంతృప్తి ఉంది. మరొకవైపు ఉద్యోగ నోటిఫికేషన్లు కూడా ఈ ప్రభుత్వంలో బాగానే విడుదలయ్యాయి. అయినా నిరుద్యోగ యువతలో ఎంత మేరకు అసంతృప్తి ఉందన్నది ఈ ఎన్నికల ఫలితాల ద్వారా స్పష్టమవుతుందిఇక ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత రేషన్ కార్డులను పంపిణీ చేసింది. ఇది తమకు పాజిటివ్ గా ఓటింగ్ ఉంటుందని కాంగ్రెస్ నేతలు అంచనా వేసుకుంటున్నారు. మరొకవైపు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు కూడా ఒకరకంగా తమకు అనుకూలంగా మారతాయని భావిస్తున్నారు. అయితే ఇచ్చిన హామీలు ఎంతమందికి అమలయ్యాయి? ఎంత మంది లబ్ది పొందారు? గత ప్రభుత్వం లో లబ్ది పొందిన వారితో పాటు ఈ ప్రభుత్వంలో మరికొంత మంది ప్రయోజనం పొందారా? లేక కోత విధించారా? అనేది ఫలితాలను బట్టి వెల్లడవుతుంది. గత ప్రభుత్వంలో కల్యాణ లక్ష్మి పథకం అమలయ్యేది. ఈ ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేయలేదు. ఇలా కొన్ని హామీలను అమలు చేయకుండానే కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు వెళుతుంది. మరి ప్రజలు హ్యాండ్ ఇస్తారా? కాంగ్రెస్ కు అండగా నిలబడతారా? అన్నది ఎన్నికల ఫలితాల మాత్రమే తెలియనుంది.రాష్ట్రంలోని 5,749 ఎంపీటీసీ, 565 జడ్పీటీసీ ఎన్నికలు జరగనున్నాయి. అలాగే 12,733 పంచయతీలకు, 1,12,288 వార్డులకు ఎన్నికలు జరగనున్నాయి.తెలంగాణలో నేటి నుంచి ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చేసింది. తెలంగాణలోని 31 జిల్లాల్లోని 565 మండలాల్లో ఎన్నికలు జరగనున్నాయి. స్థానిక సంస్థల ఎన్నికలకు 1.12 లక్షల పోలింగ్ స్టేషన్లను గుర్తించారు. అక్టోబర్ 9 నుంచి నామినేషన్ల స్వీకరణ కార్యక్రమం ఉండనుంది. తొలుత ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. అక్టోబర్ 23న ఎంపీటీసీ, జడ్పీటీసీ తొలి విడత పోలింగ్ జరగనుంది. అక్టోబర్ 27న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల రెండో విడత పోలింగ్ జరగనుంది. అక్టోబర్ 31 న తొలి విడత పోలింగ్ జరగనుంది. పంచాయతీలకు రెండో విడత పోలింగ్ నవంబరు నాలుగో తేదీన, మూడో విడత నవంబరు 8వ తేదీన నిర్వహించనున్నారు. పోలింత్ పూర్తయిన తర్వాత అదే రోజు గ్రామ పంచాయతీల ఓట్ల లెక్కింపు జరుగుతుంది. నవంబరు 11న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు సంబంధించి కౌంటింగ్ జరగనుంది.

# ఐఏఎస్ ల పై మంత్రుల గుర్రు

## సీఎంకు కంప్లయింట్

**హైదరాబాద్, సెప్టెంబర్ 30, ( వెలుతురు)**



అంతా మేమే. అమాత్యులైనంత మాత్రాన వాళ్లు చెప్తే వినాలా..వాళ్లకు ఏం తెలుసు. మా డైరెక్షన్స్ ప్రకారమే వాళ్లు నడుచుకోవాలి. ఇది తెలంగాణలోని కొందరు ఐఏఎస్, ఐపీఎస్ ల తీరు అంటూ..సెక్రటేరియట్ లో గుసగుసలు మొదలయ్యాయి. మంత్రుల ఆదేశాలను బ్యూరోక్రాట్స్ పిచ్చ లైట్ తీసుకుంటున్నారట. పైగా మీకేం తెలుసు అన్నట్లుగా నేరుగా మంత్రులతోనే మాట్లాడుతున్నారట. మంత్రులకే సలహాల మాదిరిగా క్లాసులు పీకుతున్నారట కొందరు అధికారులు. మంత్రి అంటే. సీఎం తర్వాత ప్రభుత్వంలో కీలక ర్యాంకున్న నేత. రెండు మూడు శాఖలు మంత్రి పరిధిలోనే ఉంటాయి. మంత్రులుగా వాళ్లకు కొత్త అయినా, పాత వాళ్లు అయినా ఆయా శాఖలకు వారే బాసులు. వారి నిర్ణయాలను అమలు చేయాల్సిన బాధ్యత బ్యూరోక్రాట్స్ ది. ఓఎస్డీలు, పీఎస్‌లు అవసరమైన సలహాలు, సూచనలు ఇస్తూ..అమాత్యుల ఆర్డర్స్ ప్రకారం నడుచుకోవాల్సిందే. ఎక్కడైనా ఇదే జరుగుతుంటుంది.కానీ కాంగ్రెస్ ప్రభుత్వంలో కొంతమంది ఐఏఎస్ అధికారులు ఇందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నారట. అసలు మంత్రులకు ఏమీ తెలియదు.. వాళ్లు చెప్పినట్లు తాము పని చేసేది ఏంటన్నట్లు బిహేవ్ చేస్తున్నారట. ఒకవేళ ఫస్ట్ టైమ్ మినిస్టర్స్‌గా ఉన్నవాళ్లకు కొన్ని విషయాలు తెలియకపోయినా..అమాత్యులకు బ్యూరోక్రాట్స్ సలహాలు, సూచనలు ఇవ్వడం కామన్. వారికి అర్థమయ్యేలా ఎక్స్‌ప్లెయిన్ చేయాల్సిన బాధ్యత కూడా సెక్రటరీలదే.కానీ ఈ మధ్య కొత్తగా బాధ్యతలు స్వీకరించిన ఫస్ట్ టైమ్ ఎమ్మెల్యే కం మంత్రికి చేదు అనుభవం ఎదురైందట. మంత్రి ఫోన్ చేసిన సందర్భంలో ఓ సీనియర్ ఐఏఎస్ ఫోన్‌లో మాట్లాడిన తీరు ఆ మంత్రి పేషీలో హాట్ టాపిక్‌గా మారింది. మంత్రి అనే హోదాను గౌరవించకుండా, ఆ ఐఏఎస్ ఇష్టానుసారంగా మాట్లాడటంతో మంత్రి ఇబ్బంది పడ్డారని..ఆ సమయంలో అక్కడే ఉన్న కాంగ్రెస్ నేతలు చర్చించుకుంటున్నారు. ప్రజా సమస్యే కదాని అందరి ముందు స్పీకర్ ఫోన్‌లో మాట్లాడటమే ఆ అమాత్యుని పరువు పోయేలా చేసిందనే టాక్ నడుస్తోంది.ఓ కొత్త మంత్రి శాఖకు చెందిన ఫైల్స్ ఆ శాఖ సెక్రటరీ దగ్గర చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్నాయి. వాటిని వెంటనే క్లియర్ చేయాలని చెప్పేందుకు సంబంధిత సెక్రటరీకి మంత్రి ఫోన్ చేశారు. సెక్రటరీ గారు..వెంటనే ఆ ఫైల్స్ క్లియర్ చేసి పంపండి ప్లీజ్ అని గౌరవంగానే కోరారట ఆ మంత్రి గారు. కానీ సెక్రటరీ మాత్రం మంత్రి అనే కనీస మర్యాద కూడా ఇవ్వకుండా ఎడపెడా వాగేశారట. ఏంటీ..మీరు ఎప్పుడు పడితే అప్పుడే ఫోన్ చేస్తారా? ఇలా పదే పదే ఫోన్ చేస్తే ఎలా? నేను పని చేసుకోవద్దా? ఎప్పుడు ఏ ఫైల్ క్లియర్ చేయాలో మాకు తెలుసు అంటూ నోరుపారేసుకున్నారట సదరు అధికారి.కానీ మంత్రి మాత్రం తన సహజ ధోరణిలో సరే సార్. కాస్త త్వరగా క్లియర్ చేయండి అంటూ రిక్వెస్ట్ చేసి ఫోన్ పెట్టేశారట. అయితే ఈ ఫోన్ సంభాషణ సమయంలో ఆ మంత్రి ఫోన్ స్పీకర్ ఆన్ చేసి ఉండటం ఫలితంగా తన అనుచరుల దగ్గర ఆయన ఇబ్బంది పడాల్సి వచ్చిందని చర్చ జరుగుతోంది. పలువురు ఐఏఎస్‌లు ఇలానే దురుసుగా వ్యవహరిస్తూ..మంత్రులకు ఇబ్బందికరంగా మారుతున్నారట.ఇక ఇంకో సీనియర్ మంత్రి సూచించినా, ఆదేశించినా ఆయన శాఖలో పనిచేసే సీనియర్ ఐఏఎస్ అధికారి కూడా ఫైళ్లనూ.. పనులనూ పెడ చెవిన పెడుతున్నారట. ఆ మంత్రి ఇచ్చిన మౌఖిక ఆదేశాలను అసలే పట్టించుకోవడం లేదట. చివరకు తన దగ్గరకు వచ్చే ఫైల్స్‌ను పరిశీలించాలని ఎండార్స్ చేసి పంపినా పక్కన పడేస్తున్నారట సదరు అధికారి. అంతేకాదు మంత్రి చెప్పిన ఫైల్‌కు వీలైనన్ని కొర్రీలు పెడుతూ అటూ ఇటూ తిప్పుతున్నారన్న చర్చ సాగుతోంది.గతంలో అనేక ప్రభుత్వాల్లో మంత్రిగా పనిచేసినా..ఇలాంటి అధికారిని మాత్రం చూడలేదని గొణుక్కుంటున్నారట సదరు అమాత్యులు. ఇక ఓ మహిళా మంత్రికి కూడా ఇలాంటి ఇబ్బందులే ఎదురవుతున్నాయట. ఆ మంత్రి ఇచ్చిన ఆదేశాలను మహిళా సాధికారత కోసం పనిచేసే ఓ ఐఏఎస్ అధికారిణి ఏ మాత్రం పట్టించుకోవడం లేదట. దీంతో సదరు మహిళా మంత్రి ఆ ఐఏఎస్ అధికారిణికి పనులు చెప్పాలంటేనే ఆలోచిస్తున్నారట. ఇలా ముగ్గురు మంత్రులే కాదు..పలువురు మినిస్టర్లు కూడా ఇబ్బందులు ఫేస్ చేస్తున్నారట. తమ శాఖల ఉన్నతాధికారుల తీరును ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లినా ఫలితం ఉండటం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారట.



# ట్యాంక్‌బండ్‌పై కనులవిందుగా సద్దుల బతుకమ్మ వేడుకలు!

## అంబరాన్ని అంటిన బతుకమ్మ సంబరాలు

## పాల్గొన్న మంత్రి కొండా సురేఖ



హైదరాబాద్ నగరం పులకించింది. రంగురంగుల పూలు పేర్చి తయారు చేసిన బతుకమ్మలు కనువిందు

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 30:** హైదరాబాద్ ట్యాంక్‌బండ్‌పై వైభవంగా నిర్వహించిన సద్దుల బతుకమ్మ వేడుకల్లో సహచర మంత్రులు పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ గారితో పాల్గొన్న మంత్రి సీతక్క,హైదరాబాద్ జిల్లా కలెక్టర్ తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా పెద్ద సంఖ్యంలో తరలివచ్చిన మహిళలు బతుకమ్మల చుట్టూ చేరి ఆడిపాడారు. లేజర్ షో ఆకట్టుకుంది. పూలతో












చేశాయి. ట్యాంక్ బండ్ పై సద్దుల బతుకమ్మ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. బతుకమ్మ వేడుకలకు ప్రముఖులు హాజరయ్యారు. సద్దుల బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి. తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా ట్యాంక్ బండ్ పై సద్దుల బతుకమ్మ వైభవంగా నిర్వహించారు . మహిళలు సంప్రదాయ దుస్తుల్లో బతుకమ్మ ఆడుతూ సందడి చేశారు. అమర జ్యోతి స్థూపం నుంచి ట్యాంక్ బండ్ బతుకమ్మ ఘాట్ వరకు 700 బతుకమ్మలతో ఊరేగింపుగా వెళ్లారు.

# ఆటో డ్రైవర్ మృతి కేసు

**- భార్య హత్యచేయించినట్లుగా గుర్తింపు**

**- వివరాలు వెల్లడించిన ఎస్పీ వకుల్ జిందాల్**

**గుంటూరు,సెప్టెంబర్30( వెలుతురు):**
గుంటూరు జిల్లా మేడికొండూరు మండలం పేరేచర్ల పలకలూరు గ్రామ శివారులో ఆటో డ్రైవర్ అనుమానాస్పద మృతి కేసును పోలీసులు ఛేదించారు. భర్త గోవిందరాజును ప్రియుడితో కలిసి భార్య హత్య చేయించినట్టు దర్యాప్తులో తేలింది.కేసు వివరాలను జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ మంగళవారం మీడియాకు తెలిపారు. పలకలూరు గ్రామానికి చెందిన ఆటోడ్రైవర్ గోవింద రాజులు (40)కు, లక్ష్మి అనే మహిళతో 15 ఏళ్ల క్రితం వివాహం జరిగింది. భర్తతో గొడవపడి ఆరేళ్లుగా లక్ష్మి విడిగా ఉంటోంది. కొంతకాలంగా వెంకటేశ్వర్లుతో ఆమెకు వివాహేతర సంబంధం నడుస్తోంది. ఈ క్రమంలో ఈ నెల 18న సాయంత్రం ఇంటి నుంచి బయటికి వెళ్లిన గోవింద రాజులు అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. అతని తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు మేడి కొండూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. వివాహేతర సంబంధమే హత్యకు కారణమని పోలీసులు గుర్తించారు. ఆస్తి కోసం ప్రియుడితో కలిసి భార్య లక్ష్మి.. గోవిందరాజును హత్య చేయించించినట్లు నిర్ధరించారు. అనంతరం హత్యను రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించే ప్రయత్నం చేసినట్లు చెప్పారు. గోవిందరాజుకు మద్యం తాగించి వెంకటేశ్వర్లు, ఖాసిం సైదా హత్య చేశారని ఎస్పీ తెలిపారు నిందితులు ఉపయోగించిన ఆటో ద్వారా ముగ్గురిని పట్టుకున్నామని వివరించారు.

# పూర్వోదయ పథకం అమలు చేయండి

**- ఆర్థికమంత్రి నిర్మలకు చంద్రబాబు వినతి**

**న్యూఢిల్లీ, సెప్టెంబర్30( వెలుతురు):**



పూర్వోదయ పథకం కింద రాష్ట్రానికి నిధులు మంజూరు చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను కోరారు. దేశంలోని తూర్పు రాష్ట్రాల సమగ్ర అభివృద్ధి కోసం పూర్వోదయ పథకానికి శ్రీకారం చుట్టిన కేంద్ర ప్రభుత్వం.. బీహార్, జార్ఖండ్, పశ్చిమ బెంగాల్, ఒడిశా రాష్ట్రాలతో పాటు ఆంధప్రదేశ్‌ను ఎంపిక చేసింది.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఢిల్లీ పర్యటనలో బిజీబిజీగా ఉన్నారు. ఆయనతో పాటు రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, అనకాపల్లి బీజేపీ ఎంపీ సీఎం రమేష్ ఉన్నారు. ఈ సందర్భంగా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తో సీఎం చంద్రబాబు ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. పూర్వోదయ పథకం నిధులతో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలను అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించినట్లు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కు సీఎం చంద్రబాబు వివరించారు. అలాగే, కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన బకాయిలు, పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి ఇవ్వాల్సిన నిధులపై చర్చించారు. దీంతో పాటు రాయలసీమలో హార్టికల్చర్, ఉత్తరాంధ్రలో కాఫీ పంట ఉత్పత్తులు, కోస్తాంధ్రలో ఆక్వా కల్చర్‌ను మరింతగా తీర్చిదిద్దాలని నిర్ణయించినట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పుకొచ్చారు.

# ఇద్దరు పిల్లలు మించితే అనర్హతే

**వరంగల్, సెప్టెంబర్30( వెలుతురు):**
తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నిలకు నగారా మోగింది. రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రధాన అధికారి (ఎస్ఈసీ) రాణికుముదిని ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించారు. రాష్ట్రంలో తొలుత జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు రెండు దశల్లో జరగనుండగా.. ఆ తరువాత మూడు దశల్లో పంచాయతీ ఎన్నికలు జరగనున్నాయి. మొత్తం ఐదు దశల్లో స్థానిక సంస్థల ఎన్నికలను ఎస్ఈసీ నిర్వహించనుంది.రాష్ట్రంలోని 31 జిల్లాల్లోని 565 మండలాల్లో ఎన్నికలు జరగనున్నాయి. మొత్తం 5,749 ఎంపీటీసీ, 565 జడ్పీటీసీ స్థానాలకు ఎన్నికలు, 12,733 గ్రామ పంచాయతీలు, 1,12,288 వార్డులకు ఎన్నికలు జరగనున్నాయి. మొత్తం 1,67,03,168 మంది ఓటర్లు ఉండగా.. వారిలో పురుష ఓటర్లు 81,65,894.. మహిళా ఓటర్లు 85,36,770, ఇతరులు 504 మంది ఉన్నట్లు రాష్ట్ర ఎన్నికల సంఘం పేర్కొంది. అయితే, ఈ ఎన్నిల్లో ముగ్గురు పిల్లలు కలిగిన వారికి పోటీచేసే అవకాశం లేదు.ఇద్దరు పిల్లలు కన్నా ఎక్కువ మంది ఉంటే స్థానిక ఎన్నికల్లో పోటీకి అనర్హులు అనే నిబంధనను తొలగించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. గతేడాది ఈ నిబంధనను ప్రభుత్వం తొలగిస్తుందని ఎదురు చూశారు. అదికాస్త




జరగకపోవడంతో.. ప్రజాప్రతినిధుల నుంచి వస్తున్న ఒత్తిళ్ల మేరకు ఈ నిబంధనను ఎత్తివేసి ఎంత మంది పిల్లలు ఉన్నా పోటీ చేయవచ్చుననే నిబంధన అమల్లోకి తెచ్చేలా ప్రభుత్వం కసరత్తు చేసింది. అయితే, ప్రస్తుతం జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ముగ్గురు పిల్లలు ఉన్నవారు పోటీచేసే అవకాశం కల్పిస్తారని భావించిన వారికి నిరాశే ఎదురైంది. తెలంగాణలో ముగ్గురు పిల్లల నిబంధనలో ఎలాంటి మార్పు చోటు చేసుకోలేదు.ఏపీలో ముగ్గురు పిల్లల నిబంధనలో మార్పులు చేశారు. ప్రభుత్వం ముగ్గురు పిల్లల నిబంధనను ఎత్తివేసింది. ఆ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో ముగ్గురు పిల్లలు, అంతకన్నా ఎక్కువ మంది పిల్లలను కలిగినవారు కూడా పోటీచేయొచ్చు. గతేడాది నవంబర్ నెలలో.. ఇద్దరి కంటే ఎక్కువ మంది పిల్లలు ఉన్నాసరే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి అవకాశం కల్పించే చట్ట సవరణ బిల్లులకు శాసనసభ ఆమోదం తెలిపింది. దీంతో ఏపీలో ముగ్గురు పిల్లల నిబంధనను తొలగిపోయింది.అధిక జనాభాను నియంత్రించే క్రమంలో భాగంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 1994 మే30వ తేదీ నుంచి ముగ్గురు పిల్లల నిబంధన అమల్లోకి వచ్చింది. 1994లో తీసుకొచ్చిన ఈ నిబంధన వల్ల అప్పటి నుంచి స్థానిక ఎన్నికల్లో పోటీకి చాలా మందికి అడ్డంకిగా మారింది. ఇద్దరి కంటే ఎక్కువ సంతానం ఉన్న వ్యక్తులు సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ, పురపాలక ఎన్నికల్లో పోటీకి అనర్హులని ఆనాటి ప్రభుత్వం చట్టం చేసింది. దాదాపు 30ఏళ్లుగా ఈ నిబంధనే కొనసాగుతోంది. అయితే, గతేడాది ఏపీ ప్రభుత్వం ఈ నిబంధనను తొలగించగా.. తెలంగాణ రాష్ట్రంలో మాత్రం ఈ నిబంధన కొనసాగుతూనే ఉంది. దీంతో తెలంగాణలో ప్రస్తుతం జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ ముగ్గురు, అంతకంటే ఎక్కువ పిల్లలు కలిగిన వారు పోటీకి అనర్హులు పోటీచేసేందుకు సిద్ధమవుతున్న ముగ్గురు పిల్లలు కలిగిన వారికి షాకింగ్ విషయమేనని చెప్పొచ్చు.

# మధురవనం దోపిడీ...

**నల్గొండ,సెప్టెంబర్30( వెలుతురు):**
అది కొండమల్లేపల్లిలోని మండలంలోని కోల్‌ముంతల్‌పహాడ్ గ్రామం. పైగా హైదరాబాద్–నాగార్జునసాగర్ హైవే. ఇంకేముందీ పచ్చని భూముల్ని వెంచర్లుగా మార్చేసి.. రంగురంగుల బ్రోచర్లతో కస్టమర్లను బురిడీ కొట్టించి.. ఆఫర్ల పేరుతో ప్లాట్లను అంటగడుతున్నారు. కొండమల్లేపల్లి మండల కేంద్రానికి కూతవేటు దూరంలో విజన్ ఇన్‌ఫ్రా డవలపర్స్ భారీ ఫామ్ లాండ్ దందాకు తేరలేపింది.మధురవనం పేరుతో ఏకంగా 243 ఫామ్ ల్యాండ్ ప్లాట్లను వెంచర్‌గా చేసి విక్రయాలను మొదలుపెట్టింది. అయితే సదరు వెంచర్ ఏర్పాటుకు కనీస అనుమతులు లేకపోవడం గమనార్హం. అయితే ఈ ఫామ్ ల్యాండ్ అక్రమ దందాకు రెవెన్యూ యంత్రాంగం వంతపాడుతుండడం కొసమెరుపు. వ్యవసాయ భూమిని గుంటల్లో రిజిస్ట్రేషన్ చేసేందుకు కొండమల్లేపల్లి తహసీల్దార్ కార్యాలయం వేదిక అయ్యింది. ఇంత జరుగుతున్నా.. జిల్లా రెవెన్యూ యంత్రాంగం మొద్దు నిద్రను వీడడం లేదు.కొండమల్లేపల్లి మండలంలోని కోల్‌ముంతల్‌పహాడ్ రెవెన్యూ గ్రామ పరిధిలోని సర్వే నంబర్లు 89, 90,92, 93ల్లో విజన్ ఇన్‌ఫ్రా డవలపర్స్ ఆధ్వర్యంలో మధురవనం పేరు ఫ్యామ్ ల్యాండ్ వెంచర్ ఏర్పాటయ్యింది. ఈ వెంచర్‌లో ఒక గుంట దగ్గరి నుంచి మొదలు పెడితే.. ఐదారు గుంటల వరకు గుట్టుచప్పుడు కాకుండా రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయి. నిజానికి డీటీసీపీ, రేరా వంటి అనుమతులేవి లేకుండానే ఫామ్ ల్యాండ్ ప్లాట్ల విక్రయాలు జోరందుకున్నాయి.అయితే సదరు వెంచర్ యాజమాన్యం ఇందులో కొత్త తరహా దందాకు తేరలేపింది. రిజిస్ట్రేషన్లు గుంటల్లో చేస్తున్నప్పటికీ.. అమ్మకాలు మాత్రం గజాల లెక్కన డబ్బులు దండుకుంటుండడం గమనార్హం. అయితే ప్రతి ఆదివారం స్పెషల్ ఆఫర్ పేరుతో కస్టమర్లను వెంచర్ వద్దకు తీసుకొచ్చి నాన్‌వెజ్ భోజనం.. రంగురంగుల బ్రోచర్లతో బురిడీ కొట్టించి ప్లాట్లను అంటగట్టేస్తున్నారు.పైగా హైదరాబాద్–నాగార్జునసాగర్ హైవే కావడంతో హైదరాబాద్ మహానగరంతో పాటు మహబూబ్‌నగర్, నల్లగొండ జిల్లా కేంద్రాల నుంచి సైతం కస్టమర్లను కార్లలో తరలించి ప్లాట్లు కొనుగోలు చేసేలా మాయమాటలు చెబుతుండడం కొసమెరుపు.హైదరాబాద్–నాగార్జునసాగర్ హైవేదే భవిష్యత్ అంతా.. ఫ్యూచర్‌లో ఇక్కడ సైతం ఫార్మా సిటీ, ఫ్యూచర్ సిటీ వంటివి రాబోతున్నాయి. హైదరాబాద్ చుట్టూ పక్కలా భూమి అయిపోయింది. ఇక మిగిలింది ఈ హైవేకే. పైగా నాగార్జునసాగర్ ప్రాజెక్టును హైదరాబాద్ మహానగరం భవిష్యత్‌లో పర్యాటకంగా కలిసిపోయే పరిస్థితి వస్తుందంటూ కస్టమర్లను గాలిలోనే మేడలు కట్టేలా చేస్తున్నారు.వాస్తవానికి సగటు సామాన్యుడు భవిష్యత్ అవసరాల కోసం.. పిల్లల ఫ్యూచర్ కోసం మాత్రమే ప్లాట్లను కొనుగోలు చేస్తుంటారు. ఆ అవకాశాన్ని ఆసరాగా చేసుకుని కస్టమర్లు ప్లాట్లు బుక్ చేసే వరకు వదలడం లేదు.ఈ దందాలో ఏజెంట్లు, దళారులకు భారీగా కమీషన్లు ఇస్తుండడంతో ప్రైవేటు ఉద్యోగులు, ప్రభుత్వ ఉద్యోగులు సైతం ఇదే పనిచేస్తూ తోటి ఉద్యోగులు, బంధువులు, స్నేహితులకు అక్రమ ప్లాట్లను అంటగడుతున్నారు. తీరా ఆ ఫాట్లలో ఇల్లు కట్టుకోవాలంటే.. మస్తు తిప్పలు పడాల్సి వస్తుంది. దీంతో అప్పుడు లబోదిబోమనడం కస్టమర్ల వంతుగా మారింది. ఈ దందాను అడ్డుకోవాల్సిన రెవెన్యూ యంత్రాంగం చేష్టలూడిగి చూస్తోంది.

వెలుతురు

cinema




# హాలీవుడ్ ప్రమాణాలకు తగ్గట్లుగా ఓజి

## సినిమా చూసాక చిరు రివ్యూ

పవన్ కల్యాణ్ నటించిన 'ఓజీ' సినిమాను మెగా కుటుంబమంతా కలిసి వీక్షించింది. సినిమా చూసిన అనంతరం అగ్ర కథానాయకుడు చిరంజీవి ఈ సినిమాపై పూర్తి రివ్యూ ఇచ్చారు. తన అభిమానులకు కావాల్సిన వినోదాల విందును పవన్ ఈ సినిమాతో ఇచ్చారని తెలిపారు. కుటుంబంతో పాటు, 'ఓజీ' మూవీ యూనిట్‌తో కలిసి థియేటర్‌లో దిగిన ఫొటోలను చిరంజీవి పంచుకున్నారు. నా కుటుంబంతో కలిసి ఓజీ చూశాను. చిత్రంలోని ప్రతి అంశాన్ని పూర్తిగా ఆస్వాదించాను. హాలీవుడ్ ప్రమాణాలకు తగినట్లు ఈ సినిమాను అద్భుతంగా నిర్మించారు. అండర్ వరల్డ్ గ్యాంగ్‌స్టర్ చిత్రమిది. భావోద్వేగాలకు లోటులేకుండా రూపొందించారు. ప్రారంభ సన్నివేశం నుంచి ÷–లక్రైమాక్స్ వరకూ ప్రతి సన్నివేశాన్ని దర్శకుడు సుజీత్ అసాధారణరీతిలో రూపొందించాడు. పవన్ కల్యాణ్‌ను తెరపై ఇలా చూడడం చాలా గర్వంగా అనిపించింది. తన ప్రత్యేక ఆకర్షణతో సినిమాను నిలబెట్టాడు. ఎన్నో రోజులుగా ఎదురుచూస్తోన్న అభిమానులకు 'ఓజీ'తో సరైన విందు ఇచ్చాడు. తమన్ ఈ చిత్రానికి ఆత్మతో సమానం. విజువల్స్ అద్భుతంగా ఉన్నాయి. చిత్రబృందానికి నా అభినందనలని చిరు తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. ఇక ఈ సినిమా విడుదలైన నాడు కూడా చిరంజీవి పోస్ట్ పెట్టిన విషయం తెలిసిందే. పవన్ కల్యాణ్‌ను అందరూ 'ఓజాస్ గంభీర'గా సెలబ్రేట్ చేసుకుంటుంటే ఎంతో ఆనందంగా ఉందన్నారు. తమన్ సంగీతం అద్భుతంగా ఉందని ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

# ది రాజాసాబ్ పై పెరుగుతున్న అంచనాలు

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటించిన ది రాజాసాబ్ రోజురోజుకూ అంచనాలు పెంచేస్తోంది. ఈ సినిమా రిలీజ్ డేట్ ను ముందు డిసెంబర్ 5 అనుకున్నారు. కానీ ఆ డేట్ నుంచి వాయిదా వేశారు. జనవరి 9న రిలీజ్ చేస్తామని ఆ మధ్య ఓ ఈవెంట్ లో నిర్మాత విశ్వప్రసాద్ ప్రకటించారు. తాజాగా రిలీజ్ అయిన ట్రైలర్ లో కూడా ఇదే విషయాన్ని ప్రకటించారు. ట్రైలర్ లో రెండు పాత్రలు కనిపించాయి. యంగ్ ఏజ్ ప్రభాస్ లుక్ అదిరిపోయింది. కాగా ఓల్డేజ్ పాత్ర వైబ్ మామూలుగా లేదు. నేను రాక్షసున్ని అంటూ చివర్లో చెప్పిన డైలాగ్ ఆ పాత్రను ఎలివేట్ చేస్తోంది. టీజర్ వచ్చినప్పుడు ఓల్డేజ్ పాత్ర గురించి ఏం చూపించలేదు. కేవలం సంజయ్ దత్ పాత్రను విలన్ గా చూపించే ప్రయత్నం చేశారు. అయితే ట్రైలర్ లో ప్రభాస్ ఓల్డేజ్ పాత్రను హైలెట్ చేశారు. దీంతో అసలు సంజయ్ దత్ కాకుండా ప్రభాస్ ఓల్డేజ్ పాత్రనే పవర్ ఫుల్ విలన్ గా కనిపించబోతున్నట్టు తెలుస్తోంది. వాస్తవానికి సంజయ్ దత్ పాత్ర కంటే ప్రభాస్ ఓల్డేజ్ పాత్రలోనే చాలా ట్విస్ట్ ఉంటుందని తెలుస్తోంది. ముందు నెగెటివ్ రోల్ లో కనిపించిన తర్వాత.. మంచోడిగా మారిపోయి సంజయ్ దత్ పాత్రను ఎలా అంతం చేస్తాడనేది ఇందులో చూపించబోతున్నట్టు సమాచారం. మరి సినిమా రిలీజ్ అయ్యాక దానిపై క్లారిటీ వస్తుంది.







# మహాకాళిలో శుక్రాచార్యగా అక్షయ్ కుమార్

దర్శకుడు ప్రశాంత్‌వర్మ సినిమాటిక్ యూనివర్స్ నుంచి వచ్చిన తొలి సినిమా 'హనుమాన్'. గతేడాది సంక్రాంతికి విడుదలైన ఈ చిత్రం పాన్‌ఇండియా స్థాయిలో సత్తా చాటిన సంగతి తెలిసిందే. దీంతో ప్రశాంత్ తన సినిమాటిక్ యూనివర్స్ నుంచి వరుస ప్రాజెక్ట్‌లు విడుదల చేయనున్నారు. ఇందులోభాగంగా రానున్న మూడో సినిమా 'మహాకాళి'. ఫీమేల్ సూపర్ హీరో చిత్రంగా ముస్తాబు కానుంది. దీనికి ప్రశాంత్ వర్మ కథ అందిస్తుండగా.. పూజ అపర్ణ కొల్లూరు దర్శకత్వం వహించనున్నారు. తాజాగా దీనికి సంబంధించిన అప్‌డేట్‌ను దర్శకుడు పంచుకున్నారు. ఇందులో బాలీవుడ్ నటుడు అక్షయ్ ఖన్నా శుక్రాచార్యుడిగా నటించనున్నట్లు తెలిపారు. దేవతల నీడలో కాంతివంతమైన తిరుగుబాటు జ్వాలగా ఎదిగిన శుక్రాచార్యుడు.. అంటూ ఓ పోస్టర్‌ను పంచుకున్నారు. గతంలో ఈ 'మహాకాళి' గురించి ప్రశాంత్ వర్మ మాట్లాడుతూ.. 'మా యూనివర్స్‌కు కొత్త శక్తి జోడైంది. అత్యంత భయంకరమైన చెడుపై యుద్ధం చేయడానికి కాళికాదేవి స్వరూపం రానుంది. సూపర్ హీరోలు ఎలా ఉంటారో ఈ చిత్రంలో చూపించనున్నాం అని అన్నారు. ఇక ఈ యూనివర్స్‌లో భాగంగా ఇటీవల 'అధీర'ను ప్రకటించారు. ఎస్‌జే సూర్య, కల్యాణ్ దాసరి ప్రధాన పాత్రల్లో నటిస్తున్నట్లు తెలిపారు. ఈ సూపర్ హీరో ఫిల్మ్‌కు శరణ్ కొప్పిశెట్టి దర్శకత్వం వహించనున్నారు.

# నన్ను బలిపశువును చేశారు

## దుర్గమ్మ సన్నిధిలో నటి హేమ వలపోత




చేయని తప్పుకి నన్ను బలి చేశారంటూ కన్నీరు పెట్టుకున్నారు టాలీవుడ్ సీనియర్ నటి హేమ.. విజయవాడ ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మను దర్శించుకున్న ఆమె.. ఆ తర్వాత మీడియాతో మాట్లాడుతూ.. దుర్గమ్మ ఆలయంలో కన్నీరు పెట్టుకున్నారు..ఈ రోజు దుర్గమ్మ దర్శనానికి వచ్చాను, ప్రతీ ఏడాది వస్తానని తెలిపిన ఆమె.. అయితే, ఈ సంవత్సరం ఓ ప్రత్యేకత ఉంది.. గత ఏడాది మీరందరూ నాపై వేసిన నీలపనిందలు దుర్గమ్మ తుడిచిపెట్టిందన్నారు.. ఇక, నేను చేయని తప్పుకి మీరందరూ నన్ను బలి చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.. అయితే, నాకు కొండంత ధైర్యాన్ని ఇచ్చి ఈరోజు నన్ను గుడికి వచ్చేటట్టు ఆ దుర్గమ్మ చేసిందన్నారు.. కానీ, దాని నుండి బయటపడడం నావల్ల కాలేదు. ప్రతిక్షణం దుర్గమ్మ తల్లి నేనున్నాను నువ్వు ముందుకెళ్లు అని నన్ను బతికిచ్చిందన్నారు.. ఎన్ని జన్మలెత్తినా దుర్గమ్మ ఆశీస్సులు అండదండలు నేను మర్చిపోలేను.. దయచేసి మీరు ఏదైనా వార్త వేసేటప్పుడు నిజా నిజాలు తెలుసుకుని వేయండి అంటూ మీడియా ప్రతినిధులకు విజ్ఞప్తి చేశారు.. ఈరోజు నేను గుడిలో ఉండి చెప్తున్నాను.. నేను ఈ తప్పు చేయలేదు అని మరోసారి స్పష్టం చేశారు సినీ నటి హేమ.. కాగా, కొన్ని నెలల క్రితం రేవ్ పార్టీలో నటి హేమ కూడా పట్టుబడినట్లు బెంగళూరు పోలీసులు ప్రకటించడం అప్పట్లో టాలీవుడ్ లో తీవ్ర కలకలం రేపింది. అంతేకాదు, హేమ డ్రగ్స్ సేవించిందని, టెస్ట్ రిపోర్ట్ లో కూడా పాజిటివ్ గా వచ్చిందంటూ పేర్కొన్న పోలీసులు.. ఆమెకు నోటీసులు జారీ చేశారు. ఆ తర్వాత విచారణకు పిలిచి హేమను అరెస్ట్ చేశారు బెంగళూరు పోలీసులు.. ఆ తర్వాత హేమపై నమోదైన కేసులో కోర్టు స్టే విధించడంతో ఆమెకు ఊరట దక్కినట్టు అయిన విషయం విదితమే..

# సన్నీ సంస్కారీకి తులసికి కాంతారా పోటీ కాదు

## ఈ రెండి భిన్నమైన చిత్రాలు: జాన్వీ కపూర్

ఈ దసరాకు ప్రేక్షకులను అలరించేందుకు ఇండస్ట్రీ సిద్ధమైంది. అక్టోబర్ 2న రిషబ్ శెట్టి 'కాంతార చాప్టర్ 1' , 'సన్నీ సంస్కారి కీ తులసి కుమారి' రెండూ విడుదల కానున్నాయి. దీంతో బాక్సాఫీస్ వద్ద పోటీ నెలకొననుంది.'సన్నీ సంస్కారి కీ తులసి కుమారి'లో ప్రధానపాత్రలో నటించిన జాన్వీ కపూర్, టీమ్ సభ్యులు వివరణ ఇచ్చారు. ఈ పోటీ గురించి జాన్వీ మాట్లాడుతూ.. ఈ రెండు భిన్నమైన కథాంశాలతో తెరకెక్కాయి. ఈరెండింటి మధ్య పోటీని చూడడమంటే.. ఓపెన్‌హైమర్, బార్బీలను పోల్చడమే. 'కాంతార' భారీ బ్జడెట్‌లో రూపొందింది. మా చిత్రం ఫ్యామిలీ ఎంటర్‌టైనర్. ఇవి ఒకే తరహా చిత్రాలు కాదు.. వీటి మధ్య ఎలాంటి పోటీ ఉండదని అన్నారు. ఇక వరుణ్ ధావన్ కూడా ఈ విషయం గురించి ప్రస్తావించారు. ఇప్పటికే మా సినిమాను చాలాసార్లు వాయిదా వేశాం. టీమ్ అందరం దీని కోసం కష్టపడ్డాం. కనీసం కొన్ని వారాల పాటు ఇది ప్రేక్షకాదరణను సొంతం చేసుకుంటుందని మాకు నమ్మకం ఉంది. ఇప్పుడు కుదరకపోతే మేం దీన్ని దీపావళికి విడుదల చేయాలి. ఆ సమయంలోనూ పెద్ద సినిమాలు ఉంటాయి. అందుకే గాంధీ జయంతి, దసరా సందర్భంగా విడుదల చేస్తున్నాం. ఈ విడుదల తేదీ విషయంలో నటీనటుల ప్రమేయం ఏమీ ఉండదు.



ఇది నిర్మాణ సంస్థ తీసుకున్న నిర్ణయం. గతంలో ఒకే తేదీకి రెండు సినిమాలు విడుదలైన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. అలానే ఈ రెండూ కూడా ఆదరణ సొంతం చేసుకుంటాయని అన్నారు. జాన్వీ కపూర్, వరుణ్ ధావన్ ప్రధానపాత్రల్లో నటించిన ఈ చిత్రానికి శశాంక్ ఖైతాన్ దర్శకత్వం వహించారు. ఓ యువ జోడీ ప్రేమ ప్రయాణం నేపథ్యంలో ఇది రూపొందింది.


# బెట్టింగ్ యాప్‌ల కేసు.....

## ఇడి విచారణకు ఊర్వశి రౌతేలా హాజరు



సినీనటి ఊర్వశి రౌతేలా ఈడీ విచారణకు హాజరయ్యారు. నిషేధిత బెట్టింగ్ యాప్‌లకు ప్రచారం చేసిన వ్యవహారంలో విచారణకు హాజరుకావాలని ఈనెల 15న ఆమెకు ఈడీ సమన్లు జారీ చేసింది. ఈనేపథ్యంలో ఆమె మంగళవారం దిల్లీలోని దర్యాప్తు సంస్థ కార్యాలయానికి వెళ్లారు. బెట్టింగ్ యాప్‌లకు ప్రచారం, వాటితో ఆమెకు ఉన్న సంబంధం, తీసుకున్న పేమెంట్స్ తదితర అంశాల గురించి అధికారులు ఆమెను ప్రశ్నిస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఈ ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్ కేసులో ఈడీ సినీ ప్రముఖులను, క్రికెటర్లను విచారించిన సంగతి తెలిసిందే. మంచు లక్ష్మి, సురేశ్ రైనా, రానా, సోనూసూద్ ఇటీవల ఈ కేసులో విచారణకు హాజరయ్యారు.

# శ్రద్ధాంజలి



## శ్రీ।।శే।। మన్నెబోయిన (ఉస్కె) నర్సింహులు యాదవ్

జననం : 12.06.1915 మరణం : 01.10.1976

ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధుడు
తొలి దశ తెలంగాణ ఉద్యమ నాయకుడు

**50వ వర్ధంతి** నేడు...

పేదల పెన్నిదికి, ఇవే మా అశ్రునివాలి...

MANNEBOINA FOUNDATION


## బాధ్యతలు స్వీకరించిన సివి ఆనంద్



**హైదరాబాద్,సెప్టెంబర్30( వెలుతురు):** రాష్ట్ర హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా సీ.వీ ఆనంద్ మంగళవారం సచివాలయంలో బాధ్యతలు స్వీకరించారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవలి బదిలీల్లో ఆయనను నగర పోలీస్ కమిషనర్ బాధ్యతల నుంచి తప్పించి ప్రమోషన్ ఇచ్చారు. నగర్ పోలీస్ కమిషనర్గా సజ్జన్నార్ నియమితులయ్యారు.

## కోనసీమ జిల్లాలో విషాద ఘటన

### మందుగుండు సామగ్రి పేలి దంపతుల మృతి

**కోనసీమ,సెప్టెంబర్30( వెలుతురు):** అంబేద్కర్ కోనసీమ జిల్లా అయినవిల్లి మండలం విలస గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. మందుగుండు సామగ్రి పేలి దంపతులు ప్రాణాలు కోల్పోయారు. వివరాల్లోకి వెళ్తే.. విలస గ్రామానికి చెందిన భార్యభర్తలు కంచర్ల శ్రీనివాస్ (55), ఆయన భార్య సీతామహాలక్ష్మి (50).. గత ఏడాది నిల్వ ఉంచిన మందుగుండు సామగ్రిని బయటకు తీసి దీపావళికి విక్రయించేందుకు టపాసులు తయారు చేస్తున్నారు. ఇంటి వెనుకభాగంలో దంపతులిద్దరూ టపాసులు తయారు చేస్తున్నారు. ఈ క్రమంలో ఒక్కసారిగా పేలుడు సంభవించింది. పేలుడు దాటికి ఇంటి గోడులు కూలిపోయి దంపతులపై పడ్డాయి. ఈ ప్రమాదంలో భార్యాభర్తలిద్దరూ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. పి.గన్నవరం సీఐ భీమరాజు ఆధ్వర్యంలో పోలీసులు, రెవెన్యూ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. శిథిలాల కింద మృతదేహాలను బయటకు తీసేందుకు ప్రయత్నిస్తున్నారు. పేలుడు సంభవించిన ఇంటిని కోనసీమ జిల్లా ఎస్పీ రాహుల్ మీనా పరిశీలించి, మృతుల కుటుంబ సభ్యులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు.

## సామాజిక న్యాయం పేరుతో జగన్ మోసం

### మంత్రి పార్థసారథి ఘాటు విమర్శలు

**అమరావతి,సెప్టెంబర్30(వెలుతురు):** నేతి బీరకాయలో నేతి ఎలా అయితే ఉండదో.. నా ఎస్సీ, నా ఎస్టీ, నా బీసీ అంటూ చెప్పుకునే జగన్ రెడ్డికి ప్రేమ కూడా అదే విధంగా ఉంటుందని మంత్రి కొలుసు పార్థసారథి వ్యాఖ్యలు చేశారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. వైసీపీ సామాజిక న్యాయమని చెప్పడమే కానీ, ఆచరణ ఉండదని విమర్శించారు. బీసీ నాయకుడు చంద్రయ్యను వైసీపీ పాలనలో హత్య చేస్తే, ఆయన కుటుంబానికి జరిగిన అన్యాయానికి కూటమి ప్రభుత్వం మేలు చేస్తుంటే వైసీపీ అడ్డుకుంటోందని మండిపడ్డారు. దీన్ని బట్టి వైసీపీకి బీసీల పట్ల ప్రేమ ఎంత అనేది అర్థం అవుతోందన్నారు. జగన్ పాలనలో అన్ని ముఖ్యమైన పదవుల్లో గానీ, అఖరికి పార్టీ పదవుల్లో కూడా అగ్రవర్ణలతో, వారి సంబంధించిన సామాజికవర్గంతో ప్రభుత్వాన్ని నడిపారని విమర్శించారు. వైసీపీ రౌడీల చేతుల్లో, వైసీపీ ఆరాచక శక్తుల చేతుల్లో చంద్రయ్య బలయ్యాడని.. అన్యాయంగా బలైన చంద్రయ్య కుమారుడికి ఉద్యోగం ఇస్తామంటే ఎందుకు అడ్డుకుంటున్నారని ప్రశ్నించారు. దీనికి వైసీపీలో బీసీలు అని చెప్పుకుంటున్న నాయకులు అందరూ కూడా సమాధానం చెప్పాల్సిందే అని మంత్రి డిమాండ్ చేశారు.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com